**విజయవాడ, డిసెంబర్ 3 ,ప్రభాతవార్త ప్రతినిధి:.** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లికి చెందిన కోగంటి ఇందిరాదేవి కుమార్తె పి విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1 కోటి విరాళంగా అందించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ మేరకు చెక్కును ఇచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి అమరావతి నిర్మాణంలో తాము సైతం భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో రూ.1 కోటి విరాళంగా ఇచ్చామన్నారు. తమ తల్లి ఇందిరాదేవికి పేరిట ఆవిడ కోరిక నెరవేర్చేందుకు హైదరాబాద్‌లో తమకున్న స్థలాన్ని అమ్మి విరాళం ఇస్తున్నట్టు పి విజయలక్ష్మి చెప్పారు.

విజయలక్ష్మి త్యాగనిరతిని, స్ఫూర్తిని ముఖ్యమంత్రి అభినందించారు. స్థలం అమ్మి తల్లిపేరిట రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. కోగంటి ఇందిరాదేవి గతంలో సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్‌గా ఉన్నారు. గతంలో విజయనగరంలో గోశాలకు విజయలక్ష్మి, ఇందిరాదేవి విరాళాలు ఇచ్చారు. విజయలక్ష్మి రూ.1 కోటి విరాళం చెక్కును తమ బంధువైన కె రవీంద్రకుమార్‌తో కలిసి ముఖ్యమంత్రికి అందజేశారు.

## సురక్షిత ప్రయాణానికి సహకరించండి!

### - యాత్రికులకు రైల్వే శాఖ విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 3,ప్రభాతవార్త** సురక్షిత రైలు ప్రయాణానికి ప్రతిఒక్క ప్రయాణికుడు సహకరించాలని రైల్వే శాఖ యాత్రికులకు విజ్ఞప్తి చేసింది. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలోని భక్తులు ప్రస్తుత సీజన్‌లో వివిధ ప్రాంతాల నుంచి కేరళ రాష్ట్రం శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునే నిమిత్తం భక్తులు రైలు మార్గం ద్వారా శబరిమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. రైలు ప్రయాణికుల భద్రతకై దక్షిణ మధ్య రైల్వే యాత్రికులందరి ప్రయోజనం కోసం అనేక శబరిమలై ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ ప్రత్యేక రైళ్లు జోన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్,కాచిగూడ,కాకినాడ,తిరుపతి,మచిలీపట్నం,నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి బయలుదేరి మార్గమద్యలో పలు స్టేషన్లలో ఆగుతాయి. ఈ సందర్భంలో రైలు ప్రయాణాన్ని సురక్షితంగా చేయడంలో రైలు ప్రయాణికుల సహకారాన్ని రైల్వే సవినియంగా కోరుతోంది. రైళ్లలో కర్పూరం వెలిగించరాదని రైలు వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తుంది. యాత్రికులు రైళ్ల కోచ్‌ల లోపల పూజా విధానంలో భాగంగా కర్పూరం వెలిగించడం,హారతి ఇవ్వడం, అగరుబత్తులు/సాంబ్రాణి పుల్లలు వెలిగించడం వంటి చర్యలు చేస్తున్నట్లుగా రైల్వే దృష్టికి వచ్చిందని,రైళ్లలో లేదా ఇతర రైల్వే ప్రాంగణాల్లో మండే స్వభావం గల పేలుడు పదార్థాలతో ప్రయాణం చేయడం వాటిని ఏ రూపంలోనైనా వెలిగించడాన్ని రైల్వే శాఖ ఖచ్చితంగా నిషేదించిందని ఈ తరహా చర్యలు భద్రతకు తీవ్ర ముప్పును కలిగించి అగ్ని ప్రమాదాలకు దారితీసి మానవ ప్రాణాలకు ముప్పు,రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లిస్తాయని కావున రైళ్లలో ఈ తరహా చర్యలకు పాల్పడటం 1989రైల్వే చట్టంలోని సెక్షన్లు 67,154,164,165 ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడతాయి.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు 48 గంటల పాటు మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా 48 గంటల పాటు మద్యం షాపులు బంద్ కానున్నాయి. ఉమ్మడి ఉభయ గోదావరి(అయిదు జిల్లాలు) జిల్లాల్లో డిసెంబర్ 5న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కేంద్రాలకు దగ్గరగా ఉన్న వైన్ షాపులను డిసెంబర్ 3 సాయత్రం 4 గం. నుంచి 5వ తేదీ సాయంత్రం 4 వరకు మూసివేయనున్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 5న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో 48 గంటల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం షాపులు మూసివేయనున్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలోని వైన్ షాపులను బంద్ చేయాలని ఆదేశించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో మద్యం షాపుల్ని మూసివేయాలని ఆదేశించామని ఎన్నికల ప్రధానాధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐదు జిల్లాల పరిధిలో 16,737 మంది ఓటర్లు ఉండగా 116 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాకినాడ జిల్లాలో 3418 మంది ఓటర్లు ఉండగా, 22 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిసెంబర్ 5వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కాకినాడ జేఎన్ టీయూలోని బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తారు. ఏపీ మద్యం విక్రయాల్లో ఉల్లంఘనలపై భారీగా జరిమానాలు విధిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు బెల్ట్ షాపులపై విమర్శలు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ మద్యం దుకాణదారులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యాన్ని విక్రయిస్తే మొదటి సారి రూ.5లక్షల జరిమానా విధిస్తారు. రెండో సారి అదే నేరానికి పాల్పడితే షాప్ లైసెన్స్ రద్దు చేస్తారు. లైసెన్స్ మంజూరు చేసిన దుకాణంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయిస్తే మొదటి సారి నేరానికి రూ.5లక్షల జరిమానా విధిస్తారు.

## ప్రతి ఇంటికి ఫైబర్ నెట్: చైర్మన్ జీవి రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించినట్లు రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డితెలిపారు. రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి జీవి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు ను వెలగపూడి సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ఫైబర్ నెట్ లో జరిగిన, జరుగుతున్న పరిణామాలను వివరించినట్లు తెలిపారు.. పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఏపీ ఫైబర్ నెట్ సేవలను రాష్ట్రంలో విస్తృత పరచాలని సూచించారన్నారు. అలానే కనెక్టివిటీని పెంచుతూ ప్రజలకు అందుబాటులో తీసుకు రావాలని సూచించారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు అందించాలని దానికి ప్రణాళిక రూపొందించాలని చెప్పారన్నారు.

## సౌదీలో చిక్కుకున్న యువతను స్వదేశానికి తీసుకొస్తాం

### - ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన 16 మంది యువకులు సౌదీ అరేబియాలో చిక్కుకున్నారు. ఏజెంట్ల ద్వారా మోసపోయిన జిల్లా యువకులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏ పీ ఎన్ ఆర్ టి విభాగం ద్వారా సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయంతో ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నాం. జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో స్థానిక జిల్లా కలెక్టరును అప్రమత్తం చేశాం. జిల్లా కలెక్టరును విదేశాంగ శాఖ ఉన్నతాధికారులతో ఈ విషయంపై సంప్రదింపులు జరపాల్సిందిగా ఆదేశాలు ఇచ్చాం. బాధితుల బంధువులు ఆందోళన చెందవద్దని వారిని త్వరగా ఇంటికి తీసుకొస్తామని హామీ ఇస్తున్నాం. మా కార్యాలయం ద్వారా సౌదీ అరేబియా లోని తెలుగు సంఘాలతో సంప్రదింపులు జరిపి వారు క్షేమంగా ఉండేలా, వారికి భారత ఎంబసీ భోజనాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. మా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపు తున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో ఈ అంశంపై చర్చించి చర్యలు చేపట్టాం. అక్కడే ఉన్న తెలుగు సంఘాల సహకారం తీసుకుంటాం. వీలైనంత త్వరగా స్వస్థాలకు తీసుకువస్తామన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకు అధ్యయనం,త్వరలో శుభవర్తమానం

### - ఎపిఎస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు. త్వరలోనే మహిళలకు మంచివార్త చెబుతామని చెప్పారు. మరికొన్ని రోజుల్లో ఉచిత బస్సు పథకంపై విధివిధానాలు ప్రకటించి, పథకం అమలు చేస్తామన్నారు.మంగళవారం విజయవాడ బస్ డిపోలో నూతన బస్ సర్వీసులను కొనకళ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1,600 నూతన బస్సులు కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే 900 బస్సులు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. కొత్తగా కొనుగోలు చేస్తున్న 1,600 బస్సులను రాష్ట్రవ్యాప్తంగా నడపనున్నట్లు ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. ఆర్టీసీని తిరిగి లాభాల బాటలోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కొనకళ్ల చెప్పారు. ఇందుకు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు, అధికారులతో కలిసి కార్యాచరణ రూపొందించినట్లు కొనకళ్ల వెల్లడించారు. ముందుగా దెబ్బతిన్న బస్టాండ్లలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన చెప్పారు. ఏపీలో ఎలక్ట్రికల్ బస్సులను పెద్దస్థాయిలో నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు బస్సులకు దీటుగా ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం. ఆర్టీసీ కార్మికులకు సైతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# తిరుపతి సమాచారం

## శ్రీవారికి సుప్రభాతసేవ రద్దు

### - 16 నుండి గోదా తిరుప్పావై పారాయణం



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా స్వామివారిని నిద్ర నుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2025 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## జాతీయస్థాయి పోటీల్లో టిటిడి విజిలెన్స్ అధికారులకు పతకాలు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో జరిగిన అఖిలభారత పోలీస్ లాన్‌టెన్నీస్ ఛాంపియన్‌షిప్‌లో టిటిడి నిఘాభద్రత అధికారులు ప్రతిభ కనబరచి పతకాలు అందుకున్నారు. నవంబర్ 26వతేదీ నుండి 30వతేదీ వరకు ఐదురోజులు కర్నాటక బెంగుళూరు కబ్బన్‌పార్కులోని రాష్ట్ర లాన్‌టెన్నీస్ స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 25వ అఖిల భారత పోలీసు లాన్‌టెన్నీస్ 2024ను నిర్వహించింది. ఈ పోటీల్లో 20రాష్ట్ర పోలీసు బృందాలు,పారామిలటరీ బలగాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఒ ఎస్టీవి రామ్‌కుమార్, విజిఒ ఆల్లం సురేంద్ర పతకాలు సాధించారు. వీరిద్దరినీ మంగళవారం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## సామాన్యభక్తుడిలా సర్వదర్శనం క్యూలైన్లలో చైర్మన్ నాయుడు

### - భక్తుల సమస్యలు వింటూ సానుకూల ఓదార్పు





**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తుల సంఖ్య అధికంగానే ఉండటంతో మంగళవారం నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లలో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సామాన్యభక్తుల్లాగా వెళ్ళి పరిశీలించారు. ఆకస్మికంగా భక్తుల రద్దీతో బాటు వెలుపల క్యూలైన్లలో భక్తులు వేచివుంటున్న సమయం, వారికి అందుతున్న సౌకర్యాలు, వైకుంఠమ్ కూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను తనిఖీ చేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్లలో భక్తులకు టిక్కెట్ స్కానింగ్, ఎంత సమయం కంపార్టుమెంట్లో ఉన్నారు,వారికి అందుతున్న సౌకర్యాలపై స్వయంగా గమనించారు. దర్శనాల క్యూలైన్లు మరింత దగ్గరగా ఉండేలా చూడాలని పలువురు భక్తులు చైర్మన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, సామాన్యభక్తుల కష్టాలు చూడాలని పలువురు భక్తులు సూచించారు. వీటన్నిటిపై సానుకూలంగా వినిపించుకున్న చైర్మన్ బిఆర్ నాయుడు అధికారులతో చర్చించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని, ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.

ఈ తనిఖీల్లో చైర్మన్ వెంట బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, వైకుంఠమ్ ఏవిఎస్ఒ విశ్వనాథ్ ఉన్నారు.

## 6న పద్మావతి అమ్మ పంచమీతీర్థం

### - సాఫీగా ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టమైన అమ్మవారి పంచమీతీర్థం ఘట్టం 6వతేదీ శుక్రవారం జరగనుంది. ఈ చివరిఘట్టంలో పవిత్రమైన పుష్కరిణి స్నానాలకు భక్తులు తిరుపతి,తిరుచానూరు పరిసరాల్లోనుండేగాక తమిళనాడు, నెల్లూరు జిల్లా వాసులు భారీగా తరలివస్తారు. ఈ కారణంగా భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ ఏర్పాట్లను మంగళవారం ఉదయం టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, టిటిడి సిఇ సత్యనారాయణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ సదాలక్ష్మి ,ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ పరిశీలించారు. పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు క్యూలైన్లు, హోల్డింగ్ ప్రాంతాలతోబాటు ప్రవేశ,నిష్క్రమణ పాయింట్లు పరిశీలించారు. పంచమీతీర్థం పుణ్యఘడియలు రోజంతా ఉండటంతో భక్తులు ఎక్కడా ఆతృతపడకుండా ప్రశాంతంగా పుణ్యస్నానాలా చరించాలన్నారు. పుష్కరిణిలో 12వేలమంది భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించే అవకాశం ఉందన్నారు. ఇలా రెండు విడుతలుగా భక్తులను అనుమతించి స్నానమాచరించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా 1,800మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులునిర్వహిస్తారు. వెయ్యిమంది శ్రీవారిసేవకులు భక్తులకు సేవలందిస్తారు. తిరుచానూరుకు ప్రవేశించే ప్రధాన మార్గాలు ట్రాఫిక్ మళ్ళిస్తున్నారు. లోపలకు .బయటకు వాహనాలు రాకుండా బారికేడ్లుతో మూసేశారు.

## గోవిందుని పాదాలు ఊరేగింపు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక ఉత్సవాల్లో ,పర్వదినాల్లో జరిగే వాహనసేవల ఊరేగింపు సమయంలో అలంకరించే బంగారు పాదాలను తిరుచానూరు పద్మావతి అమ్మవారికి అలంకరించేందుకు తిరుమల నుండి పంపారు. బంగారుపాదాలకు ముందుగా ఆలయంలో పూజలు చేసి అనంతరం బంగారుపాదాలను తిరుపతికి అక్కడ నుండి తిరుచానూరుకు తీసుకెళ్ళారు. ఈ పాదాలను అమ్మవారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

4-12Pg5exHMNWJQELC.qxd:4-12Pg5exHMNWJQELC.qxd 1/1/02 7:29 AM Page 1



# బందీలను విడిచిపెట్టండి..లేదంటే నరకం చూపిస్తా

## హమాస్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, డిసెంబరు 3:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తమ చెరలోని బందీలకు సంబంధించిన వీడియోను ఇటీవల హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఉగ్ర సంస్థపై విరుచుకుపడ్డారు. తాను అధికార బాధ్యతలు చేపట్టకముందే వారిని విడిచిపెట్టాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు చేశారు. 'నేను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తాను. ఈలోపు బందీలను విడుదల చేయాలి. లేకపోతే ఈ దురాగతాలకు పాల్పడే వారికి నరకం చూపిస్తాను. చరిత్రలో చూడని పరిణమాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెంటనే బందీలను విడుదల చేయండి' అని హెచ్చరించారు.

ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన అల్ కస్సామ్ బ్రిగేడ్ ఓ వీడియోను విడుదల చేసింది. అందులో అమెరికా-ఇజ్రాయెల్ జాతీయుడైన 20 యేళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడారు. అందులో 'నేను గత 420 రోజులుగా హమాస్ చెరలో బందీగా ఉన్నాను. మేమంతా భయంతో రోజుకు వెయ్యిసార్లు చస్తున్నాం. మమ్మల్ని త్వరంగా విడిపించండి' అని అలెగ్జాండర్ అభ్యర్థించాడు. ఈ వీడియోపై బాధితుడి తల్లి స్పందించి.. ఎడాన్‌తో సహా బందీలందరి విడుదలకు ప్రధాని నెతన్యాహు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు హెచ్చరించారు.

గత యేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ ఉగ్ర సంస్థ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలయ్యారు. తర్వాత పలు ఘటనల్లో మరికొందరు మృతి చెందగా.. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.

**లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు:** ఇజ్రాయెల్-హెజ్‌బొల్లాల మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఒప్పందం ఉల్లంఘనకు గురైంది. లెబనాన్ వ్యాప్తంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 11 మంది చెందినట్లు లెబనాన్ అధికారులు తెలిపారు. టెల్‌అవీవ్ తొలుత ఉల్లంఘనకు పాల్పడిందని హెజ్‌బొల్లా ఆరోపిస్తూ దళాలను లక్ష్యంగా చేసుకొని ప్రొజెక్టైల్స్‌ను ప్రయోగించింది. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కాట్జ్ తీవ్రంగా ఖండించారు. హెజ్‌బొల్లా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



భోపాల్ దుర్ఘటన జరిగి 40 సంవత్సరాలు గడిచినా తమకు సరైన పరిహారం అందలేదంటూ మంగళవారం యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ వద్ద నిరసన ప్రదర్శన జరిపిన బాధితులు

# అదానీ వ్యవహారంపై ఇండియా కూటమి ధ్వజం

## పార్లమెంటు ఆవరణలో కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఆదాని అవినీతి వ్యవహారంపై జాయింట్ పార్లమెంటు కమిటీని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ ఇండియా కూటమి పార్టీల ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆదానిపై అమెరికా కోర్టు అభియోగాల నమోదుపై భారత్‌లో కూడా విచారణచేయాలని ఇందుకోసం జెపిసిని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ ఎంపిలు నినాదాలుచేసారు. కాంగ్రెస్, ఆప్, ఆర్జేడి, శివసేన యుబిటి, డిఎంకె, వామపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రద ర్శన నిర్వహించి పెద్దపెట్టున నినాదాలు చేసారు. ప్రధాని మోడీయే ఇందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. విపక్ష కూటమి నేత రాహుల్‌గాంధీ, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్, ఆర్జేడి మీసాభారతి, శివసేన థాకరే ఎంపి అరవింద్ సావంత్ వంటివారు ఈ నిరసనలో పాల్గొన్నారు. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్దనే నిలబడి విపక్ష ఎంపిలు ఈనిరసనలో పెద్ద పెట్టున నినాదాలుచేసారు. ఆదానిగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని కంపెనీ ఇతర అధికారులపై నమోదయిన అవినీతి, మోసం అభియోగాలపై తక్షణమే విచారణచేయాలనివారు పట్టుబట్టారు. బిలియనీర్ ఆదానిపై అమెరికాలో అవినీతి,మోసం లంచాలు ఎరచూపించారన్న అభియోగాలను అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ నమోదుచేసింది. ఆదానిపై అభియోగాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ అయితే ఆదానిని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఆదాని గ్రూప్ ఇప్పటివరకూ చేపట్టిన వ్యవహారాలన్నింటిపైనా జెపిసి విచారణ జరగాలని కోరారు.

అయితే విపక్ష పార్టీల ఆరోపణలే కాకుండా కోర్టులో నమోదయిన అభి యోగాలపైనా ఆదాని స్పందించారు. ఇలాంటి అభియోగాలు మమ్మల్ని మరింత ధృ ఢంగా ముందుకు పోయేందుకు సహకరిస్తా యన్నారు. తమపై వచ్చిన ఆరోపణలన్నీ న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు.

# మతసామరస్యాన్ని దెబ్బతీస్తే సోదరభావం మటుమాయం

## సంభాల్ హింసపై లోక్‌సభలో అఖిలేశ్‌యాదవ్ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** సంభాల్ ప్రాంతంలో పక్కా ప్రణాళిక ప్రకారమే హింసకు పాల్పడినట్లు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్‌యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో జీరో అవర్‌లో సంభాల్‌లో జరిగిన హింసపై మాట్లాడారు. మొఘల్ కాలం నాటి మసీదులో కోర్టు ఆదేశాల ప్రకారం సర్వే చేపట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ వ్యతిరేకించింది. మసీదు సర్వే ద్వారా గంగా-జమునా తెహజీబ్‌ను దెబ్బతీస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ తవ్వాలనుకునేవాళ్లు ఒకరోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. యుపి, కేంద్రంలోని బిజెపి సర్కార్లను ఉద్దేశిస్తూ ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సంభాల్ హింసలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అఖిలేశ్ ఆరోపణ చేయడంతో సభలో రగడ మొదలైంది. అఖిలేశ్‌కు అండగా పలు విపక్ష ఎంపిలు నిలిచారు. అయితే మళ్లీ సభ మామూలుస్థాయికి వచ్చిన తర్వాత.. అఖిలేశ్‌యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విశ్వసించదని అన్నారు. యుపిలో నవంబరు 13వ తేదీన జరగాల్సిన ఉప ఎన్నికలను వాయిదా వేశారని ఆరోపించారు. నవంబరు 19న మసీదులో సర్వే చేయించి, 20న ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. నవంబరు 24న మరో సర్వే చేపట్టారని, ఆ ప్రదేశానికి చేరుకున్న ప్రజలపై సర్కిల్ ఆఫీసర్ లాఠీచార్జి చేశాడని, ఆ తర్వాత పోలీసులు కాల్పులు జరిపినట్లు అఖిలేశ్ తెలిపారు. దజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారని, దాంట్లో అయిదు గురు మృతి చెందారని, పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని అఖిలేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు.



# తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని పర్యాటక శాఖకు బెదరింపు

**ఆగ్రా, డిసెంబరు 3:** ప్రముఖ పర్యాటక సంస్థల అయిన ఆగ్రాలోని తాజ్‌మహల్‌కు బాంబు బెదిరింపు వచ్చిందని ఉత్తరప్రదేశ్‌పర్యాటకశాఖ వెల్లడించింది. తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని బెదిరింపుకాల్స్ వచ్చాయని వెల్లడించడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయి అణువణువూ సోదా చేసారు. చివరకు భూటకపు కాల్ అని పోలీసులు ధృవీకరించారు. ఎసిపి సయ్యద్ ఆరీబ్ అహ్మద్ మాట్లాడుతూ బాంబు డిస్పోజల్ బృందం, జాగిలాల టీమ్ మొత్తం రంగంలోకి దిగి ప్రతి చోటా గాలించాయని, అనుమానిత వస్తువులేవీ కనిపించలేదని అన్నారు. ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని ఒక ఇమెయిల్ వచ్చిదని, తీరాచూస్తే ఆ మెయిల్‌ప్రకారం అక్కడ ఏదీలేదని ఎసిపి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక కేసును రిజిస్టరుచేసామని తాజ్‌గంజ్‌పోలీసులు ఈకేసులు నమోదుచేయడంతోపాటు గాలింపు చర్యల్లో ప్రత్యేక బృందాలకు సాయం అందించారు. ఇలాంటి భూటకపు ఇమెయిల్‌పంపిన వ్యక్తిని పట్టుకునేందుకు సైబర్‌క్రైమ్‌పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తుచేపట్టారు.



# సంభాల్‌మసీదు సందర్శించనున్న రాహుల్ ఎంపిల బృందం

## బృందంలో వయనాడ్ ఎంపి ప్రియాంక ఉంటారని కాంగ్రెస్ వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** హింసాత్మకంగా మారిన సంభాల్‌లోని సర్వేచేయనున్న మసీదు ప్రాంతాన్ని లోక్‌సభలో విపక్ష నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ బుధవారం పర్యటించనున్నట్లు ప్రకటించారు. రాహుల్‌తోపాటు యుపిలోని ఐదుగురు కూటమి ఎంపిలు కూడా సంభాల్‌లోని ఉద్రిక్తంగా మారిన మసీదు ప్రాంతంలో పర్యటిస్తారు. యుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్ మాట్లాడుతూ వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రాకూడా సంభాల్‌కు వస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. పార్టీప్రధాన కార్యదర్శి యుపి ఇన్‌ఛార్జి అవినాశ్‌పాండే కూడా రాయ్‌తోపాటే ఉంటారని ఆయన చెప్పారు. ముందురోజు యుపి నుంచి వెళ్లిన కాంగ్రెస్ ప్రతినిధులను సంభాల్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. సంభాల్ బయటి వ్యక్తులు, ప్రజాప్రతినిధులను ఈ ప్రాంతంలోకి ఈనెల 10వ తేదీ వరకూ అనుమతించేదిలేదని పోలీసులు ప్రకటించారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదుప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ముఘల్‌కాలంనాటి మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో రెండు మతాలమధ్య భారీ ఎత్తున హింసచోటుచేసుకుంది. మొఘల్ కాలంనాటికి ముందు ఈప్రాంతంలో హరిహర్ దేవాలయం ఉందని కూలగొట్టి మసీదు నిర్మించారని ఆరోపణలు న్నాయి. గతనెల 24వ తేదీ నిర్వహించిన రెండో సర్వే సందర్భంగా భారీ ఎత్తున హింస చెలరేగింది. షాహి జమా మసీదు ప్రాంతంలో పోలీసులకు మసీదు మద్దతుదారులకు మధ్య భారీ ఎత్తున ఘర్షణలు చెలరేగాయి. ఈసందర్భంగా జరిగిన ఘర్షణలో ఐదుగురుచనిపోగా అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి.



# కృష్ణదాస్ కేసు వాదనకు న్యాయవాదులు విముఖం

**ఢాకా, డిసెంబరు 3:** ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లో అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే కోర్టులో ఆయన బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించేం దుకు న్యాయవాదులు ఎవరూ ముందుకు రావట్లేదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కృష్ణదాస్ కేసును వాదించేందుకు ముందుకువచ్చిన ఓ లాయర్‌పై ఆందోళనకారులు తీవ్రంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఇస్కాన్ కోల్‌కతా ప్రతినిధి రాధా రామన్ దాస్ పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా న్యాయవాది నివాసంపైనా దాడి చేశారన్నారు. రవీంద్ర ఘోష్ అనే మరో న్యాయవాది కేసును వాదించేందుకు దాదాపు 250 కిలోమీటర్లు ప్రయాణించి ఢాకా నుంచి వస్తే స్థానికులు అతడిని కోర్టు ప్రాంగణంలోకి అనుమతించలేదని ఆరోపించారు. దీంతో చిన్మయ్ కృష్ణదాస్ తరఫున కేసును వాదించేందుకు లాయర్లు భయపడుతున్నారని తెలిపారు. దీంతో బెయిల్ విచారణను బంగ్లాదేశ్ కోర్టు వచ్చే నెలకు వాయిదా వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివా దాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో చెలరేగిన ఘర్షణల్లో ఓ న్యాయవాది ప్రాణాలు కోల్పోయారు. దీంతో అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) కార్య కలాపాలపై నిషేధం విధించాలని ఓ న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు దానిని కొట్టివేసింది.





# ఎఐ కాదు ఎక్యూఐపై చర్చించాలి

## పార్లమెంట్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం మాట్లాడాల్సింది ఎఐ గురించి కాదని ఎక్యూఐ గురించి అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా అన్నారు. పార్లమెంట్‌శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో కొనసాగుతున్న చర్చల్లో ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా ఢిల్లీ వాయు కాలుష్యం అంశాన్ని లేవనెత్తారు. రైతులు పంట వ్యర్థాలను దహనం చేయడం వల్లే ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతుందనే వాదనలు సరైనవి కాదని ఆయన పేర్కొన్నారు. సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎఐ గురించి చర్చిస్తూ డిజిటల్ మోసాల బెదిరింపులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడడంపై చద్దా స్పందిస్తూ కేంద్రం చర్చించాల్సింది ఎఐ గురించి కాదు ఏక్యూఐ గురించి అని పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యం నుంచి బయటపడాలంటే ఏక్యూఐ గురించి తప్పక చర్చించాలని అన్నారు. హర్యానా రైతులు పంట వ్యర్థాలు దహనం చేయకుండా ఉండేందుకు పాడీ ఛాపర్, హ్యాపీ సీడర్ వంటి పరికరాల కొనుగోలు కోసం వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికసహాయం చేయాలని సూచించారు. రైతులకు ఎకరాకు కేంద్రం నుంచి రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.500 చెల్లించాలని సూచించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. దేశ రాజధానిలో వాయు కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ 4 నిబంధనలు విధించారు.

# మంత్రి, అధికారులపై బురద చల్లిన వరదబాధితులు

**విల్లుపురం(తమిళనాడు), డిసెంబరు 3:** వరదబాధితులకు సాయం అందించడంలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన జాప్యంచేస్తోందని నిరసన తెలుపుతూ బాధితుల్లో కొందరు పర్యటనకువెళ్లి అటవీ మంత్రి కె పోన్ముడిపై బురదచల్లారు. మంత్రితోపాటు ఆయన కుమారుడు గౌతమ్ సిగమణి, జిల్లా కలెక్టర్ సి పళని ఇతర అధికారులపైనా బాధితుల్లో కొందరు బురదచల్లడంపై అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఇరువెల్‌పట్టు, అరసూర్ గ్రామాల్లో వరద సహాయక చర్యలను పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి అధికారుల బృందానికి వరద బాధితులనుంచి తీవ్ర నిరసన ఎదురయింది. థెణ్‌పెన్నై నది వరదలతో పరీవాహక గ్రామాలు వరదనీటితో ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఫెంగాల్ తుఫానుసృష్టించిన భీభత్సం తమిళనాడు కోస్తా జిల్లాలను అతలాకుతలంచేసింది. ఈసందర్భం గానే తమకు వరదసాయం అందించడంలో ప్రభుత్వం విపరీత జాప్యంచేసిందంటూ ఆ ప్రాంత వాసులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈలోపే గుంపులోంచి కొందరు మంత్రి, కుమారుడు, ఎమ్మెల్యే అధికారులపై వరదమట్టిని చల్లడంతోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భారీ వరదలు సంభవించినా రెండురోజులుగా అధికారులు తమవద్దకు రానేలేదని మంత్రికి బాధితులు వివరించారు. మంత్రి ముందు ప్రజల బాధలను తన కారులో కూర్చుని విన్నారు. స్పాట్‌లోఉన్న బిజెపి కార్యకర్తలనుంచే ఈ వరద మట్టి మంత్రి ఇతరులపై పడిందని అన్నారు. అయెనంపాళయం, గింగీ, విల్లుపురం రోడ్డు ప్రాంతాల్లో దళితులు కొందరు మంత్రి కాన్వాయ్‌కు అడ్డంగా నిలిచి నిరసన ధర్నా చేసారు. మూడు గంటలపాటు నిరసన తెలిపి తమకు వెంటనే సాయం అందించాలని, ఆహారం, ఆశ్రయం కల్పించాలని డిమాండ్‌చేసారు. సహాయ కేంద్రాలుగా ఏర్పాటుచేసిన రోజామ్యారేజ్ హాలు, ఎంఎస్ హాల్స్‌నుంచి బయటికి గెంటివేసారని బాధితులు ఆరోపించారు. మా ఇళ్లన్నీ వరదనీటి లో మునిగిపో యాయని అయినా అధికారులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. విక్రవండి ఎమ్మెల్యే అన్ని యూర్ శివ వెంటనే స్పాట్‌కు వెళ్లి నిరసనాందోళన కారులను బుజ్జగించి శాంతింప చేసారు. వెంటనే వరదసాయం అందించేటట్లు ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆందోళ నకారులు శాంతించారు.



# థానె జూపిటర్ ఆసుపత్రిలో షిండేకు వైద్యపరీక్షలు



**ముంబయి, డిసెంబరు 3:** మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే అస్వస్థతకు గురికావడంతో ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. థాణెలోని జూపిటర్ ఆసుపత్రిలో ఆయన చేరి వైద్యపరీక్షలుచేయించుకున్నారు. ఆయన ఆరోగ్యపరిస్థితి ఇప్పటికీ కొంత తీవ్రంగానే ఉందని క్రమేపీ మెరుగుపడాలని వైద్యులు సూచించారు. వైద్యపరీక్షల అనంతరం తగు సూచనలు చేసి ఆయన్ను ఆసుపత్రినుంచి డిశ్చార్జి చేసారు. శివసేన చీఫ్ వార్షాలోని అధికారిక నివాసానికి చేరుకున్నట్లు షిండేసేన నేతలు తెలిపారు. ఆతర్వాత షిండేను స్పందించాలని కోరిన మీడియాకు అంతా సవ్యంగానే ఉందని బదులిచ్చారు. అయితే సేవన నాయకుడు ఉదయ్‌సామంత్‌మాట్లాడుతూ ఇది సహజంగానే ఆయన చేయించుకునే వైద్యపరీక్షల్లో భాగమని ఆయన గొంతునొప్పి, నీరసం, జ్వరంతో బాధపడుతున్నారని అందువల్ల రక్తపరీక్షలుచేసారని సామంత్ తెలిపారు. ఆసుపత్రినుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ సీఎం షిండే ప్రకటించారు. కేవలం వైద్యపరీక్షలకోసమే ఆసుపత్రిలోచేరానన్నారు. మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బిజెపికే ఈసారి సీఎం పదవి దక్కుతుందని సీఎంగా ఫడ్నవిస్ పేరును బిజెపి ఖాయంచేసిందని వార్తలు వినిపిస్తున్నా చివరకు ఫడ్నవిస్ సీఎం, షిండే, అజిత్‌లు డిప్యూటీ సీఎంలుగా పదవీ ప్రమాణాలుచేస్తారని మహాయుతి సిఎల్పీ సమావేశంలో ఏకాభిప్రాయంకుదిరిందన్న వార్తలు ఇపుడు హల్‌చల్ చేస్తున్నాయి.

# బంగ్లా అరాచకాలకు యూనస్ ప్రభుత్వమే కారణం

## మాజీ ప్రధాని షేక్ హాసీనా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** బంగ్లాదేశ్‌లోనెలకొన్న అనిశ్చితికి ప్రధాని మహమ్మద్‌యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానిదేనని మాజీ ప్రధాని షేక్ హాసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలనే లక్ష్యంగాచేసుకుని బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. న్యూయార్క్‌లో జరిగిన అవామీ లీగ్ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న షేక్ హాసీనా ప్రసంగిస్తూ బంగ్లాలో హిందూ దేవాలయాలు, చర్చిలు, ఇస్కాన్‌పై వరుసదాడుల నేపథ్యంలో యూనస్‌ప్రభుత్వంపై మండిపడ్డారు. తనపై సామూహిక హత్యల ఆరోపణలు వచ్చాయని, కేసులు కూడా నమోదు చేసారని కానీ వాస్తవానికి విద్యార్థి సంఘాలతోకలిసి పక్కాప్రణాళికతో సామూహిక హత్యలకు పాల్పడింది మహ్మద్‌యూనస్ వారే. సూత్రధారులని దేశంలో ఇలాగే మరణాలుకొనసాగితే ప్రభుత్వ మనుగడ సాగదని లండన్‌లో ఉన్నమాజీ ప్రధాని ఖలీదాజియా కుమారుడు తారిక్ రెహమాన్ కూడా అన్నారు. దేశంలోమైనార్టీలు ఉపాధ్యాయులు, పోలీసులు అందరిపైనా దాడిచేసి చంపేస్తున్నారని, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు లక్ష్యంగా చేసుకుంటున్నారని, చర్చిలు అనేక దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని వీటన్నింటికీ మాస్టర్‌మైండ్ యూనస్ అని ఆమె ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని హాసీనా ప్రశ్నించారు.

తాను దేశాన్ని ఎందుకు వీడాల్సి వచ్చిందో ఆమె మరోసారి వివరించారు. తన తండ్రిలాగే తనను కూడా హత్య చేసేందుకు కుట్రలు జరిగాయని, వాటిని ఎదుర్కోవడం నాకు ఆరగంట సమయం పట్టదని నాభద్రతా సిబ్బంది కాల్పులు జరిపి ఉంటే ఎంతోమంది ప్రాణాలు కోల్పోయే వారని కానీ ఊచకోతను నేను కోరుకోలేదని అన్నారు. అధికారం కోసం ఇక్కడే ఉంటే మారణహోమం జరిగేదన్నారు. ప్రజలను విచక్షణారహితంగా చంపేస్తుండటంతోనే దేశం విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నానని అందుకే ఆందోళనకారులపై కాల్పులు జరవద్దని నాభద్రతా సిబ్బందికికూడా చెప్పానన్నారు.





# భార్య తరపు బంధువులతో అమెరికా కొత్త ఉపాధ్యక్షుడు జెడివాన్స్

**వాషింగ్టన్, డిసెంబరు 3:** అమెరికా కొత్త ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సతీమణి ఉష చిలుకూరి దంపతుల ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా సాదాసీతాదా నీలిరంగు టీషర్ట్ ధరించినజెడివాన్స్ తనకుమారుడుని ఎత్తుకుని ఫోటోకు ఫోజులిచ్చారు. తనభార్య ఉషచిలుకూరి తరపు బంధువులతో సరదాగా గడిపారు. ఆ ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. గతవారం అమెరికాలో థ్యాంక్స్ గివింగ్‌డే సందర్భంగా ఈ ఫోటో దిగారు. ఈ ఫోటోని సిలికాన్‌వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్టు ఆషా జెడేజా మోత్వాని ఎక్స్‌లో ట్వీట్‌చేసారు.

అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ తెలుగువారి అల్లుడే. ఆయన భార్య చిలుకూరి ఉషాబాల తెలుగు సంతతికి చెందినవారే కావడం విశేషం. 38 ఏళ్ల ఉషా అమెరికాలోజన్మించినప్పటికీ ఆమె తాతముత్తాతలది ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామం అని గ్రామపెద్దలుచెపుతున్నారు. చిలుకూరి ఉషాబాల ముత్తాత రామశాస్త్రి కొంతబూమిని గ్రామంలో ఆలయంకోసం దానంగా ఇచ్చారు. ఆ స్థలంలోనే గ్రామస్తుల సహకారంతో సాయిబాబా ఆలయం మండపం నిర్మించారు.

# అఖల్‌తక్త్ శిక్షాసేవలు ప్రారంభించిన అకాలీదళ్‌నేత



**అమృత్‌సర్, డిసెంబరు 3:** సిక్కుమతస్తుల అత్యున్నత కమిటీ అఖల్‌తక్త్ వేసిన శిక్షాసేలను మాజీ డిప్యూటి సిఎం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ స్వర్ణదేవాలయంలో ప్రారంభించారు. సిక్కుమతాన్ని అపవిత్రంచేసే విధంగా అనుచిత లబ్దినిచేకూర్చా రన్న అభియో గాలపై ఆయనకు అన్ని సిక్కు మందిరాల్లోను, బాత్‌రూమ్‌లు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళ వారం అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంలో మంగళ వారం ఉదయం తన మెడచుట్టూ ఒక పలకం వేసుకుని బల్లెంచేతపట్టి శిక్షాసేవల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఆయన కేబినెట్‌లోచేసిన కొందరు సహచరులు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అకాలిదళ్ చీఫ్ ఒక వీల్‌ఛైర్‌లో కూర్చుని అమృత్‌సర్ స్వర్ణదేవాలయం ప్రధాన ద్వారం వద్ద కనిపించారు. సీనియర్ అకాలిదళ్ నాయకుడు బాదల్‌కు బావమరిది అయిన బిక్రమ్‌సింగ్ మజీతియా రణ్‌బీర్‌తరపున శిక్షాసే వలుప్రారంభించారు. స్వర్ణదేవాలయంలో వంటపాత్రలను శుభ్రంచేసారు. అఖల్‌తక్త్ బాదల్‌కు సేవాదార్ చేపట్టాలని, కిచెన్‌శుభ్రం చేయాలని ఆదేశించింది. అలాగే అనేకగురుద్వారాల్లో బాత్‌రూమ్‌లు కూడా కడగాలని ఆదేశించారు. డేరాసచ్చా సౌదా చీఫ్ గుర్మీత్‌రామ్‌రహీమ్‌కు అనుచిత లబ్దిచేకూర్చినందుకుగాను ఈ శిక్షనువేసారు. మతపరంగా ఆయన వ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డినట్లు అకల్‌తక్త్ చీఫ్ పేర్కొన్నారు.

# సుప్రీం న్యాయమూర్తిగా మన్‌మోహన్ నియామకం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్‌మోహన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ కొల్లిజియం చేసిన సిఫారసులకు కేంద్రం ఆమోదించింది. న్యాయమంత్రిత్వశాఖ అర్జున్ రామ్ మేఘ్‌వాల్ తన ఎక్స్‌ఖాతాలో పోస్టుచేసారు. మన్‌మోహన్ నియామకంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కి పెరిగింది. వాస్తవానికి 34 మంది న్యాయమూర్తులు ఉండాలి. గతనెల 28వ తేదీ మన్‌మోహన్‌ను టాప్‌కోర్టుకు సిఫారసు చేసింది. ఇప్పటికీ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల పదవుల్లో రెండు ఖాళీలున్నాయి. జస్టిస్ హిమాకోహ్లీ, మాజీ సిజెఐ చంద్రచూడ్ పదవీవిరమణలతో ఈ ఖాళీలను భర్తీచేస్తున్నారు. మన్మోన్ ఆలిండియా హైకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీలో రెండోస్థానంలో ఉన్నారు. ఢిల్లీ హైకోర్టులో అందరికంటే సీనియర్‌గా ఉన్నారు.

## కోరమండల్ ఫెర్టిలైజర్ సంస్థ వద్ద ఉద్రిక్తత

### మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త

కోరమండల్ ఇంటర్నేషనల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ సంస్థ ప్రధాన ద్వారం వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీటి సంపులో పడి మృతి చెందిన డ్రైవర్ ఎస్.రమణ మృతికి నిరసనగా గేటు ముందు కార్మికులు,కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. రమణ మృతిని కోరమండల్ సంస్థ గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. దీంతో మల్కాపురం సి ఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో పోలీసులు చేరుకుని వారిని నిలువరించే ప్రయత్నం చేసారు. అయితే యాజమాన్యం తో కుటుంబ సభ్యులు యూనియన్ నాయకులు చర్చలు జరపడంతో బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించేందుకు సంస్థ ముందుకు రావడంతో ఉద్రిక్త సద్దుమణిగింది.

## అభివృద్ధి.. సంక్షేమం నా లక్ష్యం..

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

గొలుగొండ డిసెంబర్, 03, ప్రభాతవార్త

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం లో పప్పుశెట్టిపాలెం నుండి పల్లపు నాగన్న దొర పాలెం లింక్ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు పనులకు నాలుగు కోట్ల అరవై లక్షలు మంజూరు అయిందన్నారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నానని అయ్యన్న స్పష్టం చేశారు. ఇందుకు మండలాల నాయకులు సహకరించాలని సూచించారు. నర్సీపట్నం నియోజకవర్గానికి ప్రభుత్వం ఏర్పడిన 150 రోజుల్లోనే 70 కోట్ల 67 లక్షల నిధులు అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. ఈ బడ్జెట్ లు ఓ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు సాగించాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. మొదటి ఏడాది మొత్తం గ్రామీణ రోడ్ల నిర్మాణం, రెండవ ఏడాది చెరువులు, సాగునీటి కాలువల ఆధునీకరణ, మూడవ ఏడాది పాఠశాలలో అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. అది అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధికి మాత్రం ఆ శక్తివంచన లేకుండా పాటుపడతామని అయ్యన్న అన్నారు. అన్ని గ్రామాల్లో కూడా స్మశాన వాటిక లను అందంగా తీర్చిదిద్దేందుకు 10 లక్షలు చొప్పున మంజూరు చేస్తున్నామని ఇప్పటికే 40 స్మశాన వాటికలకు నిధులు మంజూరు చేశామన్నారు. ఇందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరుకు ఆమోదం తెలిపిందని సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డులో రేషన్ బియ్యం తీసుకునే సదుపాయం కల్పిస్తుంది అన్నారు. ఇందుకు తగిన ఆన్లైన్ నమోదు కూడా ఒకటి రెండు రోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. పప్పుశెట్టిపాలెం పంచాయతీకి 20 లక్షలు మంజూరు చేసామని, ఒక స్మశాన వాటిక కూడా 10 లక్షలు కేటాయించామని అయ్యన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, జడ్పీటీసీ సుర్ల వెంకటగిరి బాబు, సర్పంచ్ లు మాకిరెడ్డి విజయలక్ష్మి, బిడిజాన రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన ఇన్ ఛార్జ్ రాజాన సూరి చంద్ర, బీజేపీ నాయకుడు ఎర్రి నాయుడు, ఎంపీడీవో మేరీ రోజ్, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఐ సి డి ఎస్ పి ఓ శ్రీ గౌరి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఎం, ప్రాజెక్ట్ ఏతి సత్యనారాయణ, టిడిపి సర్పంచులు కొల్లు రాంబాబు, కొల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బల్లపు రాజులమ్మ, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయానుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యత

### 12 మంది ఎంపిడి ఓ లకు షోకాజ్ నోటీసులు:

### జిల్లా కలెక్టర్ఎ.ఎస్.దినేష్ కుమార్:



పాడేరు, డిసెంబర్, 03, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయానుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వ్యవసాయ, ఉద్యానవన, ఐసిడిఎస్, ఉపాధిహామీ, పశు సంవర్ధక శాఖ అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలు అమలుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 64 వేల ఉపాధి హామీ జాబ్ కార్డుదారులకు వందరోజుల పని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించామని స్పష్టం చేసారు. ప్రతీ మండలంలోను 100 ఫారం పాండ్స్ నిర్మాణాలు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫారంపాండ్స్ వెడల్పు, లోతులను, ఎంత నీరు పడుతుందని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఉపాధి హామీ పనులపై ఎంపిడి ఓలు దృష్టి పెట్టాలన్నారు. లక్ష్యాలు సాధించలేని ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బరువు తక్కువ, పోషకాహారం లోపంతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. బాలికా వివాహాల నిర్మూలనకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రైతులకు పి. ఎం. కిసాన్ పథకం అందించడానికి ఇ.కె. వైసీ, ఆధార్ అను సంధానం ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. 982 మందికి ఆధార్ లింకింగ్ చేయాల్సి ఉందని ఆధార్ లింకింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు పంటల బీమా పథకాలను అమలు చేయాలని చెప్పారు. ప్రణాళికా బద్ధంగా ఉద్యాన వన పథకాలను అమలు చేయాలన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని రైతులకు రాయితీ పై ఉద్యానవన ఉపకరణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. పశుసంపదను జియోట్యాంగింగ్ చేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్తో చర్చించి ఎటపాక, దేవీ పట్నం మండాల మత్స్యకారులకు లైసెన్సులు జారీ చేయాలని చెప్పారు. మత్స్యకారులకు చేపల వేటపై తగిన శిక్షణ అందించాలని అన్నారు.

**12 మంది ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు**

27567 మంది లబ్దిదారులను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ లో నమోదు చేయలేదని 12 మంది ఎంపిడి ఓలకు సోకాజ్ నోటీసులు జారీ చేయాలని 2. ?. ఓను ఆదేశించారు. చింతపల్లి, పెదబయలు, వై.రామవరం, కూనవరం, అనంతగిరి, మారేడిమిల్లి, డుంబ్రిగుడ, రంపచోడవరం, ఎటపాక, వి. ఆర్.పురం, ముంచంగిపుట్టు, జి.మాడుగుల ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు చేస్తామన్నారు. వెబ్ సైట్లో లబ్దిదారుల వివరాలను నమోదు చేయకపోవడం, బ్యాంకు ఖాతాల ప్రారంభించక పోవడం వలన నగదు బదిలీ పథకాలను లబ్దిదారులు నష్టపోతారని ఎంపిడి ఓలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పంచాయతీ కార్యదర్శులు విధిగా ఫేషియల్ అటెండెన్సు వేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పర్చువల్గా గా పాడేరు ఐటిడిఏ పి. ఓ వి. అభిషేక్, ప్రత్యక్షంగా జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్ .నంద్. ఐటిడి ఏస్ పి.డి. ఎన్. సూర్య లక్ష్మి, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ డి. డి. నరసింహులు జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, 22 మండలాల ఎంపిడి ఓలు, సిడిపి ఓలు, ఉపాధి హామీ ఎపి ఓలు పాల్గొన్నారు.

## చిన రుషికొండ గ్రామంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

విశాఖపట్నం, డిసెంబర్, 03, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని పోతుల అప్పల నాయుడుకు స్థానిక చిన రుషికొండ గ్రామంలో సర్వే నెంబరు 52/20 లో 15 సెంట్లు స్థలం ఉంది. స్థలంల ఖాళీగా కనిపించడంతో అందులో దొంగ సర్వే నెంబర్ మరియు పత్రాలు సృష్టించి గోగినేని శ్రీనివాస్ అనే వ్యక్తి ఇటీవల దౌర్జన్యంగా స్థలంను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దీనిపై భూ యజమాని పలు సందర్భాలలో సర్వే పెడితే ఒక్క సారి కూడా స్థలం దగ్గరకు రాకుండా గోగినేని శ్రీనివాస్, గోగినేని నాగప్రవీన్ తప్పుడు పత్రాలు సృష్టించి అప్పల నాయుడు స్థలంలో నిర్మాణాలు కొనసాగించారు. దీనితో సదరు భూ యజమాని పి.అప్పల నాయుడు సర్వే చేయించి అన్ని పత్రాలను విశాఖ నగర పాలక సంస్థ (జివిఎమ్సి)కి అందించారు. జివిఎమ్సి అధికారులు భూ యజమాని పత్రాలు పరిశీలించి మంగళవారం తేది: 03%-12-%2024న అనధికారికంగా నిర్మిస్తున్న భవనంలో పిల్లర్లును, స్లాబ్ను తొలిగించారు. అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.జోన్-2 ప్రణాళిక విభాగం ఏసీపీ తిరుపతిరావు, టీపీఓ బాలరాజు ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం తొలగింపులు నిర్వహించారు.

## కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రితో విశాఖ ఎంపీ భరత్ భేటీ

### ఆంధ్ర ప్రదేశ్ లో ఈ - కామర్స్ రంగం పై ప్రత్యేక దృష్టి తీసుకోవాలి అని వినతి.

విశాఖపట్నం, డిసెంబర్, 03, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ న్యూఢిల్లీలో కేంద్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ను కలుసుకొని, ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక వృద్ధి, అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ముఖ్యమైన కార్యక్రమాలు, సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఎన్డీయే ఎంపీల తరఫున పరిశ్రమలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి దిశగా కీలకమైన అనేక ప్రాజెక్టుల ప్రాధాన్యతను ఆయనకు వివరించారు. ఈ సమావేశంలో కాకినాడలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్టీ) యొక్క పురోగతి పై చర్చ జరిగింది. ఈ ప్రాంతంలో వాణిజ్య విద్యను మరింత విస్తరించడానికి ఐఐఎఫ్టీ అభివృద్ధిని వేగవంతం చేయడం ఎంత ముఖ్యమో మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. అమరావతిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి) అభివృద్ధికి సంబంధించి కూడా శ్రీభరత్ ప్రత్యేకంగా చర్చించారు. డిజైన్ ఇన్నోవేషన్ పారిశ్రామిక వృద్ధికి కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చల్లో రాష్ట్రంలో ఫుట్ వేర్ యొక్క అభివృద్ధి అంశం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ను ఫుట్ వేర్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని శ్రీభరత్ ప్రతిపాదించారు. ఈ-కామర్స్ రంగం గురించిన చర్చ కూడా సమావేశంలో కీలక అంశంగా మారింది. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం, స్థానిక పరిశ్రమలను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని మరింత మెరుగుపరచడం కోసం ఈ-కామర్స్ రంగాన్ని బలపరచాల్సిన అవసరాన్ని ఎంపీ తెలియజేశారు. డిజిటల్ పద్ధతుల ద్వారా మరింత వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం కోసం కేంద్ర మంత్రిత్వ శాఖ సహకారం కోరారు. సమావేశానంతరం శ్రీభరత్ మాట్లాడుతూ, "శ్రీ పీయూష్ గోయల్ గారితో చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి. పారిశ్రామిక రంగంలో రాష్ట్రానికి అవసరమైన ప్రోత్సాహం అందించడంలో కేంద్రం సహకారం ఎంతో కీలకం. ఈ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగ అవకాశాలను పెంచి, సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయనే నమ్మకం ఉంది" అని అన్నారు.

## సరైన ప్రోత్సాహం ద్వారా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

### జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి, డిసెంబర్, 03, ప్రభాతవార్త

మంగళవారం విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వి.వి. రమణ రైతు భారతి పార్క్ సెంటర్ నందు నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం "సమగ్ర, స్థిరమైన భవిష్యత్తు కోసం వికలాంగుల నాయకత్వాన్ని విస్తరించడం" అనే థీమ్ తో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతులను (వికలాంగులు) ప్రోత్సహించడం ద్వారా వారిని విజేతలుగా నిలబెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి అన్నారు. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభిన్న ప్రతిభావంతుల (వికలాంగులు) అభ్యున్నతికి ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3,000 నుంచి రూ.6,000కు వికలాంగు పింఛను పెంచిందని, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ.5,000 నుంచి రూ.15,000కు పెంచి అందిస్తోందని గుర్తు చేశారు. వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని, అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నాయని వివరించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ నుండి బధిర దివ్యాంగులకు ఐదు టచ్ ఫోన్ లను, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. వివిధ సంస్థల్లో వికలాంగులకు సేవలందిస్తున్న వాలంటీర్లను దుశ్సాలువాలతో సత్కరించారు. చివరగా దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయేష, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్, పిడి మెప్మా, డిఎస్డిఓ, వివిధ దివ్యాంగ సంఘాల అధ్యక్షులు, వివిధ విద్యా సంస్థల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ పనితీరు నిరుద్యోగ యువతకు ఆకర్షణీయం



విశాఖపట్నం, డిసెంబర్, 03, ప్రభాతవార్త

మంత్రి నారా లోకేష్ పనితీరు నిరుద్యోగ యువతకు ఆకర్షణీయంగా ఉందని ఆయన తో కలిసి పని చేయడానికి మేము సిద్ధంగా వున్నామని టిసిఎస్ విశాఖలో స్థాపిస్తున్నందుకు ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రామయ్యపట్నం పోర్టుకి 60వేల కోట్ల పెట్టుబడులతో బీపీసీఎల్ స్థాపనకు చంద్రబాబు కృషి హర్షనీయం అని అన్నారు. నిసాన్ స్టీల్ ప్లాంట్ ద్వారా 21వేలు ఉద్యోయగాలు ఫిలిప్స్ కార్బన్ ద్వారా 200ఉద్యోగాలు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ద్వారా 2381 ఉద్యోగాలుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగాలు ఎల్జి ద్వారా 1495ఉద్యోగాలు కళ్యాణి ఫిలిప్స్ కార్బన్ ద్వారా 200ఉద్యోగాలు ఎలిక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ద్వారా 566ఉద్యోగాలు ఎలిక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ద్వారా 2381 ఉద్యోగాఉతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు వేలాది ఉద్యోగాలు వస్తాయి. దీనిబట్టి కూటమి ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా నిరుద్యోగ యువతకు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము గత ప్రభుతంలో ఎన్నిసార్లు ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి ప్రశ్నించిన అక్రమ కేసులు పెట్టారు తప్ప ఏ ఒక్క కంపెనీ తేకపోగా ఉన్న కంపెనీలు మన రాష్ట్రంలోంచి వెళ్ళగొట్టారు. చివరికి వైసీపీ నాయకులు చరిత్రహీనులుగా నిరుద్యోగుల అగ్రహానికి చిత్తుగా ఓడిపోయారు.

## మెట్రో రైలుకు పచ్చజెండా ..



విశాఖపట్నం, డిసెంబర్, 03, ప్రభాతవార్త

నగరంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలి దశకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇందులో భాగంగా 46.23 కిలోమీటర్ల పొడవునా మూడు కాడిడార్లు ఏర్పాటు చేయనున్నారు. రెండవ దశలో మిగిలిన కారిడార్లు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. దీనికి సంబంధించి సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక ( డి పి ఆర్ ) ను ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సందర్భంలో గత వైసిపి ప్రభుత్వం 2023 డిసెంబర్ 29న జారీచేసిన 161 వ నెంబరు జీవోను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం విశాఖలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు రూపొందించింది. అందులో 76.9 కిలోమీటర్లు పొడవునా నాలుగు కారిడార్ నిర్మిస్తామని ప్రకటించినట్లు తెలిపారు. దీనిని వయా బులిటి గ్యాప్ ఫండ్ పి పి పి విధానాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి 40 శాతం తీసుకొని మిగిలిన 60 శాతం ప్రైవేటు డెవలపర్ల నుంచి సేకరిస్తామని అప్పుడు వెల్లడించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకేసారి నాలుగు కారిడార్లు కాకుండా మొదటి మూడు కాయిడర్లు ఆ తరువాత మిగిలిన నాలుగో కారిడారు నిర్మించాలని డి పి ఆర్ తయారు చేసింది. ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం మొత్తం కేంద్ర నుంచి చేయించాలని ప్రయత్నం చేస్తుంది. కోల్కత్తాలో మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్రమే పూర్తిగా నిధులు అందించిందని అదేవిధంగా విశాఖ మెట్రో కు సాయం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవల ఢిల్లీ వెళ్లి అక్కడ పెద్దలను కోరారు. తొలి దశలో మెట్రో ప్రాజెక్టుకు తొలి దశలో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.4 కిలోమీటర్లతో మొదటి కారిడార్, గురుద్వార్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.08 కిలోమీటర్ల పొడవునా రెండో కారిడార్, తాటి చెట్ల పాలెం నుంచి చిన్న వాల్టర్ వరకు 6.75 కిలోమీటర్ల పొడవునా మూడవ కారిడార్ ను నియమిస్తారు. దీనికి అవసరమైన భూమి ధర కాకుండా రూ 11,498 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఈ మూడు కాడిడార్ కు రూ 882 కోట్లు అవసరమని అధికారులు లెక్క కట్టారు. రెండవ దశలో కొమ్మాది నుండి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 30.67 కిలోమీటర్ల పొడవునా నాలుగో కారిడార్ను నియమిస్తారు.

## 6 నుండి అమెజాన్ 'వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్' ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్, 03, ప్రభాతవార్త

అమెజాన్ ఫ్యాషన్ తమ ప్రసిద్ధి చెందిన వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ 15వ ఎడిషన్ ను ప్రకటించింది. ఇది డిసెంబర్ 6 నుండి 11, 2024 వరకు షాపర్స్ ను ఆకర్షించనుంది. ఈ శీతాకాలం ఫ్యాషన్ వైభవం దుస్తులు, యాక్ససరీస్, బ్యూటీ మరియు జ్యువలరీలలో విస్తారమైన స్టైల్స్ ను వాగ్ధానం చేసింది, సీజన్ కు కావలసినవి, పండగ దుస్తులు, ప్రయాణం, పార్టీ మరియు వెడ్డింగ్ స్టైల్స్ కోసం సేవలు అందిస్తోంది. ఈసేల్ అమెజాన్ ఫ్యాషన్ యొక్క విస్తృతమైన ఎంపిక నుండి ప్రదర్శించబడటానికి రూపొందించబడింది, దీనిలో దుస్తులు, బ్యూటీ, ఫుట్ వేర్, యాక్ససరీస్, ట్రావెల్ లగేజీ మొదలైన 1.2 లక్షల బ్రాండ్స్ నుండి 3 మిలియన్ స్టైల్స్ సహా 30 మిలియన్ ఉత్పత్తులకు పైగా ఉన్నాయి. ఇది తన కేంద్రీకరించబడిన ఆఫరింగ్ తో, వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ సరికొత్త పోకడలు మరియు శాశ్వతమైన క్లాసిక్స్ తో తమ శీతాకాలం వార్డ్ రోబ్స్ ను పునరుత్తేజం చేయడానికి వేచి ఉన్న కస్టమర్ల కోసం ఇది ఉత్తమమైన గమ్యస్థానం లక్ష్యాన్ని కలిగి ఉంది. "బ్రాండ్స్ యొక్క విస్తృతమైన ఎంపిక, ట్రెండింగ్ స్టైల్స్, కొత్త విడుదలలు, అరుదైన వాటిని గొప్ప విలువ మరియు సౌకర్యంతో అందించడం ద్వారా సరికొత్త స్టైల్స్ తో ట్రెండ్ కు అనుగుణంగా ఉండటానికి మా కస్టమర్లకు సామర్థ్యం కలిగించడంలో అమెజాన్ ఫ్యాషన్ లో, మేము విశ్వసిస్తాం అని అమెజాన్ డైరెక్టర్ అని సిద్ధార్థ భగత్ తెలిపారు

## శీలానగర్లో ప్రేమజంట ఆత్మ హత్య

### -ఆత్మహత్య పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు









గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త

ఓ ప్రేమ జంట ఆత్మహత్య కు పాల్పడ్డారు. అపార్ట్మెంట్ పై నుంచి కిందకి దూకడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. గాజువాక పోలిస్టేషన్ పరిధి షిలానగర్ వెంకటేశ్వర కాలనీ అపార్ట్మెంట్ వద్ద మంగళవారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటన పై సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ టి త్రినాధ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శీలానగర్ వెంకటేశ్వర కాలనీలో ఎస్ ఎల్ బి నాయక్ ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్ లో అమలాపురం ప్రాంతానికి చెందిన మృతుడు పిల్లి దుర్గారావు (32)కేటరింగ్ నడుపుతున్నాడు. హైదరాబాద్ లో ఓ షాఫ్ట్వేర్ కంపిని లో ఉద్యోగం చేస్తున్న మృతి రాలు సాయి సుస్మిత (27)మృతుడు పిల్లి దుర్గారావులు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆరు నెలలుగా అపార్ట్మెంట్లో ఉంటున్న పిల్లి దుర్గరావు వద్దకు అప్పు డప్పుడు మృతురాలు సాయి సుస్మిత వచ్చి వెళుండేది. అయితే ఇద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదు గాని ఇద్దరు ఒకేసారి ఆత్మహత్య కు పాల్పడ్డారు. అపార్ట్మెంట్ లో మాత్రం గ్లాసులు టీవీ రిమోట్ పగిలి ఉన్నట్లు గుర్తించామని, ఇద్దరి మధ్య వివాదం జరిగి ఉండవచ్చునని ఈ నేపథ్యంలో ఆత్మహత్య కు పాల్పడి ఉండవచ్చునని ఏసీపీ త్రినాధ్ అనుమానం వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్నామని మృతులను పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆత్మహత్య కు గలకారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, త్వరలోనే వివరాలు వెల్లాడిస్తామని ఏసీపీ త్రినాధ్ తెలిపారు. కాగా ఆత్మహత్య పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరిది ఒకేఊరుగా అక్కడేవీరికి పరిచయం ఏర్పడ్డాదని తరచూ వీరిద్దరు కలుస్తుండడంతో మధ్యలో ఎవరైనా బయపెట్టరేమో ఈ నేపథ్యంలో వీరు ఆత్మహత్యచేసుకొనిఉండవచ్చునని స్థానికులు అనుమానంవ్యక్తంచేస్తున్నారు. లోతుగా పోలీసులుదర్యాప్తుచేపడితే మరిన్నివిషయాలు బయటపడవచ్చునని స్థానికులుఅంటున్నారు.

## 13న అచ్యుతాపురంలో నారా లోకేష్ పర్యటన..

### అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్ కు శంకుస్థాపన

ఎలమంచిలి, డిసెంబర్, 03, ప్రభాతవార్త

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 13న అచ్యుతాపురం వస్తున్నట్టు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం విశాఖ పార్క్ హొటల్ లో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కూటమి నాయకులైన రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఇతర కూటమి నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులు, అచ్చుతాపురం జంక్షన్లోని రోడ్డు విస్తరణ పనులపై చర్చించారు. 13వ తారీఖున పాఠశాలలోని మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే కీలకమైన అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్ కు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. నారా లోకేష్ పర్యటన ను కూటమి పార్టీల నాయకులు విజయవంతం చేయాలని అన్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూటమి నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో లాలం భవాని భాస్కర్, నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములకు రెవిన్యూ అధికారులే సంరక్షకులు

**రెవిన్యూ అధికారులు పనితీరు మారకపోతే కఠిన చర్యలు:**

**అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు:**

**ఈ నెల 5 నుండి రెవిన్యూ సదస్సులు:**

**జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్:**

పాడేరు, డిసెంబర్, 03, ప్రభాతవార్త



ప్రభుత్వ భూములకు రెవెన్యూ అధికారులు సంరక్షకులనీ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వి ఆర్ ఫక్షన్ హాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వపరమైన పౌర సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపడాలని కలెక్టర్ సూచించారు.పౌర సేవలు అందించడంలో జాప్యం జరగకూడదని అయన స్పష్టం చేసారు.. ప్రజలకు కావలసిన కుల ధ్రువీకరణ పత్రాలు, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వేగంగా జారీ చేయాలని,అలాగే మ్యుటేషన్ ప్రక్రియ పక్కగా జరగాలని కలెక్టర్ సూచించారు. మ్యుటేషన్లలో అక్రమాలకు అవినీతికి పాల్పడితే ఉద్యోగాలు తొలగిస్తామని అయన హెచ్చరించారు. ఈనెల 5వ తేదీ నుండి జనవరి 8 వరకు జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో సమస్యలను గుర్తించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో 60 శాతం సమస్యలు పంచాయతీ పరిష్కారం జరగాలని అన్నారు. రెవిన్యూ సదస్సులపై ముందుగా షెడ్యూల్ ప్రకటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని అయన పిలుపు నిచ్చారు. 15 రోజుల్లో భూ అక్రములపై సర్వే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం జరిగితే సంబంధిత భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ప్రభుత్వ భూములపై ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, ఈవో పి ఆర్ డి లు ప్రభుత్వ భూములను ఆడిట్ చేయాలని స్పష్టం చేశారు. ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని అయన అన్నారం మండల స్థాయి సమస్యలు కలెక్టర్ వరకు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. డిసెంబర్ నెలలోగా ఈ ఆఫీస్ ప్రక్రియకు అవసరమైన పనులు పూర్తిచేసి వచ్చే జనవరి ఒకటో తేదీ నుండి తాహసిల్దార్ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ప్రక్రియ జరగాలన్నారు. తాహసిల్దార్ కార్యాలయం నుండి ఫైల్స్ అన్ని ఈ ఆఫీస్ నుండి పంపించాలని సూచించారు. రీసర్వేపై గ్రామాలలో గ్రామసభలు నివహించాలన్నారు.రీసర్వే ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ మీకోసం (పి. జి. ఆర్.ఎస్) సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి తాహసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. సేవాపరమైన సమస్యలకు విఆర్వోలు బాధ్యత వహించాలాన్నారు. జిల్లాలో భూ సమస్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. భూ వివాదాలు భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. వీఆర్వోలు, తాహసిల్దార్ కార్యాలయాల్లోనూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చినపుడు రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . మండల స్థాయిలో స్వీకరిస్తున్న ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ పద్మలత, పాడేరు డివిజన్లోని తాసిల్దార్లు, పీఎంయు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, డిప్యూటీ తాసిల్దారులు, ఆర్. ఐ లు, వి.అర్.వోలు సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 04 డిసెంబర్ 2024




## చిన రుషికొండ గ్రామంలో అక్రమ నిర్మాణాల తొలగింపు



▶▶ వివరాలు 8లో..

## మెట్రో రైలుకు పచ్చజెండా..



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన - మొదటి దశలో మూడు కారిడార్ల ఏర్పాటు

ఎయిర్ పోర్టు నుండి కొమ్మాది, గురుద్వార్ నుండి పాత పోస్ట్ ఆఫీస్, తాటిచెట్ల పాలెం నుండి చిన్న వాల్తేర్

రెండవ దశలో నాలుగవ కారిడార్

కొమ్మాది నుండి భోగాపురం ఎయిర్పోర్ట్ వరకు

6 లో

## కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రితో విశాఖ ఎంపీ భరత్ భేటీ

ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ - కామర్స్‌రంగంపై ప్రత్యేక దృష్టి తీసుకోవాలని వినతి

6 లో



## అభివృద్ధి.. సంక్షేమం నా లక్ష్యం..

లింక్ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపనలో..

నియోజకవర్గానికి రూ.70 కోట్ల 67 లక్షలు నిధులు

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



▶▶ వివరాలు 6లో..



## కోరమండల్ ఫెర్టిలైజర్ సంస్థ వద్ద ఉద్రిక్తత

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

6 లో..

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో టిడిపి నిర్వహించిన ఛలో రుషికొండ ప్యాలస్ కార్యక్రమంలో పాల్గొనటంతో విశాఖపట్నం జిల్లా కోర్టు కు విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్‌గోపాల్ పై గతంలో కేసు నమోదు అయిన నేపధ్యంలో మంగళవారం జిల్లా కోర్టుకు హాజరయ్యారు. వాయిదాకి మంగళవారం జిల్లా కోర్టు హాజరయ్యారు.

విశాఖపట్నం ప్రభాతవార్త



▶▶ వివరాలు 6లో..

## షీలానగర్‌లో ప్రేమజంట ఆత్మ హత్య



6 లో..

## వ్యవసాయానుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యత

12 మంది ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు..

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



6 లో..

## 13న అచ్యుతాపురంలో నారా లోకేష్ పర్యటన..

అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్‌కు శంకుస్థాపన



▶▶ వివరాలు 6లో..



## సరైన ప్రోత్సాహం ద్వారా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

జాయింట్ కలెక్టర్ జాహ్నవి

6 లో..

## దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలి



**ఆనందపురం, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

దివ్యాంగులకు స్థిరమైన భవిష్యత్తు అందించడానికి అందరూ కృషి చేయాలని ఎంఈవో గంగరాజు చెప్పారు. మంగళవారం మండల భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో గంగరాజు మాట్లాడుతూ దివ్యాంగుల సమగ్ర, స్థిరమైన భవిష్యత్తు కోసం వారి నాయకత్వాన్ని విస్తరింప జేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. దివ్యాంగుల విద్యార్థులను పాఠశాలలో చేర్పించి ప్రభుతం కల్పిస్తున్న రాయితీలు, సదుపాయాలు ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థికి చేరేటట్టు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు తగు తోడ్పాటు అందించాలని సూచించారు. ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు తల్లిదండ్రులు తీసుకొని వెళ్లాలని చెప్పారు. మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు మాట్లాడుతూ దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో గల ప్రాధాన్యతను వివరించారు. అదేవిధంగా కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కొట్యడ రమాదేవి రెడ్డి బాబు, హైస్కూల్ హెచ్ ఎం రామ కృష్ణ పట్నాయిక్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం కె.అంజనీ కుమారి, సహిత విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాసరావు, నాగమణి, సహాయకుడు ముత్యాలనాయుడు, అంగన్వాడీ టీచర్ కాసులమ్మ పాల్గొన్నారు.

## అధికారులతో డిప్యూటీ సీఈవో సమీక్ష



**ఆనందపురం, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై డిప్యూటీ సీఈవో ఎస్.రాజకుమార్ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాలకు విడుదలైన నిధులతో చేపట్టిన పనులు, కొనసాగుతున్న పనులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరుపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం మరలా కొన్ని సంక్షేమ పథకాలను అమలు జరపడానికి నిర్ణయించిన దృష్ట్యా అధికారులు సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు, కాలువలు, భవనాల నిర్మాణంపై ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, సూపరింటెండెంట్ వి వి రత్నం, మండల ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గానామృతం పంచిన 'స్వరకాళానిధి'



**జగదాంబ, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

రైల్వే ప్రసాద్ ఆధ్వర్యంలో స్వరకాళానిధి సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ పౌరగ్రంధాలయంలో జరిగిన సినీ సంగీత విభావారి ప్రేక్షకులను ఆనందింపజెసాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మహమ్మద్ గౌస్, బి. జె. పి.నాయకులు,21వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీమతి బద్రున్నీషా గౌస్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బంగారి జార్జ్, చైర్మన్ ఉత్తరంధ్ర జిల్లా అధ్యక్షులు బి. ఎస్.పి పార్టీ గౌరవ అతిధిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో శ్రీ రాంబాబు రంజిత పాడిన సాగేనది కోసం సాగర సంగీతం. సురేష్ ఖన్నా పాడిన అంతట నీ రూపం నన్నే చూడనీ. రాంబాబు, పూర్ణిమ పాడిన నీలి మేఘమా జాలి చూపుమా. వెంకటరావు, స్వర్ణ పాడిన ఎన్నెన్నో జన్మలబంధం నీది నాది. పుండరీ కుమార్, స్వర్ణ పాడిన అందాల సీమ. సురేష్ ఖన్నా, పావని పాడిన వస్తావా కలలోకి రానంటావా.. అమ్మాజీరావు, పావని పాడిన నీచేయి నా చేయి పెనవేసి.. ఫణిభూషణ్, పావని పాడిన నీకోసం వెలసింది ప్రేమ మందిరం పాటలు శ్రోతల్ని ఎంతో మైమరపించాయి. కీబోర్డుపై శ్రీ సోమేష్, తబల: రైల్వే ప్రసాద్, అప్పలరాజు (ఎ . యు), ప్యాడ్స్: బాబ్జి, కాంగో : పైడి రాజు, పాటకు తగ్గ వాయిద్య సంగీతాన్ని అందించగా లక్ష్మి స్వరూప వ్యాఖ్యతగా వ్యవహరించారు.

## దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు

**గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త**



దివ్యాంగులు ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితంలో విజయాలను సాధిస్తున్నారని, వారు సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తి ప్రదాతలని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు ) అన్నారు. మల్కాపురంలోని ప్రకాష్ నగర్ లో గల శ్రీ విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ - ప్రభుత్వాలు దివ్యాంగుల విద్యకు, ఆరోగ్యానికి , ఉపాధికి, సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించాలని అన్నారు. సమావేశంలో భాగంగా అర్హులైన నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను, బస్సు పాసులను, రైల్వే పాసులను, సదరం కార్డులను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాసరావు,జనసేన నాయకులు ధర్మేంద్ర, శివకుమార్ దివ్యాంగుల సంఘం సభ్యులు కుమార్ రమణ తదితరులు పాల్గొన్నారు.ం

## గంజాయిని తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

### 40 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న దువ్వాడ పోలీసులు

**గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త**



దువ్వాడ పోలీసు స్టేషన్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో మరో గంజాయి కేసు నమోదైంది. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపిన పోలీసులు అన్ని చోట్లా నిఘా పెంచారు. ఈ క్రమంలో మంగళపాలెం సమీపంలో ముగ్గురు వ్యక్తులు గంజాయితో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు దువ్వాడ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించి వివరాలను సౌత్ డివిజన్ ఏసీపీ టి.త్రినాథ్ మీడియాకు వెల్లడించారు. నర్సీపట్నంకి చెందిన పూడి శ్రీనివాస్,గుమ్మడి ఉపేంద్ర,కశింకోటకు చెందిన సరిపల్లి రామకృష్ణ ఈ ముగ్గురు గంజాయి ప్యాకెట్లతో బైక్ పై వెళ్తుండగా పట్టుకున్నట్టు తెలిపారు. 40 కిలోల బరువున్న 20 ప్యాకెట్లను,పల్సర్ బైక్,రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సౌత్ సబ్ డివిజన్ పరిధిలో నిఘాను పెంచామని చెప్పారు. గంజాయికి సంబంధించి ఎటువంటి సమాచారమైన పోలీసులకు తెలియపరిచితే వారికి బహుమతులు ఇస్తామని,సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సమావేశంలో సీఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొలకెత్తుతున్న ధాన్యం...

# అన్నదాతల్లో దైన్యం..!





**ఆనందపురం, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

తుఫాను ప్రభావంతో ఐదు రోజులగా కురిసిన వర్షాలకు చేతికి వచ్చిన వరి పంట నాశనమై అన్నదాత కుదేలయ్యాడు. ఆఖరి దశలో ఉన్న వరి పంటను రక్షించుకోవడానికి అన్నదాతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నూర్పులు చేసిన ధాన్యాన్ని కల్లాల్లో కుప్పలుగా పోసి తార్పాన్లు కప్పి రక్షించుకోవడానికి రైతన్నలు చేయని ప్రయత్నం లేదు. భారీగా కురిసిన వర్షాలు వలన కుప్పల చుట్టూ నీరు చేరడంతో ధాన్యం తడిచి మొలకెత్తుతున్నాయి. అలాగే కోయకుండా పొలాల్లోనే ఉన్న వరి పంట చాలావరకు నేల బారింది. దీంతో వర్షం నీటి నుంచి వరి పంటను రక్షించడానికి మడులలో నీటిని తొలగించడానికి అష్ట కష్టాలు పడ్డారు. కానీ ఫలితం మాత్రం దక్కలేదు. ఐదు రోజులుగా కురిసిన వర్షం వలన వరి పంట పూర్తిగా నాని పంట కోయకుండానే గింజలు మొల కెత్తుతున్నాయి. దీంతో రైతులు ఎటూ పాలు పోని స్థితిలో ఉన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన వరి పంట కళ్ళముందే నాశనం కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన గురవుతున్నారు. మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



**వ్యవసాయాధికారులు పొలాలు సందర్శన**

ఆనందపురం మండలంలోని బోని, గొట్టిపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటను మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్న ప్రభ మంగళవారం పరిశీలించారు. మండలంలో మొత్తం సుమారు 52 ఎకరాల వరకు వరి పంట నేల బారినట్టు గుర్తించామన్నారు. పొలాల్లో ఆరబెట్టి ఉన్న పంట తడిస్తే పనల మీదే వరి కంకులు మొలకెత్తే ప్రమాదం ఉందన్నారు. ధాన్యం మొలకెత్త కుండా 20 గ్రాముల ఉప్పు ద్రావణాన్ని ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని చెప్పారు. అలాగే పొలాల్లో పడిపోయిన వారి చేనును పాయలగా తీసి పక్క పక్కన ఉన్న దుబ్బులను కలిపి కట్టలుగా కట్టి నిలబెట్టాలని రైతులకు సూచించారు.



### నాణ్యమైన సంపూర్ణంగా విద్యుత్తు సరఫరాకు మెగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం సందర్శించిన ఉన్నత విద్యుత్ అధికారులు



**అగనంపూడి, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

అగనంపూడి జె.ఎన్.ఎన్.యు.ర్ కాలనీలు దువ్వాడ వెదుళ్ల నరవ పరిసర ప్రాంతాలు శరవేగముతో అభివృద్ధి చెందటం వల్ల సర్వీసులు విపరీతంగా పెరిగే లో వోల్టేజ్ తో విద్యుత్తు వినియోగదారులు ఇబ్బంది గురవుతున్నారని. జీవీఎంసీ 88 వ వార్డు దరి అగనంపూడి ఈ మర్రిపాలెం సబ్బవరం లో ఉన్న కొన్ని గ్రామాలకు వాంబే ఇళ్లకు దగ్గర్లో ఉన్న ట్రైన్స్ సెంటర్లో 220/132 కె.వి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని దానికి ప్రభుత్వం స్థలము సందర్శించడానికి అనకాపల్లి జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ జి ప్రసాద్ ఏపీ ట్రాన్స్కో డి ఈ ఈ రాజేష్ వచ్చారు స్థలమంతా చూసి జి ప్రసాద్ మాట్లాడుతూ టిడ్కో ఇల్లు ప్రాంతంలో రెండు సబ్ స్టేషన్లు ఆగనంపూడి పునవాసకాలనీలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేశామని వీటికి విద్యుత్ సరఫరా చేయడానికి సుమారు 10 ఎకరాల స్థలములో 220/132 కె.వి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి చూస్తున్నామని అన్నారు. ట్రాన్స్కో డి ఈ ఈ బి రాజేష్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన స్థలం వివరాలు మాకు అందజేసినట్లు అయితే దానిపై మేము ఎస్టిమేషన్ చేసి బోర్డులో పెడతామని అన్నారు. కసింకోట డివిజన్ ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ ఎస్ రామకృష్ణ డిఈఈ బి కనకారావు ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చంద రమేష్ అగనంపూడి సెక్షన్ కార్యాలయం ఏఈ జయ లక్ష్మణరావు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ తమరాని శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు

## ఉక్కు నిర్వాసితుల పోరాట యోధుడు స్వర్గీయ భూలోక రెడ్డి సేవలు మరువలేనివి

### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణంలో భూములను అందించిన నిర్వాసితులకు అండగా నిలిచిన ఉక్కు నిర్వాసితుల పోరాట యోధుడు పులి భూలోకరెడ్డి సేవలు మరువలేనివని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 75వ వార్డు పెదగంట్యాడ కూడలిలో విశాఖ ఉక్కు నిర్వాసితులు నాయకుడు స్వర్గీయ పులి భూలోక రెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, రమణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన పేరు పులి భూలోక రెడ్డి అని అన్నారు, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్క ఉద్యోగి అవలంబించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్లు, ఉక్కు నిర్వాసితులు అభిమానులు పాల్గొన్నారు.

### గాజువాక మండలంలో

# ప్రభుత్వ భూములకు పూర్తి రక్షణ

**కబ్జాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు - గాజువాక మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి**

**గాజువాక, డిసెంబర్, 03, ప్రభాతవార్త**

గాజువాక మండలం పరిధిలోని ప్రభుత్వ ఆస్తులకు,భూములకు పూర్తి రక్షణ కల్పిస్తున్నామని కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని గాజువాక మండలం తహసీల్దార్ తోట శ్రీవల్లి పేర్కొన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో వార్త ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ గాజువాక మండలంలో ప్రభుత్వ భూములుతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం,ఎ పి ఐ ఐ సీ చెందిన కొన్ని వందల ఎకరాలు కోట్ల విలువైన భూములు ఉన్నాయని అయితే వీటికి తగిన రక్షణ లేకపోవడం తో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. రికార్డ్స్ తారుమారు,ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూములను నొక్కేస్తున్నారనే ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని అన్నారు. కొండ,వాగు,గెడ్డ,పోరంబోకు తదితర భూముల పై కబ్జాదారులు కన్నేస్తున్నారని అన్నారు. సర్వే నెం 307 308,32,124,34, ఇలా ప్రభుత్వానికి చెందిన లలో ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. గ్యాప్ ఏరియాలో మరీ సమస్య ఎక్కువ ఉందని అన్నారు. ఇటీవల గాజువాక,సబ్బవరం మండలాలలో దువ్వాడ ఎదుర్ల నరవ,గాజువాక మద్య ఉన్న గ్యాప్ ఏరియాలో కబ్జాలు పెరుగుపోతున్నట్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదులు అందుతున్నాయని



అన్నారు. వీటి మీద పై అధికారుల ఆదేశాల మేరకు అధికారుల సమన్వయం తో సమగ్ర దర్యాప్తు చేపట్టామని అన్నారు. కోట్ల విలువైన భూములను చట్టంలోని లొసుగులతో కబ్జాలకు పాల్పడితే చూసి ఊరుకునేది లేదని హెచ్చరించారు. వారిపై,వారి వెనుక ఉన్నవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. బాధితులకు న్యాయం చేయడం ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ఇప్పటికే గాజువాక మండలంలోని కుర్మన్నపాలెం, చిన గంట్యాడ, యారాడ,షీలానగర్,తుంగ్లాం, జగ్గరాజు పేట,దువ్వాడ,జగ్గరాజు పేట,పకీర్ తకీయ, కణితి,వడ్లపూడి,అగనంపూడి, శనివాడ తదితర ప్రాంతాలలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని రక్షించామని,ఆ భూములలో హెచ్చరిక బోర్డు లను వేశామని అన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కానివ్వమని కబ్జాకోరులపై పై ల్యాండ్ గ్రాబింగింగ్ కేసులు పెడతామని అన్నారు. అక్రమణలకు పాల్పడినవారు స్వచ్చందంగా ప్రభుత్వానికి అప్పజెప్పాలని లేని యెడల ప్రభుత్వం తీసుకునే చట్టపరమైన చర్యలకు సిద్దంగా ఉండాలని హెచ్చరించారు. పై అధికారుల సూచన మేరకు అంగుళం భూమి కూడా అన్యాక్రాంతం కానివ్వమని ప్రభుత్వ భూముల రక్షణకు సిబ్బంది సహకారంతో అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎవరైనా పాల్పడినట్లు గమనిస్తే తమ దృష్టి కు తీసుకురావాలని తక్షణమే వాటిపై దృష్టి పెడతామని,సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.




## కాలానుగుణంగా జర్నలిస్టులు తమ పనితీరును మరుగుపరుచుకోవాలి..



ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పట్టణములోని మామిడి తోటలోని మంగళవారం జర్నలిస్టుల వనభోజనాలను ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన ఇద్దరు విలేకరులు ప్రసాద్, ధీరజ్, మండలంలో గల పత్రికా విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు వనభోజనాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులు వనభోజనంలో భాగంగా ఉదయం నుండి ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూ సెక్రెటరీ కోరాడ చంద్రరావు, ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు స్వామి, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సెక్రెటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రరావు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ కాలానుగుణంగాజర్నలిస్టులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, వార్తలు సమయస్ఫూర్తిగా వ్రాయాలని, పేరు వస్తాది కదా అని ఇష్టం వచ్చినట్లు వార్తలు రాయరాదని అలా రాసిన ఏదైనా ఇబ్బంది కలిగిన సంస్థలు ముందుకు రావాలని సంఘాల ద్వారానే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఏపీయూడబ్ల్యూ సంఘానికి అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గోవింద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలిశెట్టి శ్రీమాన్, ఎలమంచిలి ప్రెస్ క్లబ్ సెక్రటరీ గంగాధర్, సీనియర్ జర్నలిస్టులు చిట్టిబాబు, సుబ్బరాజు, సత్యనారాయణ, ఏబిఎల్ రాజు, శివ,సంతోష్, జర్నలిస్టులు శివ, ఈ శ్రీనివాసరావు, ఆదిరెడ్డి, లోకేష్, శర్మ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




నక్కపల్లి,డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని గొడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఘనంగా దివ్యాంగు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.అప్పారావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని దివ్యాంగుల్లో ఉన్న వైకల్యాలు గుర్తించి వారికి సహిత విద్య బోధన ద్వారా విద్యను అందించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి చేరు కుంటారని వారన్నారు. ఎంతోమంది దివ్యాంగ వ్యక్తులు ఉన్నత స్థాయిలో ఎదిగిన వ్యక్తుల జీవితాల కోసం వివరించారు. గత రెండు రోజులుగా పాఠశాలలో నిర్వహించే ఆటల పోటీల్లో గెలుపొందిన ప్రతి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థికి ఎంఈఓలు నరేష్, నూకరాజులు చేతుల మీదుగా బహుమతులతో పాటు స్వెటర్స్ అందజేశారు. ముందుగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. వైకల్యంతో ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు మనం కూడా చేయూతనిద్దాం వారిని గౌరవిద్దాం అభినందిద్దాం అని పాఠశాల ప్రత్యేక బోధన ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ విద్యార్థులకు తెలియపరిచారు. దివ్యాంగ విద్యార్థులకు స్వెటర్స్ దాత అయినటువంటి విజయ్ కుమార్ అందజేశారు.

## అడ్డూరు నాయుడు బాబు సేవలు ప్రశంసనీయం: స్పీకర్ అయ్యన్న

చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



స్వర్గీయ నాగిరెడ్డి వెంకటరమణ (అడ్డూరు నాయుడు బాబు) అందించిన సేవలు ప్రశంసనీయమని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. నాయు డుబాబు నాల్గవ వర్ధంతి సందర్భంగా మంగళవారం అడ్డూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని ఆయన కుటుంబ సభ్యులు అభిమానులతో కలిసి నాయుడుబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్పీకర్ అయ్యన్న చేతులు మీదగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్పీకర్ అయ్యన్న అడ్డూరి నాయుడు బాబు సేవలు ఎనలేనివని కొనియాడారు. మండల అధ్యక్షుడి స్థాయి నుండి ప్రజానాయకుడిగా ఎన్నో పదవులు అందిపుచ్చుకుని ప్రజలకు నిస్వార్థ సేవలందించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి కుమార్, స్థానిక నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలింపు.. ఇరువురు అరెస్టు..



నక్కపల్లి,డిసెంబర్ 3, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా పక్క మార్గంలో గంజాయిని తరలించాలని ప్రయత్నిస్తున్న ఇరువురు వ్యక్తులు నక్కపల్లి పోలీసు వలలో చిక్కారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీకి తోపాటు కట్టుబండ గ్రామాలకు చెందిన తంబిలి ఆమోజు, కంఠం నర్సింగ్ లు మంగళవారం ఉదయం 20 కేజీలు గంజాయి మూటతో మండలంలోని వేదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై వెళుతుండగా సిఐ కె. కుమారస్వామికి వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు ఇతర సిబ్బంది పట్టుకున్నారు. పట్టుబడిన ఇరువురిని విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ కుమారస్వామి తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

గొలుగొండ,డిసెంబర్ 3, ప్రభాతవార్త



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా లోకల గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్లను మండల భవిత కేంద్రం వద్ద దివ్యాంగ విద్యార్థులకు మండల బిజెపి అధ్యక్షుడు చందక గౌరినాయుడు పంపిణీ చేశారు. ఎల్.పురం, గొలుగొండ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఈఓలు సత్యనారాయణ, మూర్తి, హెచ్ఎం నాగభూషణం విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. గౌరి నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎర్రం నాయుడు, కో కన్వీనర్ వెలగ జగన్నాథం, మండల ప్రధాన కార్యదర్శి రమణ యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చిక్కిరెడ్డి రామరాజు, నాతవరం మండల బిజెపి అధ్యక్షుడు చుక్కల రాంబాబు, మండల ఎంఈఓ1 ఒ.సత్యనారాయణ, ఎంఈఓ2 ఏవీఎస్ మూర్తి, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం..

ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం భవిత పాఠశాలలో మంగళవారం దివ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి స్వాతి భవాని పాల్గొన్నారు. భవిత స్కూల్లో పిల్లలతో ముచ్చటించి వారి సమస్యలు వారి ఆరోగ్య క్షేమములను సమాచారం అడిగి తెలుసుకున్నారు. వికలాంగులకు పిల్లలకు బహుమతులు, పండ్లు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ద్వారపురెడ్డి వెంకటరావు, లాయర్ బి.హరికిశోర్ రావు, ఎంఈఓ మీనాక్షి కుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, అనూరాధ, మూర్తి, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అభివృద్ధి చెందుతున్న నక్కపల్లి పట్టణానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అందుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని నక్కపల్లి వార్డు సభ్యులు కోరారు. వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, గొడుగుల బంగార్రాజు, కొల్లాటి దుర్గా ప్రసాద్, మాజీ సర్పంచ్ భర్త ఎల్లేటి సత్య నారాయణ, ముద్దా శ్రీనివాసరావు సంయుక్తంగా మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వల్ల చీకటిగా ఉంటుందని, దానివల్ల తరచూ ప్రమాదాలు ఏర్పడు తున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సెంట్రల్ లైటింగ్ విషయమై గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ దానిపై దృష్టి సారించలేదని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నక్కపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రమాదాలను నివారించాలని, దాంతోపాటు గ్రామాన్ని ఆనుకొని ఉన్న శివారు గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగించే విధంగా జాతీయ రహదారి నుంచి వచ్చే ఆ జంక్షన్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆ శివారు గ్రామాలకు వెళ్లే రహదారులు ప్రజల దాటాలంటే వాహనాలు వేగానికి భయాందోళనకు గురవుతున్నారని, దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## చలో అమరావతిని జయప్రదం చేయండి..



నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ. క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా మాల మహానాడు, దళిత బహుజన పార్టీ (డి.బి.పి) ఆధ్వర్యంలో ఛలో అమరావతి పోరాట కార్యక్రమం నిర్వహించనున్నామని, ఆ కార్యక్రమంను విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్, మాలమహా నాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డా.వి.ఎల్.రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీలా గోపి, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ ఇల్లు సంయుక్తంగా పిలుపునిచ్చారు. మంగళవారం పాయకరావుపేటలో విలేకరులతో మాట్లాడుతూ వర్గీకరణ జరిగితే ఏపీలో మెజార్టీ మాలలు భవిష్యత్తు నాశనం అవుతుందని, క్రిమిలేయర్ వలన మొత్తం ఎస్సీ. ఎస్టీ. బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ మీద సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని, దీనివెనక ప్రధాని నరేంద్ర మోడీ ఎన్‌డిఏ పాలకుల హస్తం ఉందని ఆరోపించారు. ఈ తీర్పు పైన దేశ వ్యాప్తంగా దళిత జాతి ఆందోళన చేస్తున్నందున భారత పార్లమెంట్‌లో చర్చ జరగాలని, బీజేపీ కేంద్ర సర్కార్ ను డిమాండ్ చేసారు. దళితులను రాజకీయంగా అణిచి వేయడానికి ఎన్డీఏ, రాష్ట్ర సర్కార్, దోపిడీ కుల మనువాద పార్టీలు సామాజిక రాజకీయ కుట్రలు చేసారని ఆరోపణలు చేసారు. వర్గీకరణ క్రిమిలేయర్ అమలు కోసం విశ్రాంతి ఐఏఎస్ రంజన్ అధికారితో నియమించిన ఏక సభ్య కమిషన్‌ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేసారు. వర్గీకరణను అడ్డుకోకపోతే మాలలతో పాటు దళిత జాతికి బానిసత్వం తప్పదని నాయకులు పిలుపు ఇచ్చారు.

## అల్లూరి సీతారామరాజు వర్తక సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

గొలుగొండ,డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఏఎల్ పురం అల్లూరి సీతారామరాజు వర్తక సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన గాదిగుమ్మి జలపాతం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కృష్ణదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు,వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కరపత్రాలతో సైబర్ నేరాలపై అవగాహనకల్పించారు. అనంతరం కరపత్రాలను వర్తక సంఘం నాయకులకు అందించి షాపుల వద్ద అతికించాలని కోరారు. దొంగతనాలు జరగకుండా షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వనభోజనాలు కావించారు. సంఘం అధ్యక్షుడు లాలం నానిబాబు, జోగునాథం, చక్రీ, జోగుబాబు, వూడా రామచంద్ర రావు, బ్రహ్మాజీ, విరామ హెచ్ఎం చింతల అచ్చిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు సమర్థవంతంగా పనిచేయాలి..

గొలుగొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గ్రామాల్లో ఆరోగ్య సేవలపై ఆశా వర్కర్లు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు కలుస్తూ సూచనలు సలహాలు జాగ్రత్తలు వివరించాలని అన్నారు. హెచ్ఓ ప్రసాద్ ఆశా వర్కర్లకు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. జ్వరాల నమోదు, గర్భిణీలు బాలింతల వివరాలు, వాక్సునైజేషన్ క్రమంత తప్పకుండా ఇప్పించడం చేయాలన్నారు. డాక్టర్ కీర్తి, స్టాఫ్ నర్స్ అరుణకుమారి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## జన్మభూమి, రత్నాచల్ రైళ్లకు నర్సీపట్నం రోడ్డులో హాల్ట్ ఇవ్వాలి..

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



విజయవాడ హైదరాబాద్‌కు ఉదయకాల సమయంలో ఇటు విశాఖ నుంచి అటు నుంచి రాకపోకల కొనసాగించే జన్మభూమి రత్నాచల్ రైళ్లకు నర్సీపట్నం రోడ్‌లో హాల్ట్ కల్పించాలని బీసీ సంఘం జిల్లా నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు ఎల్లేటి సత్యనారాయణ కోరారు. నక్కపల్లి, అడ్డు రోడ్డు ప్రాంతాలు రానున్న కాలంలో అభివృద్ధి చెందబోతున్నాయని, ఇప్పటికే నక్కపల్లి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ వస్తుందని, అటువంటి ఈ ప్రాంతంలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ నర్సీపట్నం రోడ్డు అని, ఆ రోడ్డులో హాల్ట్ కల్పిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు భవిష్యత్తులో ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందని పరిశ్రమలు రాబోతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ రైల్వే శాఖ బోర్డు చైర్మన్ కనుక ఈ ప్రాంత ప్రజలకు ఆ మేలు చేసి పెట్టాలని కోరారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈ రైలు హాల్ట్ విషయమై దృష్టి సారించాలని కోరారు. ఈ రైళ్లకు అటువంటి అవకాశం కల్పిస్తే అటు అమరావతి ప్రాంతానికి వెళ్లే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశం పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు అటు నర్సీపట్నం నియోజకవర్గం ప్రజలకు కల్పించాలని కోరారు.

## మత్తు వదిలించేందుకే ఈగిల్

అనకాపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్ర మాఫియా కింగ్ పోబ్లా ఎస్కోబార్ జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్వాహకంతో, రాష్ట్రానికి పట్టిన మత్తును వదిలించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈగిల్ ను రంగంలోకి దించిందని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం మీడియా కో ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. మంగళవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, రవాణా నియంత్రణ, నేరాలు దర్యాప్తుకు, విచారణ కోసం ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫర్మెంట్( ఈగల్) ను ప్రభుత్వం జీవో నెంబర్ 145 తీసుకువచ్చి కథనరంగంలోకి దిగిందని అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి ఏర్పాటు చేసిన ఈగల్ విధివిధానాలు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, గంజాయి, డ్రగ్స్, సాగు ఉత్పత్తి, రవాణా,స్మగ్లింగ్, విక్రయం, కొనుగోలు, నిల్వ, వినియోగం సహా సమూల నిర్మూలనలనే లక్ష్యంగా ఈగల్ పనిచేయడానికి సిద్ధమైందని, స్మగ్లర్లు గుండెల్లో కూటమి ప్రభుత్వం రైల్లు పరిగెత్తిస్తుందని అన్నారు. అమరావతి రాష్ట్రస్థాయిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్, జిల్లాకు విభాగం, రాష్ట్ర వ్యాప్తంగా ఐదుచోట్ల ప్రత్యేక కోర్టులు ఉంటాయని అన్నారు. జగన్ రెడ్డి తన ఐదు సంవత్సరాలు పరిపాలన కాలంలో గంజాయి ఉత్పత్తి చేసే రాష్ట్రంగా దేశంలోనే గుర్తింపు పొందే విధంగా గంజాయి క్యాపిటల్‌గా రాష్ట్రానికి చెడ్డ పేరు తీసుకువచ్చారని, విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసే విధంగా గంజాయికి డ్రగ్స్‌కి బానిసలుగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి పట్టుబడిన ఆంధ్రప్రదేశ్ మూలాలు కనబడ్డాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం గంజాయిని అరికట్టడానికి ఈగల్ తీసుకువచ్చి మన్యంలో ప్రతి గిరిజనులను కలుసుకొని, గంజాయి సాగు వల్ల సమాజానికి జరిగే నష్టాన్ని వారికి వివరించి, ప్రత్యామ్నాయంగా వ్యవసాయం చేసుకోవడానికి ఆదాయం వచ్చే పంటలను రైతులకు వివరించే విధంగా ఈగల్ బృందం కృషి చేస్తుందని అన్నారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని, గిరిజన ప్రజలు విద్యార్థులు యువకులు గంజాయి ఉత్పత్తి చేసే వారిపై ఒక కంట కనిపెట్టి దీన్ని అరికట్టడానికి మీ వంతు సహకారం అందించవలసిందిగా కోరారు. శ్రీ భోగ లింగేశ్వర ఆలయం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైను నిర్మాణం పనులు వేగవంతం...



ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణ పరిధిలో ఎర్రవరం సంపు వద్ద తాగునీటి పైపులైన్ మరమ్మతులు చురుగ్గా సాగుతున్నాయి. పైపులు దెబ్బ తినడంతో తాగునీరు సరఫరా సరిగా జరగడం లేదు. పాత పైపులైన్ తొలగించి కొత్త పైపులను అమరస్తునట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, వాటర్ వర్క్స్ ఏఈ గణపతి సుబ్బారావు తెలిపారు. త్రాగు నీది సరఫరాకు అంతరాయం కలవకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆర్టిసి బస్సు నుండి జారిపడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి



కశింకోట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సు నుండి మాకవరపాలెం చెందిన ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యార్థి మృతిచెందిన ఘటన కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో తాళ్లపాలెం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యలమంచలి మండలం సైకిల్ పాలెం గ్రామానికి చెందిన ఏ.మణికంఠ(18), మాకవరపాలెంలో ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం కాలేజీ అయిన తర్వాత మాకవరపాలెం నుండి తాళ్ల పాలానికి బస్సులో వచ్చి అక్కడ నుండి ఎలమంచిలి వైపు వెళ్తున్న పల్లె వెలుగు బస్సులో విద్యార్థి ఎక్కడ%శీ% జరిగింది. బస్సు రద్దీగా ఉండడం వేగం పెంచడంతో కొద్దిగా దూరంలోనే మెట్లపై ఉన్న విద్యార్థి మణికంఠ జారిపడి బస్సు వెనుక భాగంలో ఉన్న టైరులో చిక్కుకుని నుజ్జు నుజ్జు అయ్యాడు. విద్యార్థి మృతదేహాన్ని కసింకోట పోలీసులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు వివరాలు మృతుల వివరాలు తెలియవలసి ఉంది.ఈ మేరకు సీఐ అల్లు స్వామి నాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వరి కంకులు మొలకెత్తకుండా ఉప్పు ద్రావణం పిచికారి చేయాలి



కసింకోట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు వరి పనులు పడిపోయి వరి కంకులు మొలకెత్తి అవకాశం ఉన్నందున ఉప్పు ద్రావణం పడిపోయిన వరి పనలపై పిచికారి చేయాలని కసింకోట వ్యవసాయ అధికారిని స్వప్న రైతులకు సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని నరసాపురం, పల్లపు సోమవారం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని స్వప్న మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ కారణంగా కురిసిన వర్షం వలన వరి పంట కోసేసి, పనల మీద పొలాలలో ఆరబెట్టి ఉన్న పంట తడిసినందున పనల మీదే వరి కంకులు మొలకెత్తే ప్రమాదం ఉన్నందున ధాన్యం మొలకెత్త కుండా 2 శాతం ఉప్పు ద్రావణం పనలు తడిచేటట్టు పిచికారీ చేయాలని, ఒక లీటర్ నీటిలో 20 గ్రాములు కళ్ళు ఉప్పు (గడ్డ ఉప్పు)ను, ఒక ట్యాంక్ నీటిలో సుమారు 250 గ్రాములు ఉప్పు కలిపి పిచికారి చేయాలన్నారు. కొన్ని పొలాల్లో చేలు పడిపోయిన సందర్భాలలో, వెంటనే పాయలు తీసి ప్రక్క ప్రక్క ఉన్న దబ్బులను కలిపి కట్టలుగా కట్టి నిలబెట్టమని సూచించారు. అలానే రైతు సేవా కేంద్రాలలో మినుములు మరియు పెసలు విత్తనాలు అందుబాటులో వున్నాయని మినుములు 4కేజీలు రూ.392, పెసలు 4 కిలోలు రూ.364కే లభిస్తాయని చెప్పారు. రబీలో పంట పొలాలకి పంటల భీమా రైతులందరు చేసుకోవాలనీ, వరి, మినుములు, పెసలు పంటలకు పంటల బీమా వర్తిస్తుందని అన్నారు. మినుములు, పెసలుకు అయితే ప్రీమియం ఎకరానికికు రూ.300 వరి పంటకు అయితే ఎకరానికి రూ.630 ప్రీమియం చెలించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.స్వప్న తెలిపారు. మినుములు, పెసలు పంటలకు బీమా ప్రీమియం చెలించటానికి డిసెంబర్ 15 నుండి పంట బీమా ప్రీమియం చెలించటానికి డిసెంబర్ 31 వరకు చివరి పంట బీమా ప్రీమియం చెలించటానికి సమయం ఉందన్నారు. పంట ప్రీమియం చేసుకోవడానికి రైతు ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్, రైతు సేవా కేంద్రంలో ఇచ్చె క్రాప్ సోను జిరాక్స్, బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్,రైతు మొబైల్ నంబర్ పట్టుకొని దగ్గరలో ఉన్న సిఎస్‌సి సెంటర్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

## యానాద్రి కాలువ పూడికతీత పనులు నామ మాత్రమే..

ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న యానాద్రి కాలువ మీద ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించి పూడికతీత పనులను చేపట్టారు. కానీ తిరిగి కాలువ వ్యర్థాలతో తుప్పులతో నిండిపోతుంది. అధికారులు క్రమం తప్పకుండా యానాద్రి కాలువ మీద పూర్తి స్థాయి దుష్టితి సారిస్తే ఇలాంటి పరిస్థితి రాదని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే వచ్చినప్పుడే అధికారులు కూడా హడావుడి చేస్తున్నారు తప్ప కనీసం నెలలో రెండుసార్లు అయినా కాలువ తుప్పులను తొలగించి వ్యర్థాలను తొలగించాలని ఉద్దేశం కూడా లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి యానాద్రి కాలువ పేరుకుపోయిన తుప్పలను చెత్తను తొలగించాలని కోరుకుంటున్నారు. శీతాకాలం మొదలవడంతో వర్షాలు కూడా పడటంతో కాలవలు దుర్వాసన ఎక్కువగా ఉన్నదని కనీసం బ్లీచింగ్ కూడా చల్లటం లేదని. కాలువ స్ప్రేయింగ్ కూడా చేయటం లేదని పట్టణములో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాలువలపై స్ప్రేయింగ్, బ్లీచింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం వేడుకలు

చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



చోడవరంలో గల భవితా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. మండల విద్యాశాఖ అధికారి కె. సింహాచలం పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు విద్యా సంబంధిత పథకాలను, సౌకర్యాలను మరియు ప్రభుత్వం కల్పించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.వి.రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని దివ్యాంగ విద్యార్థులు ఇంటికే పరిమితం కాకుండా సహిత విద్యలో పాల్గొంటే విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని సూచించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.లక్ష్మీ దివ్యాంగ విద్యార్థులు దేవునితో సమానమని వారికి చేసిన సేవ భగవంతునికి మించిన సేవ వంటిదని తెలిపారు. ప్రత్యేక ఉపాధ్యాయులు వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు కల్పించే ఉపకార వేతనంల గురించి, ఇతర అలవెన్సుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు కె.సత్యనారాయణ, పి.రమేష్ పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపండి..

చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



చోడవరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చోడవరం వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సెరగడం నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుగ్గిరాల రవికుమార్, ఎంపిడిఓ ఆంజనేయులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఈవోపీఆర్ ఆర్డి మహేష్, లైన్స్ క్లబ్ కార్య దర్శి ఆడమ్స్ ఫాల్గున్,రమేష్, ఘని రెడ్డి, నరసయ్యపేట సర్పంచ్, అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెల్లయ్య, వివిధ గ్రామాల పంచాయితీల నుండి దివ్యాంగులు పాల్గొనగా వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం మండల అభివృద్ధి అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్రంలో ధీవ్యాంగుల వయోవృద్ధులు కార్యాలయంలో పూర్తి స్థాయి అధికారులు ను నియమించాలనీ,పనికి ఉపాధి హామీ పథకంలో ధివ్యాంగుల బృందాలకు పని కల్పించాలనీ,ప్రత్యేక పరికరాలు సమకూర్చాలనీ, చట్టం అమలుకు పటిష్ఠమైన కమిటీని వేసి మానిటరింగ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని కోరారు. అలాగే చెవిటి, మూగ దివ్యాంగుల విషయంలో వారి భావాలు తెలియజెప్పే ఇంట్రప్రిటేటర్‌ను అందుబాటులో సమకూర్చుకోవాలనీ, రూ.15వేల అర్హత పెన్షన్ పథకంలో మానసిక వికలాంగులకు అర్హత కల్పించాలనీ, బస్‌పాస్‌ల విషయంలో మెట్రో బస్ లకు అర్హత కల్పించాలనీ, బోగస్ సర్టిఫికెట్ లను ఎరివేసి అర్హత కల్గిన అందరి దివ్యాంగులకు పథకాలు అందేటట్టు చేయాలనీ కోరారు. మరుగుదొడ్లు నిర్మాణంలో వికలాంగులకు అనుకూల నిర్మాణం చేయాలనీ, స్థలాన్ని కేటాయించి సొంత భవనాన్ని నిర్మించాలనీ ప్రతి దివ్యాంగులు ఆధార్ అవ్వాలనీడిమాండ్ చేశారు. అనేకమంది దివ్యాంగులు వారి సమస్యలను తెలియజేసి పరిష్కారం చేసుకున్నారు. బస్, రైలు పాస్‌లను ఆర్టీసీ నుండి వచ్చిన శ్రీనివాస్ 41 మందికి అందించారు..2007 సంవత్సరంలో స్థాపించిన దివ్యాంగుల సంఘం చాలా బలోపేతం ముందుకు నడిపిస్తున్న లీడర్స్‌కి, సభ్యులకు దివ్యాంగుల సంఘం వ్యవస్థకులు ఆర్క్ ప్రసాద్ సంఘ సభ్యులను అడ్రెస్స్ చేసి అభినందించి దివ్యాంగుల ఐకమత్యం వర్ధిల్లాలి. .పోరాడుదాం పోరాడుదాం దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుదాం..అనే నినాదాలు చేసారు.అన్నివిదాలా సహకరిస్తున్న చోడవరం ఎంఎల్ఏ కె యస్ ఎన్ ఎస్ రాజుకి, ఎంపీపీ కాసులమ్మకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. సమావేశంలో సూర్య నారాయణ, అనంత్, కుమారి, మంగ, రామకృష్ణ,మాలు నాయుడు, సురేష్ వంటి దివ్యాంగ్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారులపై పని ఒత్తిడి తగ్గించాలి...

ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:



పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ మండలానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారులు తాసిల్దార్ కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రెండు పూటలా బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంతో వారు ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. సమావేశాలు జూన్ మీటింగుల ద్వారా నిర్వహించాలని సర్టిఫికెట్లు ఆన్లైన్లో సమర్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మారేశ్వరరావు, గ్రామ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు జె.కె.సి.టి రూ.5.వేలు ఆర్థిక చేయూత




వి.ఆర్.పురం, డిశంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోగల కన్నాయిగూడెం గ్రామానికి చెందిన గుజ్జా బొజ్జి కుటుంబానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థిక చేయుతను అందించారు. నిరుపేద వాడైన బొజ్జి మంగళవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ చింతూరు ఆఫ్రిన్ ఆయుర్వేద వైద్యులు సయ్యద్. జమాల్ ఖాన్ తమ ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా, బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. మృతుని బంధువులు, గ్రామస్తులు జె.కె.సి.టి చైర్మన్ జామల్ ఖాన్ ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు చనిపోయి బాదల్లో ఉన్న పేద కుటుంబాలకు బాసటగా నిలిచి, తమ ట్రస్టు ద్వారా ఆర్థిక చేయుత అందిస్తున్న జమాల్ ఖాన్ సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో జె.కె.సి.టి సభ్యులు సయ్యద్ సర్ఫరాజ్, ముత్యాల శంకర్, టిడిపి నాయకులు కోట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

డుంబ్రిగుడరూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త



వ్యాధుల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండే విధంగా వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ఓ డా.జమాల్ బాషా అన్నారు. కిలోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారిగా నిర్వహించు ఆస కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలో సమాచారం అందించాలని రక్తహీనత లేకుండా అంగన్వాడీ కేంద్రాల్లో పంపించే విధంగా అవగాహన కల్పించాలి అన్నారు. గ్రామాల్లో శిశు మరణాలు లేకుండా వాటి నివారణకు ఇబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. గ్రామంలో మలేరియా టైఫాయిడ్ వ్యాధులు రాకుండా వాటి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు నారాజీబుల, కుమార్ రత్న, ఎంపీహెచ్ఓ ఎస్ జానకమ్మ, చిన్నయ్య పాడల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూటంగి జియుపి స్కూల్‌లో మరో ఉపాధ్యాయుడిని నియమించాలి..

డుంబ్రిగుడ రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త



తూ టంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరో ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలని ఆ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ రమేష్ కోరారు. ఈ మేరకు మండల విద్యశాఖ అధికారికి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం విద్య కమిటీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ తూటంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 115 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నరని అన్నారు. అయితే పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పేందుకు కనీసం 7 గురు మంది ఉపాధ్యాయులు అవసరమని ఇక్కడ ఉన్నది కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నరన్నారు. దీంతో విద్యార్థులకు విద్య బోధన చేసేందుకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్య బోధన చేసేందుకు మరో ఉపాధ్యాయుడిని నియమించాలని మండల విద్య శాఖ అధికారిని కోరారు. ఈ విషయంపై స్పందించిన మండల విద్య శాఖ అధికారి తూటంగి పాఠశాలలో మరో రెండు, మూడు రోజుల్లో ఉపాధ్యాయుని నియమిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. వినతి పత్రం సమర్పించిన వాటిలో విద్యకమిటి చైర్మన్‌తో పాటు బీజేపీ యువ మోర్చ నాయకులు వైఎస్ బోస్, గోమంగి కృష్ణారావు, విద్య కమిటీ సభ్యులు ప్రధాని ద్రోణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్3 ప్రభాతవార్త



డుంబ్రిగుడ మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఎంఓ, ఐఈ కోఆర్డినేటర్ కె.భాస్కర్‌రావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు వచ్చే రాయితీలను అవగాహన కల్పించి దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు పెన్నా, నోటు పుస్తకాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఎంఈఓ సుందర్ రావు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు చేపట్టాలి..



పాడేరు,డిసెంబర్3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరులో గల కిడారి క్యాం కార్యాలయంలో పలువురు జీసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిసి పలు సమస్యలపై వినతి అందజేశారు. చింతపల్లి మండలానికి చెందిన లలిత కుమారి నా భర్త ఈశ్వరరావు ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ మరణించడంతో నాకు కారుణ్య నియామకాలు ద్వారా అధికారులతో మాట్లాడి ఉద్యోగం ఇప్పించాలని శ్రావణ్ కోరారు. జీసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి కారుణ్య నియామకం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జీసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, భాకురు వెంకటరమణరాజు, తామర్ల సత్యనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకు రెవిన్యూ అధికారులే సంరక్షకులు...

పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త



ప్రభుత్వ భూములకు రెవెన్యూ అధికారులు సంరక్షకులని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వీఆర్ ఫక్షన్ హాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వపరమైన పౌర సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. పౌర సేవలు అందించడంలో జాప్యం జరగకూడదని ఆయన స్పష్టం చేసారు. ప్రజలకు కావలసిన కుల ధ్రువీకరణ పత్రాలు, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వేగంగా జారీ చేయాలని, అలాగే మ్యుటేషన్ ప్రక్రియ పక్కగా జరగాలని కలెక్టర్ సూచించారు. మ్యుటేషన్లలో అక్రమాలకు అవినీతికి పాల్పడితే ఉద్యోగాలు తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈనెల 5వ తేది నుండి జనవరి 8 వరకు జిల్లాలో రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సుల్లో సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో 60 శాతం సమస్యలు పంచాయతీ పరిష్కారం జరగాలని అన్నారు. రెవిన్యూ సదస్సులపై ముందుగా షెడ్యూల్ ప్రకటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. 15 రోజుల్లో భూ అక్రమాలపై సర్వే పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం జరిగితే సంబంధిత భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ప్రభుత్వ భూములపై ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశం చారు. పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, ఈవో పిఆర్డీలు ప్రభుత్వ భూముల ఆడిట్ చేయాలని స్పష్టం చేశారు. ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని అన్నారు. మండల స్థాయి సమస్యలు కలెక్టర్ వరకు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. డిసెంబర్ నెలలోగా ఈ ఆఫీస్ ప్రక్రియకు అవసరమైన పనులు పూర్తిచేసి వచ్చే జనవరి ఒకటో తేదీ నుండి తాహసిల్దార్ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ప్రక్రియ జరగాలన్నారు. తాహసీల్దార్ కార్యాలయం ఫైల్స్ అన్ని ఈ ఆఫీస్ నుండి పంపించాలని సూచించారు. రీసర్వే జరిగే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. రీసర్వే ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ మీకోసం (పి.జి.ఆర్.ఎస్) సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. సేవాపరమైన సమస్యలకు వితర్కాలు బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో భూ సమస్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. భూ వివాదాలు భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. వీఆర్వోలు, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చినపుడు రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో స్వీకరిస్తున్న ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ పద్మలత, పాడేరు డివిజన్లోని తాసిల్దార్లు, పీఏయం ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్.ఐలు, వి.ఆర్.వోలు సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త



పాడేరు డిఎస్పి కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన హోంగార్డు నారాయణ పార్థివదేహాన్ని వద్ద పాడేరు డిఎస్పి ప్రమోద్ నివాళులు అర్పించి హోంగార్డు కుటుంబాన్ని పరామర్శించిన సంతాప సానుభూతి తెలియజేసారు. మృతి చెందిన హోంగార్డు స్వగ్రామమైన కుజ్జెలి గ్రామానికి డిఎస్పి ప్రమోద్ వెళ్లి నారాయణ పార్థివదేహాన్ని పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరంకుడా హోంగార్డు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి డిఎస్పి ప్రమోద్ మానవత్వాన్ని చాటుకున్నారు.

## 'డోలీ'మోత... తీరని గిరిజన 'వ్యథ'..!



కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, అభివృద్ధి చేస్తున్నామని పాలకులు ప్రకటనలు గుప్పించినా ఏజెన్సీలోని కొన్ని మారుమూల గ్రామాల గిరిజనుల రాత మాత్రం మార్చలేకపోతున్నారు. కనీస రోడ్డు లేని గ్రామాల గిరిజనులకు అత్యవసరాలకు 'డోలీ'మోతే మార్గంగా కనిపిస్తోంది. ఈ సోమవారం మండలంలోని డౌన్ ఊరు పంచాయతీ, ముల్లు మెట్ట గ్రామ గిరిజనులు ఒక రోగిని ఆసుపత్రికి తరలించడానికి రోడ్డు లేక డోలిమోతతోనే తీసుకెళ్లిన విషయం మరవకముందే, మంగళవారం ఇదే పంచాయతీ, ఉసిరికపాడు గ్రామానికి చెందిన నిండు గర్భిణి వంతల లక్ష్మి ప్రసవ వేదనతో నరకయాతన పడుతుండగా ఆమె భర్త వంతల భాస్కరరావు, కుటుంబ సభ్యులు, ఆశావర్కర్ డోలీ మోతతోనే తీసుకువెళ్లారు. నిండు గర్భిణీ అయిన తన భార్యను భర్తే మోసుకెళ్ళడం చూపరులను కలచివేసింది. సుమారు 5 కి.మీ. దూరం వరకు తీసుకువెళ్లి గుమ్మడిమానుపాలెంలో అంబులెన్స్ పై డౌనూరు పీహెచ్సీకి తరలించారు. ఉసిరికపాడు గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకనే గ్రామస్తులకు డోలీమోత తప్పని తిప్పగా కనిపిస్తోంది. తమ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి గాను రూ.1కోటి 63లక్షలు మంజూరైనప్పటికీ, కాంట్రాక్టర్ పనులను మధ్యలో ఆపేయడంతో తాము మార్గానికి నోచుకోలేకపోతున్నామని, ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు సదుపాయం కలిగించి, తమకు డోలీ మోతల తిప్పల వెతల నుండి విముక్తి కలిగించాలని గ్రామ గిరిజనులు ప్రాధేయ పడుతున్నారు.

## రెండో రోజు చిరుత పాదముద్రలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త



గొబ్బిలమడుగు అటవీ మార్గంలో రెండో రోజు చిరుత సంచార పాదముద్రలు కనిపించాయి. చిరుతపులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజవొమ్మంగి అటవీసంరక్షణాధికారి జి.ఉషారాణి ప్రజలకు తెలియజేస్తున్నారు. మంగళవారం కూడా అటవీమార్గం, కొండవాగు ప్రాంతాల్లో పాదముద్రలను ఉషారాణి, అటవీ సిబ్బంది పరిశీలించారు. పాద ముద్రలు మధ్య దూరం, పాదముద్రలు లోపల విస్తీర్ణంను చూసి కొలతలను వేశారు. కొండప్రాంతంలో బాట ప్రక్కనే చిరుతపులిని చూసిన గొబ్బిలమడుగు గ్రామస్తుడు బూసరి వెంకటరమణను రేంజర్ ఉషారాణి అడగడం జరిగింది. అటవీప్రాంతంలో ఫోటోలు ద్వారా సేకరించిన పాదముద్రలు వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు పంపుతున్నట్లు ఉషారాణి వెల్లడించారు. ఉషారాణి, సర్పంచ్ సవిరాల చంద్రుడు, రెడ్డి రమణ, పడాల కాటంరెడ్డి, ముర్ల వీరబాబు, పడాల మహేశ్వరరెడ్డి, వెలిశెట్టి భద్రం, సెక్షన్ ఆఫీసర్స్ యం.సుబ్బయ్యమ్మ, అర్జునుడు, బీట్ ఆఫీసర్స్ నరేష్ బాబు, బాపిరాజుదొర, బేస్ క్యాంప్ సిబ్బంది భూలోకం, కాశీ పాల్గొన్నారు.

## గిరిజనులతోనే 'గ్రామసభ'.. గిరిజనేతరులతో 'డ్రామా'సభ ..!



కొయ్యూరు,డిసెంబర్ 3, ప్రభాతవార్త

పీసాచట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో గ్రామసభ గిరిజనులతో పెడతారు కానీ, గిరిజనేతరులతో కాదని, గిరిజనేతరులతో పెడితే అది 'డ్రామా'సభ అవుతుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు అన్నారు. మండలంలోని ఆడాకుల ప్రాంతంలోగల గిరిజనేతరులు 1959, 1970 సంవత్సరాలకు ముందు నుండే ఆ భూములు సాగుచేసుకొంటున్నామని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా,కలెక్టర్ విచారణ జరిపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారన్నారు. ఆ విచారణలో వారికున్న పత్రాలు చూపించుకోవాలన్నారు. గతంలో లోతేటి శివశంకర్ సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు కూడా కొంతమంది ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామసభ తీర్మానం చేసారని, ఆ తీర్మానం ఎందుకు చెల్లలేదని? ఆయన ప్రశ్నించారు. 1950 జనవరి 26 న రాజ్యాంగం అమోదించబడిందని, ఆ రోజే రాజ్యాంగంలోని 5,6వ షెడ్యూల్డ్స్ అమోదించబడ్డాయన్నారు. 5,6వ షెడ్యూల్డ్స్‌లో గిరిజనేతరల గురించి ప్రస్తావనలేదన్నారు.ఇది 5 వ షెడ్యూల్డ్ కాబట్టి గ్రామసభ పెట్టి గిరిజనేతరుల గురించి ప్రస్తావించ కూడదన్నారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభ గిరిజనులకు మాత్రమే వర్తిస్తుంది కానీ గిరిజనేతరులకాదన్నారు. గ్రామసభ గిరిజనేతరులతో పెట్టడమే తప్పు అవుతుందన్నారు. అసలు తప్పే కాదు ,చట్ట ఉల్లంఘన కిందకు వస్తుందని, ఈ విషయమై కలెక్టర్ ని కలవగా ఆడాకుల ప్రాంత గిరిజనేతరులు 1959కి ముందు నుండే ఆ భూములకు పట్టాలివ్వాలని కోరారని, విచారణ జరిపిస్తున్నామని అన్నారని,మండల రెవెన్యూ అధికారులు మాత్రం పీసా చట్టానికి వ్యతిరేకంగా గ్రామసభ ఈ నెల 19న నిర్వహిస్తామనడం చట్ట ఉల్లంఘన అవుతుందన్నారు.గ్రామసభ జరిపితే కోర్టులో కేసు వేస్తామని, ప్రజాప్రతినిధులు చట్టం తెలియకుండా సంతకాలు పెడితే క్రిమినల్ కేసులు ఎదురుకోవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## అమ్మవారి భక్తులకు అన్నసమారాధన..

పాడేరు,డిసెంబర్3, ప్రభాతవార్త



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం అన్నదాన కార్యక్రమం అన్నదాతలు కటారి గుడ్డం నాయుడు జ్ఞాపకార్థంగా వారి కుమారులు కటారి శోభన్ కుమార్, కటారి .వెంకటరమణ ఆర్థిక సహాయంతో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలా కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, కొటగుల్లి రమేష్ నాయుడు, బోనంగి వెంకటరమణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కిల్లు చంద్రమోహన్ నాయుడు, కొంతాల సతీష్, పిట్టా నవీను, కోరా రాము, గబులం .శంకర్రావు, కారం దేముడు, వర్తన. పద్మ, పలసి చంద్రమ్మ, గూడెపు. పార్వతమ్మ, లకే రత్నా బాయ్, రవణమ్మ, ఎం ఎస్ టైలర్, దిలీప్ కుమార్, జర్నలిస్టు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపులో శిశువుతో మాతృమరణంపై పి.ఓ.ప్రాథమిక విచారణ

రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త



మూడో తేదీన వార్తలో వచ్చిన "కడుపులో శిశువుతో కన్ను మూసిన మాతృమూర్తి" కదనంపై రంప చోడవరం ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ప్రాథమిక విచారణను నిర్వహించారు. మంగళవారం ఉదయం జడ్డంగి పి.హెచ్.సికి ఆయన వచ్చారు. పి.హెచ్.సిలో విధుల్లో ఉన్న వైద్యాధికారి డా.నాగార్జునను మాతృ మరణం ఎలా జరిగిందని అడగటం జరిగింది. ఆసుపత్రిలో సౌకర్యాలు, బర్త్ వియిటింగ్ హాలు లేదని.పి.ఓ కు వైద్యాధికారి వివరించారు. 30 కి.మీ. ఎందుకు రిఫర్ చేయాల్సి వచ్చిందని, రెండో వైద్యాధికారి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. గర్భిణీ అయిన నూకరత్నం కు హై.బి.పి ఎక్కువగా ఉండటంతో ఇప్పటివరకూ అందించిన ప్రభుత్వ వైద్యసేవలను వివరించారు. రెండో వైద్యాధికారి స్కానింగ్ శిక్షణకు వెళ్లారన్నారు. రెండుమరణాలు జరగడం చాలా బాధాకరమని పి.ఓ అన్నారు. ఈకార్యక్రమంలో ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కె.సింహాచలం, డా.నాగార్జున, హెచ్.వి.రమణ, చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్యూల్, స్టాఫ్ నర్స్ సత్యవేణి, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఆడాకుల- చమ్మచింత రోడ్డు



కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఆడాకుల నుండి ప్రక్కనే గల నాతవరం మండలం చమ్మచింత వెళ్లే రోడ్డు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైంది. ముందే గోతులు మయమైన ఈ రోడ్డు, దీనికి తోడు వర్షాలు తోడవడంతో వర్ష నీరు రోడ్డుపై నిలిచిపోయి వాహన చోదకులు నరకం చవిచూస్తున్నారు. మండలం నుండి నాతవరం, కోటనందూరు తదితర ప్రాంతాలకు వెళ్లేవారికి ఇది ప్రధాన మార్గం కావడంతో రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇప్పుడు ఈ రోడ్డు పూర్తిగా శిథిలమైపోవడంతో వాహన చోదకులు ఈ రోడ్డుగుండా ప్రయాణించడానికి ముప్పుతిప్పలు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త

దివ్యాంగులను చదువుపట్ల ప్రోత్సహించాల్సిన అవసరం అందరికీ ఉందని, దివ్యాంగ విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు ఉంటే వారు మానసికంగా ఆరోగ్యంగా అభివృద్ధి చెందుతారని మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర అన్నారు. రాజవొమ్మంగి మండల భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా యం.ఇ.ఓ.2 టి.సూరయ్యరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల ప్రతి విద్యార్థి భవిత కేంద్రానికి హాజరు అయినట్లయితే వారిలో ఇంకా మార్పు తీసుకురావచ్చని తల్లిదండ్రులకు వివరించారు. రాజవొమ్మంగి భవిత కేంద్రంలో అవసరమైన ఫిజియో థెరపిస్ట్ వచ్చేలా ఉన్నతస్థాయి అధికారులకు సమస్యను తెలియజేయడం జరుగుతుందని ఎం.ఇ.ఓ సత్యనారాయణ దొర అన్నారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఓలు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నూకరాజు, శుభలక్ష్మి, ఐ.ఇ.ఆర్టీలు హరిత, శరత్ కుమార్, సి.ఆర్పీలు, విష్ణు, శ్రీను, మంగరాజు పాల్గొన్నారు.




## పీ.హెచ్.సీలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి..



రంపచోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఏజెన్సీలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని, వై.రామవరం గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) వై రామవరం మండలం పి.ఎర్రగొండ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను, గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను, గంగవరం మండలంలోని కొత్తాడ గ్రామంలో గోకులం షెడ్లను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారితోపాటు, అసిస్టెంట్ కలెక్టర్ భావన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు వివిధ రకాలైన మందులు అందుబాటులో ఉంచి అదేవిధంగా ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని సంబంధిత వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా వై.రామవరం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ఈ సిహెచ్సిలో ఎంతమంది వైద్యాధికారులున్నది ఎంతమంది సిబ్బంది ఉన్నది అదేవిధంగా రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందించుచున్నది ఆస్పత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి వారు, అసిస్టెంట్ కలెక్టర్ వారు బీపీ షుగర్ టెస్టులు చేయించుకున్నారు. అదేవిధంగా పి.ఎర్రగొండ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ భవన పనులు, సిబ్బందికి సంబంధించిన క్వాటర్స్ పనులు పరిశీలించారు. ఈ భవన పనులు వేగవంతంగా క్వాలిటీతో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాటలు చెప్పాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాస రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ, భైరవ పాల్గొన్నారు.

## అరకులోయలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అరకులోయ భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఐఈఆర్ పి బొర్రాజకుమార్, స్కూల్ అసిస్టెంట్ ఝాన్సీ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చెస్, పెయింటింగ్, క్యారమ్స్, రన్నింగ్ వంటి గేమ్స్ నిర్వహించారు. దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఎంఈఓ-1 వంతల త్రినాద్‌రావు, ఎంఈఓ-2 భారతీరత్నంలు మాట్లాడుతూ సమాజంలో అందరు లాగే దివ్యాంగుల పిల్లలు కూడా సమానమని, వారికి చదువులో, అన్ని రంగాలలో ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన అవకాశాలు కల్పిస్తున్నాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తల్లిదండ్రులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. భవిత కేంద్రంలో స్పీచ్ థెరపి సేవలు ఫిజియోథెరపీ సేవలు ఆకుపేషనల్ తెరపి సేవలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని దివ్యాంగుల పిల్లలందరూ పాఠశాలకు వచ్చి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ కే.భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహనరావు, కొండవీది హెచ్ఎం కుమారి, సి ఆర్ పి లు రమేష్, వాసు, మాణిక్యం, శ్యామ్, బలరాం, జ్యోతి, డాక్టర్ పద్మకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కాగా గెలుపొందిన విద్యార్థులందరికీ ఎంఈఓలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## అధికారులు రైతు బజార్‌లో సౌకర్యాలు కల్పించాలి..

పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త



పాడేరు పట్టణం అంబేద్కర్ జంక్షన్ మూడు రోడ్లు కూడల్లో రోడ్డుకు ఇరువైపులా అనుకొని ఉన్న కాయగూరలు దుకాణాలను వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణం కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించుకొని సమీపంలో ఉన్న ఎన్టీర్ రైతు బజార్‌లోకి వెళ్ళి అక్కడ కాయగూరల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ఐతే ఎన్టీర్ రైతు బజార్‌లో గచ్చులు లేకపోయినా సరైన సౌకర్యాలు దుకాణాలు ఏర్పాటుకు లేకపోయినా వ్యాపారులు స్వచ్ఛందంగా రోడ్డు ప్రక్కన ఉన్న దుకాణాలను తొలగించుకుని రైతు బజార్‌లో సౌకర్యాలు లేకపోయినా వెళ్ళి దుకాణాలు వేసుకుని మంగళవారం ఉదయం నుంచి వ్యాపార లావాదేవీలు ప్రారంభించారు.అల్లూరి జిల్లా కేంద్రం కావడంతో పాడేరు పట్టణంలో వాహనాలు రద్దీతో పాటు రోడ్డుకు ఇరువైపులా కాయగూరలు దుకాణాలు ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తరుచూ తలెత్తూ తున్నాయి.దీంతో పాడేరు పట్టణంతో అంబేద్కర్ జంక్షన్ కూడలి రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాయగూరలు దుకాణాలను, హొటళ్లను,మాంసం దుకాణాలను తొలగించాలని అధికారులు వ్యాపారులకు ఆదేశించడంతో కాయగూరలు దుకాన యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను వేసుకున్న షెడ్ లను,కర్రలు, టార్పాలిన్‌లతో వేసుకున్న దుకాణాలను తీసేసి రైతు బజార్‌లోకి వెళ్లి దుకాణాలను గిరిజన,గిరిజనేతర వ్యాపారులు వేసుకుని కాయగూరల వ్యాపారాన్ని ప్రారంభించారు. అయితే వర్షం వస్తే మాత్రం దుకాణాలు వేసుకున్న వ్యాపారులు మాత్రం నిలువ నీడ లేదు. వర్షం వచ్చినా ఎండ కాసినా చలి వేసినా వ్యాపారులు ఇబ్బందులకు గురికావలసి ఉంది. రైతు బజార్‌లో సౌకర్యాలు ఏర్పాటుకు దుకాణాలకు ప్రత్యేక షెడ్ లను అధికారులు నిర్మిస్తే వ్యాపారులకు సౌకర్యంగా ఉంటుంది. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సిన ఉంది. కూరగాయలు వ్యాపారులు రైతు బజార్‌లోకి వెళ్ళి వ్యాపార లావాదేవీలు ప్రారంభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఉపాధ్యాయ ఓటర్‌లకు పోలింగ్ రోజు ప్రత్యేక సీఎల్

పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త

రంప చోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని ఉపాధ్యాయ ఓటర్‌లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ రోజు ప్రత్యేక క్యాజువల్ లీవ్ రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయ ఓటర్‌లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం శరణం ఘచ్చామి నాటిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు మాట్లాడుతూ సంఘం శరణం ఘచ్చామి నాటకం ఎంతో స్ఫూర్తిదాయకంగా, రాజ్యంగా స్ఫూర్తిని నింపిందని అన్నారు. ఎంతో నైపుణ్యంతో కళాకారులందరు చక్కగా ప్రదర్శన చేసి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. కాగా కళాకారులు అద్భుత పాటలు నృత్యాలతో అలరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ అభ్యదయ సంఘం రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి చేస్తున్న వారి కృషి అభినందనీయమని అన్నారు అంబేద్కర్ అభ్యదయ వాదులు కళాశాల అధ్యాపకులు డా.బలరాం, డా.సుభాన్, సునీల్ కుమార్, ప్రసాద్, డా.స్వర్ణలత, డా.లక్ష్మి, లాలి కుమారి, రోజారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ బాధితులకు పరిహారం మంజూరు

పాడేరు, డిసెంబర్3,ప్రభాతవార్త

జి మాడుగుల మండలం గ్రామంలో గ్యాస్ లీక్ ఇల్లు, ఇతర ఉపకరణాలు నష్టపోయిన బాధితులకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ నష్టపరిహారం మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం చెక్కులను విడుదల చేశారు. సోమెల సింహాచలం, సోమెల భాస్కర్‌రావుకు రూ.25000 చొప్పున పరిహారాన్ని మంజూరు చేశారు. అదేవిధంగా బాధితులకు ఇల్లు మంజూరు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.

## దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు హామి



నర్సీపట్నం,డిసెంబర్ 3,ప్రభాతవార్త

నర్సీపట్నం దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సతీమణి చింతకాయల పద్మావతి దివ్యాంగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు దివ్యాంగుల కోసం నర్సీపట్నంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించడమే కాకుండా, భవనం పూర్తిగా నిర్మించి అందజేయడాన్ని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు నరేష్, కార్యదర్శి ఆదిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుండి రూ.6వేలకు పెంచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు పాల్గొని తమ సమస్యలను తెలియజేశారు.

## నాతవరం మండలానికి అభివృద్ధి ప్రాధాన్యం..

నర్సీపట్నం,డిసెంబర్ 3,ప్రభాతవార్త



నాతవరం మండలం శృంగవరం నుంచి గన్నవరం మెట్ట కాకినాడ జిల్లా సరిహద్దు. వరకు రూ.14 కోట్లతో చేపట్టే 4.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పను లను మంగళవారం గౌరవ స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఐదు నెలల పరిపాలనలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.78.67 లక్షల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. శృంగవరం, ఎంబీపట్నం, మన్యపురట్ల, శరభవరం, గన్నవరం, ఏపీపురం గ్రామాల్లో రోడ్ల పనులకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామని, జంక్షన్ నుంచి మన్యపురట్ల జంక్షన్ వరకు రూ.90 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వైబీఅగ్రహారం నుంచి ఉప్పరగూడెం వరకు, ఉప్పరగూడెం, నుంచి కాకరాపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఐదు నెలల్లో నాతవరం మండలానికి రూ.21 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల వరకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచిం చారు. ఈ నెల 8న జరగనున్న నీటి సంఘాల ఎన్నికల్లో విజయమే అభివృద్ధి పనులకన్నా ముందుందని తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. తాండవ ఎత్తిపోతల కోసం రూ.2,400 కోట్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధం గా ఉందని, ఈ నిధులతో సంఘం ఆధ్వర్యంలోనే పనులు జరుగుతాయని తెలిపారు. రాజకీయాలకి దూరంగా ఉండి గ్రామాభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. పాల్గొన్నవారిలో ఆర్డీవో రమణ, టీడీపీ నాయకులు నాని బాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజనా వీరసూర్యచంద్ర, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గాంధీనగరం వద్ద ఉన్న ప్రభుత్వం స్థలాన్ని పరిశ్రమల ఏర్పాటుకు ఉపయోగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పీకర్ కోరారు.

## పీఎం ఫసల్ బీమా యోజన పథకంలో నమోదు చేసుకోవాలి..

గొలుగొండ, డిసెంబర్ 3,ప్రభాతవార్త

రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలని ఏవో కె.సుదరాణి అన్నారు. ఈమేరకు చోద్యం రైతు సేవ కేంద్రంలో పీఎం ఫసల్ భీమా యోజన పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో వరి, మినుములు, పెసలు పండించే రైతులందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. టాటా ఏఐజి డివిజన్ కోఆర్డినేటర్ రాజుబాబు పాల్గొని పథకం వివరాలు రైతులకు తెలియజేసారు. పథకం యొక్క వివరాలకు మండలంలో ఉన్న రైతులు టాటా ఏఐజి జిల్లా మేనేజర్ అచ్చన్న నాయుడు 9951142337, డివిజన్ కో ఆర్డినేటర్ వి.రాజుబాబు 9676168171లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహించి ప్రతిభను గుర్తించాలి..

మాకవరపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



దివ్యాంగుల్లోని లోపాలను ఎత్తు చూడకుండా వారి లోని ప్రతిభను గుర్తించాలని మండల విద్యాశాఖ అధికారి-2 బిఎస్ఎన్ఎల్ మూర్తి అన్నారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం మాకవరపాలెం భవితా కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రపంచ వికలాంగుల దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థుల మధ్య నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మూర్తి మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న వైకల్యాన్ని చూపకుండా వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సకాలంగులకు దీటుగా అన్ని రంగాలలో రాణించగలరన్నారు. వారిని మంచి హృదయంతో చేరదీసి ప్రేమగా మాట్లాడి వారి పట్ల ప్రత్యేక ఇచ్చినట్లయితే వారిలో మనోధైర్యం రెట్టింపు అవుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ వారి దేశాలతో భవిత కేంద్రంలో ఫుడ్ డిన్ భోజన్ కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పండ్లతో కూడిన రుచికరమైన భోజనం అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అంకితభావంతో సేవలందిస్తున్న సమ్మిళిత విద్యా టీచర్ బి మంగను సాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఘంటసాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాబు మెయిన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి మంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గణేష్ పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి



నర్సీపట్నం,డిసెంబర్ 3,ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఇటీవల హైదరాబాద్ లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు స్వయంగా గణేష్ ఇంటికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, సీనియర్ నేత రుత్తల యర్రాపాత్రుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసీపీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు తమరాన శ్రీను, ధనిమిరెడ్డి ప్రసాద్, చింతకాయల దొరబాబు, అయ్యరక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో బాబు రాజేంద్రప్రసాద్ జయంతి కార్యక్రమం

నర్సీపట్నం,డిసెంబర్ 3,ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.మంతి అధ్వర్యంలో బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. పాఠకులు రామదండ్రరావు, అప్పల నాయుడుబాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యువకుడు సత్తి బాబు భారతదేశ మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ దేశానికి చేసిన సేవలు వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ బాబు రాజేంద్రప్రసాద్ ఉక్కు సత్యా గ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, రాజ్యాంగ నిర్మాణంలో అతను చేసిన సేవలు కొనియాడారు.

## రోడ్ల భవనాల శాఖ మంత్రితో హోం అనిత మంత్రి చర్చ..!

నక్కపల్లి, డిసెంబర్ 3,ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ కలసి నియోజక వర్గానికి సంబంధించిన పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ముందుగా నియోజకవర్గంలో ప్రధానమైన రహదారులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినందుకు మంత్రి జనార్దన్ కు ధన్యవాదాలు తెలుపుతూ మిగతా రహదారులకు కూడా నిధులు మంజూరు చేయమని కోరినట్లు తెలిపింది. మంత్రితో పాటు నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## మా గ్రామానికి త్రాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించండి..



చింతపల్లి డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రానికి కోతవేటు దూరంలోని కొమ్మంగి పంచాయతీ రింతాడ రోడ్డు వీధి గ్రామానికి త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని ఆ గ్రామస్తులు కొర్ర బుచ్చబాబు, మఠం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రౌరింతాడ రోడ్డు వీధి గ్రామం ఏర్పడి సుమారు 15 ఏళ కావస్తున్నప్పటికీ తమ గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించలేదన్నారు. తాము ఎదుర్కొంటున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వంలోనూ ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరగడమే గాక సంబంధిత అధికారులకు అర్జీలు పెట్టడం జరిగిందన్నారు. ఇన్నేళ్లు కావస్తున్న ఏ ఒక్కరూ తమ సమస్య పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనైనా తాము ఎదుర్కొంటున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత సాకా అధికారులు స్పందించి తమ గ్రామానికి త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలే సిపిఎం పోరాట ఆయుధాలు

చింతపల్లి,డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వ వైఫల్యాలే సిపిఎం పోరాట ఆయుధాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కే సురేంద్ర, జిల్లా కార్యదర్శి, పి అప్పల నరస అన్నారు, మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ తల్లి బోనంగి చిన్నమ్మి అనారోగ్యంతో స్వగ్రామం అయిన తాజంగి పంచాయితీ వంతమామిడిలో ఈరోజు ఉదయాన్నే ఐదు గంటలకు మృతి చెందినారు. ఆమె అంత్యక్రియలకు హాజరైన సీపీఎం నేతలు చిన్నమ్మి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేంద్ర, సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పలనర్స మాట్లాడుతూ 4,5,తేదీలలో సిపిఎం పార్టీ అల్లూరు జిల్లా మహాసభలు జరుగుతున్నాయని, ప్రథమ మహాసభ అల్లూరి జిల్లా కేంద్రం వేదిక కానుందని, గడిచిన మూడు సంవత్సరాల ప్రజల తరఫున పోరాటం, రాబోయే మూడు సంవత్సరాలు ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రూపకల్పన చేయనున్నామని చెప్పారు, పరిపాలిస్తున్న ప్రభుత్వాల ప్రజా వైఫల్యాలే సిపిఎం పార్టీకి పోరాట ఆయుధాలని ప్రజల తరఫున పోరాటం చేయడమే మా విధానమని చెప్పారు, పార్టీలు ప్రభుత్వాలు ఏదైనా ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారం రాగానే మరో మాట మాట్లాడుతున్నాయని మండిపడ్డారు, ఇప్పటికీ సురక్షితమైన మంచినీరు లేని గ్రామాలు అనేకం ఉన్నాయని దానివల్ల కలుషితమైన నీరు త్రాగడం వల్ల రోగాల బారిన గిరిజనులు అనారోగ్యాలతో మరణిస్తున్నారని అన్నారు, రహదారులు లేని గ్రామాలు వందల కొద్దికొన్నాయని ఇది స్వాతంత్ర భారత దేశంలో గిరిజనుల యొక్క దుస్థితి అని మండిపడ్డారు. ప్రభుత్వాల విధానాల వల్ల చట్టాలు హక్కులు కాపాడవలసిన ప్రభుత్వాలే విచ్చిన్నం చేయటానికి ప్రయత్నం చేస్తే గిరిజనులు పోరాటం చేయడం తప్ప మరో మార్గం ఏమిటని అన్నారు, గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకి ఈ మహాసభ లో చర్చించి పోరాటాలు రూపకల్పన చేయనున్నామని చెప్పారు, రేపు పాడేరు పట్టణంలో మహాసభలు సూచికంగా జరిగే బహిరంగ సభకు,సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీనివాసరావు, లోకనాథం, హాజరవుతున్నట్లు చెప్పారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అనంతగిరి సిపిఎం జడ్పిటిసి,దిసరి గంగరాజు, చిన్న మీ పెద్ద కుమారుడు, బిజెపి నాయకుడు, బోనంగి బాలయ్య పడాల్, సిపిఎం మండల కార్యదర్శి, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, జి సత్యనారాయణ, గాలికొండ ఎంపీటీసీ ఏ బుజ్జి బాబు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, బేరా సత్యనారాయణ పడాల్, బోనంంగి బెనలింగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి, దేవరపల్లి ఎంపిటిసి, కృష్ణమూర్తి, టిడిపి నాయకులునూకరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్తీక్ జీవన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్సు బోధన..

చింతపల్లి, డిసెంబరు 3, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమశాఖ విద్యార్థులకు కెరియర్ గైడెన్సుపై బోధన ప్రారంభించామని స్థానిక ఏటీడబ్ల్యూవో జయ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం చింతపల్లి బాలికలు, గూడెంకాలనీ బాలూర ఆశ్రమ పాఠశాలలను ఆమె సందర్శించారు. ఏటీడబ్ల్యూవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు మార్గ దర్శి కార్యక్రమంలో భాగంగా భవిష్యత్లో ఏమి చదవాలి, ఎటువంటి ఉద్యోగాలకు ఎటువంటి కోర్సులు అభ్యసించాలనే అంశాలపై కెరియర్ గైడెన్సు ఇస్తున్నామన్నారు. ఈబోధన కోసం పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రస్తుతం తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతోపాటూ ఉన్నత విద్యలో చద వాల్సిన వృత్తిపరమైన కోర్సులు, ఇంటర్మీడియట్లో తీసుకోవాల్సిన గ్రూప్లు, అందుబాటులోనున్న టెక్నికల్ కోర్సును వివరిం డం జరుగుతుందన్నారు. విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉందో ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహిస్తున్నారన్నారు. అలాగే విద్యార్థుల విద్య స్థాయి తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి పాఠశాలలోనూ బేస్లైన్ టెస్టు నిర్వహించామ ఏడ్డారు. ఈ పరీక్ష ఆధారంగా విద్యార్థి స్థాయి బట్టి ఏబిసిడి గ్రేడ్గా గుర్తించామన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ లు డీ, సీ గ్రేడ్లులోనున్న విద్యార్థులను బి,ఏ గ్రేడ్డులోకి తీసుకొచ్చేందుకు ప్రత్యేక బోధన చేస్తున్నారన్నారు. ఆశ్రమలో వివిధ స్థాయిలోనున్న విద్యాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మార్గదర్శి కార్యక్రమంతోపాటూ బేస్ లైన్ టెస్టులో వివిధ విద్యార్థులను ఏ గ్రేడికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జేఏ కొండలరావు, హెచ్ డబ్ల్యు ఓ నూకరత్నం పాల్గొన్నారు.

## చెరువులవేనం సందర్శనకు బ్రేక్

చింతపల్లి, డిసెంబరు 3, ప్రభాతవార్త



ఆంధ్రకశ్మీర్ లంబసింగికి సమీపంలోనున్న చెరువులవేనం వ్యూపాయింట్ సందర్శనకు బ్రేక్ పడింది. వర్షాల వల్ల చెరువులవేనంకి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడుతుండడంతో తాత్కాలికంగా మూసివేసినట్టు మంగళవారం స్థానిక తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో లంబసింగి సందర్శనకు వచ్చిన వేల సంఖ్యలో పర్యాటకులు ఉదయం వేళల్లో చెరువులవేనం వ్యూపాయింట్ను సందర్శించి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఫెంగల్ తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కురుస్తున్నప్పటికి చెరువులవేనం వ్యూపాయింటికి పర్యాటకుల తాకిడి తగ్గలేదు.చెరువులవేనంకి వెళ్లే ఘాట్ మార్గం వర్షానికి తడిసిపోయి ఆకస్మికంగా రహ దారిపై కొండచరియలు విరిగిపడుతున్నాయి. పర్యాటకులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నదని ముందస్తు చర్యల్లో భాగంగా రెవెన్యూ అధికారులు సందర్శనలను రద్దు చేశారు. వాతావరణం అనుకూలించి రెవెన్యూ అధికారులు ప్రకటించేవరకు ఏర్పాటకులు వ్యూపాయింట్ వద్దకు వెళ్లరాదని తహసీల్దార్ తెలిపారు.

## కొమ్మిక 'ఆశ్రమ'లో వైద్య పరీక్షలు

కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



వాతావరణంలో మార్పులు, చలి తీవ్రతతో సీజనల్గా ప్రబలే వ్యాధుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని కంఠారం పిహెచ్సి వైద్యాధికారిణి డి.భాగ్యలక్ష్మి సూచించారు. కొమ్మిక బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంధ్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 250 బాలికలకు చర్మ వ్యాధులు, జలుబు, దగ్గు సాధారణ జ్వరాలు ప్రబలిన విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి, ఉచితమందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారిణి బాలికలతో మాట్లాడుతూ-ప్రస్తుతం వాతావరణంలో చలిగాలుల తీవ్రత పెరిగి, సీజనల్గా జ్వరాలు, ఇతర వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున పాఠశాలలో విద్యార్థినులు వేడి నీటిని, వేడి భోజనాన్నే తీసుకోవాలని సూచించారు. చలి, మంచు ప్రభావం తీవ్రత పెరిగి బయట తిరగరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. సంధ్య, పలువురు ఉపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ ఉపేంద్ర, ఎంఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 3, ప్రభాతవార్త



ఆదివాసీల అభివృద్ధి మరియు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిపాదిత100అడుగుల ప్రకారం రోడ్డు విస్తరణ పనులను ఏరకమైన ఒత్తిడిలకు గురికాకుండా చేపట్టాలని జిల్లా అధికారులను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం బుధవారం పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారుల (ప్రభుత్వం) స్థలాలను ఆక్రమించి వ్యాపార సముదాయలు, నివాసాలు అక్రమంగా నిర్మించుకుని రోడ్డు విస్తరణ పనులకు అడ్డుతగిలితే ప్రభుత్వ తీసుకునేచర్యలకు, ఆదివాసీల ఆగ్రహానికి గురికాకతప్పదని తెలియ జేస్తున్నాం..అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆదివాసీప్రాంతాల అభివృద్ధికి అడ్డుపడినా, ఆదివాసీలకు అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోమని తెలియజేస్తున్నాం. జిల్లా కేంద్రం రోడ్డు విస్తరణ పనులకు ఎవరు అడ్డు పడిన కూడా రోడ్డు విస్తరణ పనులు జరిగేవరకు ఆదివాసీ ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియ జేస్తున్నాం.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలి..




వి.ఆర్.పురం, డిశంబర్ 3, ప్రభాతవార్త

అంగవైకల్యంతో బాధపడే వికలాంగులు ప్రతీ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సరస్వతి, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఎ.ఎస్.డి.ఎస్ కార్యాలయంలో, శబరి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, గాంధీ బాబులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడారు. దివ్యాంగులు తమకు అంగవైక ల్యం శరీరానికే తప్ప, మనసుకు కాదని దృఢ నిత్యయంతో మెలగాలన్నారు. తద్వారా ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. దివ్యాంగులు గ్రామాలలో సంఘాలుగా ఏర్పడి, ఆతరువాత మం డల స్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసుకొని, తమ హక్కులను సాధించుకోవాలని వారు సూచించారు. త్వరలో చింతూరులో బ్యాటరీ సైకిల్ క్యాంపు పెట్టించబోతున్నామని గాంధీబాబు వెల్లడించారు. దివ్యాం గుల సంఘం కో-ఆర్డినేటర్ నేరపెట్టి రవి మాట్లాడారు. అంగవైకల్యం అనే నిస్సహాయత, నిస్పృహలకు తావు ఇవ్వవద్దన్నారు. 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం, వికలాంగులను అవమానపరిచిన, దుర్భాష లాడిన అట్టి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవటానికి కఠినమైన చట్టాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అనంతరం చింతూరు మండలం ఉలుమూరు గ్రామానికి చెందిన వికలాంగుడు జాను బాబుకు రైల్వే పాసు, ఎ.జి.కోడేరు గ్రామానికి చెందిన చెందిన సెగ్గం.రాములు, బీరబోయిన.కాంతమ్మలకు బస్సు పాసులను అందజేశారు. కార్యక్రమంలో నాట్వన్ సంఘం ఉపాధ్యక్షురాలు సోయం నాగమణి, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది, వికలాంగులు పాల్గొన్నారు.

## వ్యవసాయానుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యత

పాడేరు,డిసెంబర్3, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయానుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వ్యవసాయ, ఉద్యానవన, ఐసిడిఎస్, ఉపాధి హామీ, పశు సంవర్ధక శాఖ అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలు అమలుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 64 వేల ఉపాధి హామీ జాబ్ కార్డుదారులకు వందరోజుల పని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించామని స్పష్టం చేసారు. ప్రతీ మండలంలోను 100 ఫారం పాండ్స్ నిర్మాణాలు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫారంపాండ్స్ వెడల్పు, లోతులను, ఎంత నీరు పడుతుందని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఉపాధి హామీ పనులపై ఎంపిడి ఓలు దృష్టి పెట్టాలన్నారు. లక్ష్యాలు సాధించలేని ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బరువు తక్కువ, పోషకాహారం లోపంతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. బాలికా వివాహాల నిర్మూలనకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రైతులకు పి.ఎం. కిసాన్ పథకం అందించడానికి ఇ.కె. వైసీ, ఆధార్ అను సంధానం ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. 982 మందికి ఆధార్ లింకింగ్ చేయాల్సి ఉందని ఆధార్ లింకింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు పంటల బీమా పథకాలను అమలు చేయాలని చెప్పారు. ప్రణాళికా బద్ధంగా ఉద్యాన వన పథకాలను అమలు చేయాలన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని రైతులకు రాయితీ పై ఉద్యానవన ఉపకరణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. పశుసంపదను జియోట్యాంగింగ్ చేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్తో చర్చించి ఎటపాక, దేవీ పట్నం మండాల మత్స్యకారులకు లైసెన్సులు జారీ చేయాలని చెప్పారు. మత్స్యకారులకు చేపల వేటపై తగిన శిక్షణ అందించాలని అన్నారు. 12 మంది ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు 27567 మంది లబ్దిదారులను నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ లో నమోదు చేయలేదని 12 మంది ఎంపిడి ఓలకు సోకాజ్ నోటీసులు జారీ చేయాలని, జీఓను ఆదేశించారు. చింతపల్లి, పెదబయలు, వై.రామవరం, కూనవరం, అనంతగిరి, మారేడిమిల్లి, డుంబ్రిగుడ, రంపచోడవరం, ఎటపాక, వి.ఆర్.పురం, ముంచంగిపుట్టు, జి.మాడుగుల ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు చేస్తామన్నారు. వెబ్ సైట్లో లబ్దిదారుల వివరాలను నమోదు చేయకపోవడం, బ్యాంకు ఖాతాల ప్రారంభించక పోవడం వలన నగదు బదిలీ పథకాలను లబ్దిదారులు నష్టపోతారని ఎంపిడి ఓలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పంచాయతీ కార్యదర్శులు విధిగా ఫేషియల్ అటెండెన్సు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పర్చువల్గా పాడేరు ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, ప్రత్యక్షంగా జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్. ఐటిడి ఏస్ పి.డి.ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ డి.డి. నరసింహులు జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, 22 మండలాల ఎంపిడి ఓలు, సిడిపి ఓలు, ఉపాధి హామీ ఎపి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ట్రస్ట్పై ఆరోపణలు అవాస్తవం..

చింతపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త




అమాయక ఆదివాసి గిరిజనులలో చైతన్యాన్ని కలిగించడంతోపాటు వారిని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు తద్వారా మన్య ప్రాంతంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు కృషి చేస్తున్న ఆదివాసి ట్రస్ట్ పై అభియోగాలు మోపి అపకీర్తి అంటగట్టాలని చూడడం విజ్ఞులైన ఉపాధ్యాయునికి తగదని, ఆయన అభిప్రాయాన్ని వే2 న్యూస్ ద్వారా ద్వారా సోషల్ మీడియాలో హల్ చల్ చేయడం తగునా అని ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలంపడాలో అన్నారు. ఆదివాసి ట్రస్ట్పై వేటు, సోషల్ మీడియా లలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై మంగళవారం ఆయన స్పందించారు. మూడు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా) సుమారు రెండు లక్షల 20 వేలమంది సభ్యులు ఉన్న ఆదివాసి ట్రస్ట్ ప్రధాన కార్యాలయం అంతర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన చింతపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి ట్రస్ట్ ఏర్పాటు చేసి గడచిన మూడేళ్లలో సుమారు రెండు లక్షల 20 వేల మంది సభ్యులతో మూడు రాష్ట్రాలలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు వేలాదిమంది నిరుపేదలు, నిర్భాగ్యులు, దీర్ఘకాలిక రోగులకు కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతున్న తమ సంస్థ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొంతమంది పనిగట్టుకుని సంస్థపై నిందారోపణలు చేస్తున్నారని, అటువంటివారిని ఆదివాసీ ద్రోహులుగా తాము భావిస్తున్నా మన్నారు. వేటు, సోషల్ మీడియాలలో ప్రచురితమైన కథనాలు వాస్తవ విరుద్ధమన్నారు. ఏ ఒక్కరి వద్ద వేలల్లో తాము నగదు వసూలు చేయలేదని, ఒక్కొక్క సభ్యుడు 250 రూపాయల చొప్పున మాత్రమే చెల్లించి సభ్యులుగా చేరారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తాను పోలీసు శాఖలో ఉద్యోగిగా ఉన్న సమయంలో ఎన్నో ప్రాంతాలలో ఆదివాసీల జీవనస్థితి గతులను చూసి చలించిపోయానన్నారు. అణగారిన ఆదివాసీల జీవితాలు ఎన్నడూ ఈ విధంగానే ఉండాలా అనే ఆలోచనతో గడచిన మూడేళ్ల క్రితం ఆదివాసి ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారిలో ఉన్న అమాయ కత్వాన్ని పోగొట్టేందుకు విద్య ద్వారా కొంతమందినైనా మంచి స్థాయిలో చూడాలి అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆలోచనతో వయోజనులకు సైతం రాత్రిబడులు ఏర్పాటు చేశానన్నారు. ఎంతోమంది అభాగ్యులకు శస్త్ర చికిత్సలు చేయించి వారి కళ్ళలో ఆనందం చూశానన్నారు. తన స్థాయిలో అందరికీ మంచి చేయాలి అనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న ఆదివాసి ట్రస్ట్ పై అపనిందలు వేయడం సరికాదన్నారు. ఆరోపణలు చేసిన వారిని ఆదివాసీ ద్రోహులుగా పరిగణించక తప్పదన్నారు. అవాస్తవాలను వేటు, సోషల్ మీడియాలలో ప్రచురితం చేసి ట్రస్టు సభ్యుల మనోభావాలను దెబ్బతీసిన కొక్కిరాపల్లి స్కూల్ కాంప్లెక్స్కు చెందిన ఉపాధ్యాయుడు కొండపల్లి రాంబాబుపై జిమాడుగుల మండలం విద్యాశాఖ అధికారికి, జి.మాడుగుల పోలీస్ స్టేషన్ లోనూ ఫిర్యాదు చేయడం జరిగిందని బాలం పడాల్ తెలిపారు.

## జ్వరాలతో మంచంపట్టిన 'ఆడాకుల'

కొయ్యూరు, డిసెంబర్3, ప్రభాతవార్త



మండలంలోని ఆడాకులలో మూడు రోజులుగా మలేరియా, టైఫాయిడ్ జ్వరాల తీవ్రత అధికంగా ఉందని, పలువురు జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారని తక్షణమే వైద్యాధికారులు స్పందించి, గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించాలని కొయ్యూరు పిఏసిఎస్ మాజీఅధ్యక్షులు అప్పన గజ్జియ్యదొర కోరారు. అడాకులలో రోజుకూలీలతో పాటు ఇళ్లవద్ద ఉన్న మహిళలు, పురుషులు దాదాపు ఇంటికి ఒకరిద్దరు చొప్పున మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో, కీళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని అన్నారు. గ్రామంలో ఎక్కువమంది మంచాన పడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడాకుల సమీపంలో ఉన్న కంఠారం పీహెచ్ సి పరిధిలోనే ఉందని వైద్యాధికార్లు స్పందించి తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటుచేసి రోగులకు వైద్య చికిత్స అందించాలని పిఏసిఎస్ మాజీ ఛైర్మెన్ గజ్జయ్యదొర కోరుతున్నారు.

## అభివృద్ధికి సహకరించండి

### అభ్యంతరాలు ఉంటే పత్రాలు చూపండి : ఎమ్మార్వో



మక్కువ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

శంబర సిడిమీదిమ సమస్య పరిష్కారానికి పలుమార్లు అధికారులు గ్రామస్తులకు ఒప్పించే ప్రయత్నం చేయగా మంగళవారం గ్రామ పెద్దలతో గ్రామస్తులతో తహశీల్దార్ షేక్ ఇబ్రహీం పంచాయతీరాజ్ డీఈ చిన్నంనాయుడు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. సిడిమీదిమ ప్రజలతో మాట్లాడుతూ శంబర పోలమాంబ జాతర ఒక్క శంబరకే సంబందించింది కాదని రాష్ట్ర గిరిజన జాతరగా అవతరించిన నేపథ్యంలో మరింత మంది భక్తులు పెరిగే అవకాశం ఉన్నందున అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వానికి అందరూ సహకరించాల్సిందిగా తహశీల్దార్ గ్రామస్తులకు తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామ కంఠం భూములలో ఉన్న ఇళ్లపైనే పూర్తిగా పంచాయతీకే అధికారం ఉంటుందని ఆయన గ్రామస్తులకు తెలిపారు. కొంతమంది రెచ్చగొట్టే మాటలు విని ఎవరు గొడవలు దిగవద్దని ఆయన సూచించారు. అందరూ అభివృద్ధికి సహకరించాలని లేదా అభ్యంతరాలు ఉంటే తమ హక్కులను తమకు చూపించాల్సిందిగా ఆదేశించారు. సమావేశం అనంతరం రహదారిపై కొలతలను ఉపక్రమించారు. సుమారు 8.60 మీటర్ల వెడల్పుతో కూడిన రహదారికి కొలతలు వేశారు. 200 మీటర్ల పొడుగుతో కొలతలు వేశారు. ఒకటి రెండు రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు డీఈ చిన్నంనాయుడు అన్నారు. ఇప్పటికే రహదారి కొలత సమస్యలలో ఒక కొలిక్కి వచ్చినట్లు అంతా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏఈ బూరి రజిత్ పోలీస్ సిబ్బంది ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, ఎంపిటిసి తీల్ల పోలినాయుడు, అఖ్యాన తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా బియ్యం విలువ 48 వేల కోట్లు

చీపురుపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



కాకినాడ పోర్ట్ నుంచి గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న అక్రమ రవాణా బియ్యం విలువ సుమారు 48 వేల కోట్ల రూపాయలు ఉంటుందని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దెబాబురావు అన్నారు. మంగళవారం గద్దె నివాసంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణా బియ్యం మాఫియాలు ఎక్కువ శాతం పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టాయన్నారు. ఆ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయుట కోసం మొబైల్ డెలివరీ వెహికల్స్ ను కూడా సుమారు 9260 వాహనాలను కొనుగోలు చేసి అక్రమ రవాణా బియ్యానికి వాడారన్నారు. తూర్పుగోదావరి ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు నాలుగు మండల ప్రైవేటు గొడౌన్లలో అక్రమ రవాణా బియ్యం కోసం ఉపయోగించుకున్నారన్నారు. ఈ గొడౌన్లలో ఎక్కువ శాతం ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకే ఉన్నాయన్నారు. ఏ ఒక్కరికి అనుమానం రాకుండా ప్రభుత్వ వాహనాల ద్వారానే గోడౌన్లకు అక్రమ బియ్యం తరలించామన్నారు. ఎటువంటి అనుమతులు లేని సుమారు 400 గొడౌన్లలో స్టాకు రిస్టర్డు గాని, డెలివరీ కూపన్లు గాని అఫ్లోడింగ్ ఒవర్స్ గాని, ఎటువంటి కాగారాలేదన్నారు. అధికారుల సహకారంతోనే అక్రమంగా ఆయా గొడౌన్లు వద్దనే సుమారు వందకు పైగా సార్టెక్స్ యంత్రాలు ఉపయోగించి వారి అవసరమైన పేదల బియ్యాన్ని పాలిష్ చేయడంతో పాటు అక్రమ రవాణాకు అనుగుణంగా ఉపయోగించుకున్నారన్నారు. ఆదేవిధంగా పౌరసరఫరా కార్పొరేషన్ ద్వారా నియమించిన ప్రజాప్రతినిధులు తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక జీవోను ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులను కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా గద్దె కోరారు. అంతేకాకుండా కృష్ణపట్నం, గంగవరం పోర్టుల్లో కూడా జరుగుతున్న అక్రమ రవాణా బియ్యంపైన అధికారులు పాలకులు దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



రామభద్రపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

స్థానిక రామభద్రపురం మండల కేంద్రంలో దివ్యాంగుల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండ విద్యాశాఖాధికారులు తిరుమల ప్రసాద్, పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు, వసతులు సౌకర్యాలు, రాయితీలు కల్పిస్తుందని భవిత కేంద్రంలు ప్రత్యేక విద్య ఫిజియోథెరిపి, స్పీచ్ థెరపి నిర్వహిస్తూ అవసరమైన వారికి ఉపకరణాలు ఇస్తూ రవాణా, సహాయకుల స్టయిఫండ్ వంటి భత్యాలు అందిస్తుందని వీటని దివ్యాంగులందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి వివిధ క్రీడలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈర్సీ చింతల రాజేశ్వరి, తేజస్విని స్పెషల్ ఎడ్యుకేటర్ కళావతి, దివ్యాంగుల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారం అన్యాయం : సీపీఎం

శృంగవరపుకోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడం అన్యాయమని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి మద్దిల రమణ తెలిపారు. మంగళవారం ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి మద్దిల రమణ పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజలపై 17,989 రూపాయలు భార మోపడం సరికాదన్నారు. ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీ పెంచమని చంద్రబాబు హామీలు గుప్పించారని ఇపుడు అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లో రెండు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సోలార్ విద్యుత్ కొనుగోలులో ఆదాని కుంభకోణంపై మోడి, జగన్ ,చంద్రబాబు పెదవి విప్పాలని లేకుంటే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలతో మీకు వాటాలు ఉన్నాయని అభిప్రాయపడాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రమేష్, వెంకటరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెదబూరాడపేటలో 80 గొర్రెలు ఆకస్మిక మృతి

### లబోదిబో మంటున్న యజమానులు.. గ్రామాన్ని సందర్శించిన ఎంఎల్ఏ నాగమాధవి

నెల్లిమర్ల, డిసెంబరు 3 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం పెదబూరాడపేట గ్రామంలో ఘోరం జరిగింది. ఆ గ్రామంలో ఇద్దరు యాదవ రైతులకు చెందిన సుమారు 80 గొర్రెలు ఆకస్మికంగా మృతి చెందాయి.దీంతో యజమానులు లబోదిబో మంటున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన యాదవ కులస్తులు డొప్ప త్రినాథ, కర్రి సూర్యనారాయణ లకు చెందిన సుమారు 150 గొర్రెలు గత మూడు రోజుల క్రితం నుంచి వరి చేనుల్లోని నేలపై పడిన వరి కంకులను తిన్నాయి. అనంతరం సమీపంలోని చెరువులోకి వెళ్లి నీళ్లు తాగాయి.అప్పటినుంచి కొన్ని గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. సోమవారం రాత్రి నుంచి ఎక్కడ ఉన్న గొర్రెలు అక్కడే మృత్యువాత పడడంతో యజమానులు పశువైద్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. పశు వైద్య శాఖ వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించినప్పటికి మంగళవారం నాటికి సుమారు 100 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మున్ముందు రోజుల్లో ఇంకా మరెన్ని మృత్యువాత పడతాయోనని వారు ఆందోళన చెందుతున్నారు. గొర్రెలు ఆకస్మికంగా మృత్యువాత పడడానికి స్పష్టమైన కారణం తెలియరాలేదు. వరి కంకుల వల్లనే మరణించాయా ? లేదంటే వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా ? అనే విషయంపై పశు వైద్యాధికారులు నిగ్గు తేల్చాల్సి ఉంది. సంఘటనా స్థలానికి మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌తో పాటు పలువురు వెటర్నరీ అసిస్టెంట్‌లు చేరుకుని అవసరమైన శ్యాంపిల్స్ ను సేకరించారు. పరీక్షలకు పంపనున్నట్లు తెలిసింది. సంఘటనా స్థలాన్ని పశు వైద్య శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వైవి రమణ, ఎడి చక్రవర్తి తదితరులు కూడా సందర్శించారు.

### బాధితులను ఓదార్చిన ఎంఎల్ఏ నాగమాధవి



పెదబూరాడపేట గ్రామంలో పెద్ద సంఖ్యలో గొర్రెలు ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ లోకం నాగమాధవి మంగళవారం ఆ గ్రామానికి వెళ్లారు. బాధితులను ఓదార్చారు. పశువైద్యాధికారలుతో మాట్లాడి గొర్రెల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపడతానని అన్నారు. పశు వైద్యాదికారులు కూడా ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదించి బాధితులకు ఏ విధంగా న్యాయం , సాయం చేయాలన్న విషయంపై ప్రయత్నించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మక్కువ తవుడమ్మ, ఉప సర్పంచ్ మక్కువ వెంకటరమణ, చినబూరాడపేట వైసిపి నాయకులు బెల్లాన రామారావు, కోట్ల పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మక్కువ రాజారావు, చినబూరాడపేట గ్రామ టిడిపి నాయకులు కోట్ల శ్రీను, బెల్లాన రాజినాయుడు , లోగిశ శ్రీను తదితరులు ఆగ్రామానికి వెళ్లి బాధితులను ఓదార్చారు.

## ప్రభుత్వం విద్యకు పెద్దపీట : ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం నియోజకవర్గ గుమలక్ష్మీపురం మండలం రేగిడి ఆశ్రమ పాఠశాలలో నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తుందని కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఉన్నతమైన విద్యనందించాలని ఉద్దేశంతో అదనపు భవనాలను నిర్మించి ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు విద్యనందిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పరిశోధనశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఏవిధంగా చదువుతున్నారో వారి ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. ఈ కార్యక్రమంఠ డిఈవో ఎస్.టి నాయుడు, ఎంఈఓ చంద్రశేఖర్, ఎ.టి.డబ్ల్యు ఒ సురేష్, ప్రదానోపాధ్యాయురాఉ స్వాతి, మండల పార్టీ అధ్యక్షుడు పాడి సుదర్శనరావు, నాయకులు నందివాడ కృష్ణబాబు, లక్ష్మణరావు, దర్మారావు, బాసు, పురుషోత్తం, రమేష్, పాఠశాల సిబ్బంది సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్ వికలాంగ విద్యార్థులకు పతకాలు పంట

గరివిడి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



శ్రీరాంనగర్ స్త్రీ,శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగ పాఠశాల విద్యార్థులు ఆటల పోటీల్లో పతకాలు పంట పండించారు. గేమ్స్, క్రీడా పోటీలో 23 పతకాలు సాధించి పాఠశాల ఖ్యాతిని జిల్లాస్థాయిలో ఇనుమడింపజేశారు. విజయనగరం రాజీవ్‌గాంధీ స్టేడియంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో శ్రీరాంనగర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జయకేతనం ఎగురవేశారు. బాలుర పరుగు పందెంలో ప్రథమ, బాఇకల పరుగు పందెంలో ప్రథమ బహుమతులు సాధించారు. అలాగే ఆంగ్ జంప్ బాలురు, బాలికల విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించారు. తదితర అనేక విభాగాల్లో 23 పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. శ్రీరాంనగర్ వికలాంగుల పాఠశాల విద్యార్థులు గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పతకాలు సాధించడం పట్ల పాఠశాల బోధకులు పి.కుమార్, వ్యాయామ అధ్యాపకులు విద్యార్థులకు ఫేకర్ సిఈఎంఎస్ఎస్ శర్మ, స్త్రీ,శిశు సంక్షేమ కేంద్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ అభినందించారు.

## మలేరియాపై నిరంతర నిఘా



పార్వతీపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అన్ని కాలాలలో మలేరియాపై నిరంతర నిఘా ఉండాలని, అప్పుడే మలేరియా అదుపులో ఉంటుందని జిల్లా సహయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలో గల డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆశా మీటింగ్‌లో ఆశాలకు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లకు మలేరియా పట్ల అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రేడే రోజు ప్రజలకు పదే పదే చెప్పడం ద్వారా పారిశుద్ధ్యం పట్ల ప్రజలలో చైతన్యం తేవాలని జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర అన్నారు. ప్రతీ ఆశా దగ్గర మలేరియా టెస్ట్ కిట్లు, మందుల సిద్దంగా ఉంచాలని పిహెచ్‌సి వైద్యాధికారి ఐశ్వర్య సూచించారు. ఎఎన్ఎంలు గ్రామాలలో ఇంటింటి సందర్శనలు చేసినప్పుడు వారు అన్ని సమాచారాలతో పాటు జ్వరా కూడా ఎప్పటికప్పుడు అలా తీసి అదేచోట వారికి తగిన మందులు ఇవ్వడం ద్వారా వ్యాధి ఉధృతిని తగ్గించవచ్చున్నారు. తదుపరి ల్యాబ్‌ను సందర్శించి ఓపి రికార్డులు, పాజిటివ్ రికార్డులను తనిఖీ చేసి ఎల్.టి. ఆదిలక్ష్మికి తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ధనుంజయ , సి.హెచ్‌సి సూపర్ వైజర్ శ్రీనివాస , కృష్ణంరాజు, జయ తదితరులు పాల్గొన్నారు.

## కర్రివలస సిమ్మెంటు రోడ్డు పనులు ప్రారంభం

పాచిపెంట, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

వార్త ప్రభావం



కర్రివలస రహదారి నిర్మాణం పనులు హుటాహుటీన పంచాయతీరాజ్‌శాఖ అధికారులు, సర్పంచ్ ప్రతినిధి ప్రారంభించారు. ఇటీవల వార్తలో వెలువడిన శిథిలావస్థకు గురైన కర్రివలస రోడ్డు అనే వార్తకు స్పందించి పనులు ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా రహదారి నిర్మాణం కోసం అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేసిన కర్రివలస ప్రజలకు నేటికి మోక్షం కలిగింది. గ్రామ రహదారికి మహర్దశ కలిగింది. మరమ్మతులకు చేసుకుని ఏళ్ల తరబడి ప్రయాణీకులు, పాదచారులు నరకయాతన పడిన విషయం అందరికీ తెలిసిందే. కానీ ఇంతవరకు ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. 2000 సంవత్సరం నుంచి ఇంతవరకు రహదారి లేక ఇబ్బందులు పడుతూ వచ్చారు. గత ప్రభుత్వం హయాంలో ఈ రోడ్డు సిమ్మెంట్ రహదారి 250 మీటర్లు నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఉపాధి నిధులు మంజూరు చేశారని పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మర్రి ఉమామహేశ్వరరావు విలేకర్లకు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు దృష్ట్యా ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారని అందుచేత రహదారి నిర్మాణానికి రంగం సిద్ధం చేశామని పనులు వేగవంతంగా చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తొలుగుతాయని ఆయన విలేకర్లకు తెలిపారు. రహదారిని నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఉమమహేశ్వరకు కర్రివలస గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## శ్రీ శ్యామలాంబ తోబట్టువులకు పసుపు కుంకుమ

సాలూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



సాలూరు ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి కొంగు బంగారం శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ వచ్చే ఏడాది మే నెల 18,19,20 తేదీలలో జరిపించుటకు యువరాజు అనువంశిక దర్మకర్త విక్రమచంద్ర సన్యాసిరాజు, మంత్రి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ అలాగే పెద్దలు ఉత్సవ కమిటీ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం వర్మకర్త విక్రమ సన్యాసిరాజు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ శ్యామలాంబ అమ్మవారి అక్కా చెల్లెళ్లు అయిన శ్రీదేశమ్మ, శ్రీముత్యాలమ్మ, ఎ కొత్తమ్మ, శ్రీ బంగారమ్మతల్లి అమ్మవార్లకు పూర్వీకుల ఆదారం ప్రకారం పసుపు కుంకుమలు సమర్పించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టికూనిశెట్టి బీమా, అక్కిన అప్పారావు, కొనిసి చిన్ని, మండల ఈశ్వరరావు, అల్లు అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు అన్నదాతకు తిప్పలు

మక్కువ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు అరుగాలం కష్టపడి పండించిన పంటలు తడిసి పోవడంతో అన్నదాతలు నష్టపోయే పరిస్థితి నెలకొంది. వరి చేలు కోసినా, పండిన వరి చేను వర్షాల వల్ల దెబ్బతిన్న పరిస్థితి వచ్చింది. నూర్పిన వరి చేను కూడా తడిపోవడంతో మొలకెత్తి పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

## దివ్యాంగుల్లో ప్రతిభను వెలికి తీసి ఆత్మస్థైర్యాన్ని పూరించండి



మెరకముడిదాం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా వాళ్లలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిలో ఆత్మ స్థైర్యాన్ని పూరించాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.చం ద్రశేఖర్ అన్నారు. మండలంలో స్థానిక మండల పరషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు చదువుకోవడానికి, ఆర్థికంగా స్థిరపడటానికి ప్రభుత్వం సహయ అందిస్తోందన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం గ్రామ సర్పంచ్ బి.కన్నమ్మ, స్థానిక ఎంపిటిసి బి.గోపి, స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎల్లంనాయుడు, స్థానిక మాజీ ఎంపిటిసి పి.వి బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ఎంవిజిఆర్‌లో ప్యాకల్టీ డెవలప్‌మెంటు కార్యక్రమం

విజయనగరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక ఎంవిజిఆర్ కళాశాలలో మెకానిక్ ఇంజనీరింగ్ విభాగం ఎఐసిటిఈ –ఎటిఎల్ అకాడమీ సహకారంతో ఇన్నోవేటివ్ గ్రీన్ జనరేషన్, స్టోరేజ్ టెక్నాలజీస్‌పై ఆరు రోజుల ఆన్‌లైన్ల ప్యాకల్టీ డెవలప్‌మెంటు పోగ్రాం ప్రారంభించింది. ఈ కార్యక్రమం స్థిరమైన శక్తి, సాంకేతికతను, వినూత్న నిల్వ పరిష్కారాల్లో అధ్యాపకులకు పరిశోధకులకు పిజి విద్యార్థులకు పరిశ్రమ నిపుణులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకన్నారు. ఎఫ్‌డిపిపై కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.శివసుబ్రహ్మణ్యంచే ఆత్మీయ స్వాగతంతో సెషన్ ప్రారంభమైంది. ఆయన ఎఫ్‌డిపి లక్ష్యాలను వివరించి ప్రస్తుత శక్తి అవసరాల దృష్ట్యా ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెకానికల్ విభాగం డీన్ ఐఐటి తిరుపతి నుంచి వచ్చిన ప్రొఫెసర్ వి.అనిల్‌కుమార్ ప్రసంగించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమేష్ అటల్ అకాడమీకి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతు ఈ కార్యక్రమం అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. 200 మందికి పైగా అద్యాపకులు పరిశోధకులు పిజి విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేసే సేవ దైవ కార్యంగా భావించాలి

దత్తిరాజేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త



దివ్యాంగులకు చేసే సేవ దైవ కార్యంగా భావించాని ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు కూడా సామాజిక కుటుంబ వ్యవస్థలో ఒక బాగమేనని పలు చట్టాలు వారికి కల్పించిన హక్కులను అందరూ గౌరవించాలని జీవితంలో శారీరక మానసిక అంతరాలను దివ్యాంగులు ఎదుర్కొంటున్నారని వారికి చేదోడుగా ఉండాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. దివ్యాంగులను పాఠశాల చేర్పించే లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ స్కిల్స్ నేర్పించాలన్నారు. దివ్యాంగులను బాధ్యతగా తీసుకుని వారికి ప్రేమాభిమానులు పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



మక్కువ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళ వారం భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎంఈఓ పెంట సత్యనారాయణ హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ దివ్యాం గులను భవిత కేంద్రం పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధ హర్షించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం దివ్యాంగ పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వాలు ఎంతో సదుపాయాలు కల్పించాయని, రిజర్వేషన్లు కూడా ఉన్నాయన్నారు. శంకరరావు టీచర్ మాట్లాడుతూ దివ్యాం గులు ఎంతో ఉన్నత స్థానాల్లో ఉద్యోగాల్లో వివిధ రకాల హోదాలో పనిచేస్తున్నారన్నారు. ఎస్.సి స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.ప్రకాష్‌దొర, ఐఈఆర్‌టి సభ్యులు టి.సాయిలత, రవి దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### భారత వాలీబాల్ జూనియర్ మహిళా జట్టుకు

## జిల్లా క్రీడాకారిణి విజయలక్ష్మి ఎంపిక

నెల్లిమర్ల, డిసెంబరు 3 ప్రభాతవార్త



జిల్లా కు చెందిన వాలీబాల్ క్రీడాకారిణి ఎం.విజయలక్ష్మి భారత జూనియర్ వాలీబాల్ జట్టుకు ఎంపికయింది.ఆమె ఇప్పటికే అండర్ 16, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున పలు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించింది. ప్రస్తుతం విజయలక్ష్మి విశాఖ పట్నంలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ హాస్టల్‌లో ఉంటూ వాలీ బాల్ ఆటలో ఉన్నతస్థాయి శిక్షణ పొందుతున్నది. భారత జూనియర్ వాలీబాల్ జట్టుకు ఎంపికయిన క్రీడాకారులకు థాయిలాండ్ దేశంలో ప్రత్యేక శిక్షణ ఉంటుందని రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.వి.భగవాన్‌దాస్ వెల్లడించారు. భారత జట్టుకు ఎంపికయిన విజయలక్ష్మిని రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశాఖపట్నానికి చెందిన ఎంఎల్ఏ పివిజిఆర్ నాయుడు (గణబాబు)తో పాటు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టివి భగవాన్‌దాస్ విశాఖపట్నంలో సత్కరించి అభినందించారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు సూరిబాబు, కార్యదర్శి కెవిఎన్ రాజు (చిన్నారి), స్కూల్ గేమ్స్ పెడరేషన్ కార్యదర్శి కృష్ణంరాజు, స్పోర్ట్స్ హాస్టల్ కోచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ నగర పంచాయితీగా గుర్తింపునకు సహకరించాలి

నెల్లిమర్ల, డిసెంబరు 3 ప్రభాతవార్త :



బహిరంగ మలవిసర్జన రహిత నగర పంచాయితీ (ఒడిఎఫ్)గా నెల్లిమర్ల నగర పంచాయితీ గుర్తింపు పొందేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కమీషనర్ కె.అప్పలరాజు అన్నారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పంచాయితీలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్దులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు , పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు, వార్డు సభ్యుల నుంచి బహిరంగ మల మూత్ర విసర్జనా రహిత నగర పంచాయితీగా దృవీకరించి తీర్మానించడమైందని అన్నారు. నగర పంచాయతీని ఒడిఎఫ్ ప్లస్ నుంచి ఒడిఎఫ్ డబుల్ ప్లస్ గా గురి_ంపునకు ప్రయత్నిసు_న్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఇందుకు సహకరించాలని అన్నారు నగర పంచాయితీ పరిధిలో బహిరంగ మల మూత్ర విసర్జన చేసిన యెడల 500 రూపాయిల జరిమానాతో పాటు పది రోజుల జైలు శిక్ష గురికాకతప్పదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ తీర్మానంపై ప్రజలు సలహాలు, అభ్యంతరాలు ఉంటే 15 రోజుల లోపు నగర పంచాయితీ కార్యాలయంలో తెలియజేయాలని కమీషనర్ అప్పలరాజు సూచించారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల, డిసెంబరు 3 ప్రభాతవార్త

దివ్యాంగ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు యుఎస్ఎన్ మూర్తి, ఈపు విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఇఆర్‌టిలు ఎ.పురుషోత్తమనాయుడు, బెల్లాన అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఓఇలు మూర్తి, విజయ్‌కుమార్ మాట్లాడారు. దివ్యాంగుల పరిరక్షణ పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వారి పట్ల చిన్నచూపు చూపరాదని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.భవిత మెర్జిడ్ పాఠశాల హెచ్ఎం రాకేష్,ఉపాధ్యాయుడు కె.శివ కన్నబాబు ,ఐఇఆర్‌టిలు పురుషోత్తంనాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైసైకిల్‌ను పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్



విజయనగరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి :

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు ట్రైసైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు పాల్గొన్నారు.

టెండర్ ప్రకటన
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం, పార్వతీపురం మన్యం జిల్లా
R.C.No. 33/2024 తేది. 03-12-2024
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయమునకు అవసరమైన స్టేషనరీ మరియు ప్రింటింగ్ మెటీరియల్ 2024-25 సం॥నకు సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 04-12-2024 నుండి 11-12-2024 మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు స్వీకరించి అదే రోజు అనగా తేది. 11-12-2024 సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల లేదా వారి ప్రతినిధుల సమక్షములో Shield Tender లు తెరవబడును. గడువు తేది తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. తేదీ 11-12-2024 లోపు షెడ్యూల్స్ కొరకు దరఖాస్తు చేయగోరు అర్థీదారులకు తేదీ 11-12-2024 ము॥ 12గం॥ల వరకు షెడ్యూల్స్ సరఫరా చేయబడును. షెడ్యులు ఒక్కంటికి రూ. 50/- చొప్పున చెల్లించి షెడ్యులు పొందవలెను. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు.
సం/- కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం

# నేడు కొత్త రేషన్‌కార్డుల కొరకు అవగాహన సదస్సు

కంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



బుధవారం ఉదయం కంచిలి మార్కెట్‌యార్డు నందు కొత్త రేషన్‌కార్డులు, కొత్తపెన్షన్స్, కొత్త హౌసింగ్ స్కీమ్స్ కొరకు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని కంచిలి మండల తెలుగుదేశం పార్టీ, నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ వూనా రవికుమార్ తెలిపారు. కావున 31 పంచాయతీల నుంచి అత్యధికంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విధి విధానాలు క్షుణ్ణంగా తెలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకు పోవాలని దాని కొరకు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# నాటుసారాతో మహిళ అరెస్ట్



కంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కంచిలి మండలం సామంత రామచంద్రాపురం గ్రామంలో 150 నాటుసారా ప్యాకెట్లతో మహిళను అరెస్ట్ చేసినట్లు సోంపేట ఎక్సైజ్ సీఐ కె.బేబీ తెలిపారు. నాటుసారా అరికట్టే క్రమంలో మంగళవారం జరిపిన దాడుల్లో గ్రామానికి చెందిన సిరుగుడు నరసమ్మ 150 ప్యాకెట్లు, ఒక్కో ప్యాకెట్ 100 ఎం.ఎల్ చొప్పున 15 లీటర్లు ఆమె దగ్గరుండి స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బాసటగా ఎస్ఎస్ సేవా ఫౌండేషన్

కంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



దివ్యాంగులకు బాసటగా ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు నిలిచారు. ఈ మేరకు మంగళవారం కంచిలి మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి సప్పటి శివరాంప్రసాద్ నేతృత్వంలో భవిత కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రత్యేకఅవసరాల పిల్లలకు కావల్సిన వస్తు సామాగ్రిని ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయాలని అంగవైకల్యం లోపం కాదని మనోధైర్యంతో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నతమైన స్థానాలకు ఎదగవచ్చునని కొంత మంది అంగవైకల్యం ఉన్న మహాత్ముల జీవిత చరిత్రను తెలియజేసి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శివరాంప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు చేపడుతున్న సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలరావు, ఎంఈఓ చిట్టిబాబు, ఎస్ఎస్ సేవ ఫౌండేషన్ సభ్యుడు విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రత్యేక అవసరాల విద్యార్థులకు విద్య బోధించే ఉపాధ్యాయ సిబ్బంది చంద్రశేఖరంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధి బాధితునికి రూ.12వేలు ఆర్థిక సహాయం

కవిటి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండలం ఎర్రగోవిందపురట్టుగ గ్రామ కూడలిలో గల బుడంకాయల శ్రీనివాస్ గత నెల రోజులుగా బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక స్థోమత లేనందున, వారి కుటుంబ దీనావస్థతకు స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి యువజన సంఘం స్పందించి సుమారు 12వేల రూపాయలను అతని భార్య బుడంకాయల భూలక్ష్మీకి అందించి భవిష్యత్‌లో అండగా నిలుస్తామని తెలిపారు. యూత్ అధ్యక్షులు సీహెచ్ రమేష్, వ్యవస్థాపక అధ్యక్షులు ఈపరి రమణమూర్తి, పసుమర్తి ధర్మారావు, మద్ది రమణ, చెన్నూరు జగదీష్, సిహెచ్.అనిల్, కె.శ్రీనివాస్, పి.రాజు పాల్గొన్నారు.

# 30 ఎకరాల్లో క్యాబేజీ పంట నష్టం

## తుఫాన్ తెచ్చిన అపార నష్టం -లబోదిబోమంటున్న రైతన్నలు



వీరఘట్టం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంట చేతికి అందిన సమయంలో పెయింజల్ తుఫాన్ పుణ్యమా అంటూ వీరఘట్టంలో 30 ఎకరాలకు పైగా క్యాబేజీ పంట పూర్తిగా నాశనమైంది. గత ఐదు రోజులుగా అడపా దడపా వర్షం పడుతుండడంతో ఆ నీరు క్యాబేజీ పువ్వుపై పడి నిలబడ్డంతో పువ్వంతా చిత్తడి చిత్తడిగా మారి వాడిపోవడంతో పంట అంతా పూర్తిస్థాయిలో పాడైపోయింది. దీని కారణంగా క్యాబేజీ పంటను అమ్మేందుకు వీలు కాకపోవడంతో పంట పొలంలోనే వదిలేయవల్సిన పరిస్థితి దాపురించింది. ఇంటిల్లపాది కష్టపడిన పంట అంతా నేల పాలవ్వడంతో వారంతా కన్నీరు మున్నీరవుతున్నారు. కోట మురళి, కోట చంద్రమౌళి, కర్రి సావిత్రమ్మ, కోట గణపతి, జామి లక్ష్మీనారాయణ, కర్రి పరశురాము, కర్రి అప్పారావు, కర్రి నాగభూషణరావు తదితర రైతులకు చెందిన క్యాబేజీ పంట అంతా నేలమట్టం కావడంతో వారంతా లబోదిబోమంటున్నారు. [illegible] ఎకరాకు 40వేలు రూపాయలు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు. బాగా పంట పండి, రేటు బాగా కలిస్తే ఎకరాకు లక్ష రూపాయల వరకు వస్తుందని, ఖర్చులు పోను ఎకరాకు 60వేలు రూపాయల వరకు మిగులుతుందని వారు చెబుతున్నారు. నష్టపోయిన తమను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారాన్ని అందించి తమకు అండగా నిలవాలని వారు కోరుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు దృష్టి సారించి తమను ఆదుకోవాలని క్యాబేజీ రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఇరిగేషన్ అధికారులు పరుగులు

## నాగావళి నది నీటి చౌర్యంపై తనిఖీలు -విచారణ అధికారులకు విందు వినోదాలు ఏర్పాటు

రేగిడి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండలం సంకిలి ఇఐడి ప్యారి షుగర్స్ కర్మాగారం యాజమాన్యం నాగావళి నది నుంచి అక్రమంగా నాగావళి నీటి చౌర్యం చేస్తున్న విషయంపై ప్రభాతవార్తలో వెలువడిన కథనానికి జల వనరుల శాఖ అధికారులు మంగళవారం నాగావళి నదికి పరుగులు తీశారు. ఈ మేరకు డీఈ వై.గణిరాజు, జేఈ శంకరరావు, జి.కార్తీక్‌లు నాగావళి నది నుంచి కర్మాగారానికి నీరు వెళ్తున్న పంప్ షెడ్‌ను పరిశీలించారు. ఈ పరిశీలన తూతూ మంత్రంగానే జరిగింది. కర్మాగారం యాజమాన్యం నుంచి వీరికాకు ముందుగానే వీరితో రావడం జల వనరుల శాఖ అధికారులు ముందుగానే మాట్లాడటంతో వీరి దర్యాప్తును తూతూ మంత్రంగానే జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్కడికి వెళ్లిన 'ప్రభాతవార్త' అధికారులను నీటి చౌర్యంపై ప్రశ్నిస్తే సమాధానం పొంతన లేకుండా చెబుతున్నారు. వార్త ప్రచురించిన ముందు మాకు తెలియజేస్తూ మాట్లాడేవారమని సమాధానం ఇచ్చారు. నీటి చౌర్యంపై విచారణ జరుపకుండానే 2024 వరకు నీటి అనుమతులు ఉన్నాయని చెప్పారు. అనుమతులు అక్కడ కాదని, నీటి చౌర్యం ఉన్నాయా? ప్లో మీటర్ రక్షణ ఏర్పాటు ఉందా.. రోజువారి ఎన్ని గంటలు నీటిని సరఫరా చేస్తున్నారు... ఇతర సమస్యలకు అడిగితే వాటికి సమాధానం దాటవేశారు. తీరా 'ప్రభాతవార్త' అధికారులను ప్రశ్నిస్తే ఇంకా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయలేదని సమాధానం ఇచ్చారు. అలాగే పంపుషెడ్ వద్ద ఉన్న రన్నింగ్ మీటర్ ప్లో మీటర్ పైపులైన్లను పరిశీలించినట్లు తెలిపారు. ఈ దర్యాప్తు అధికారులు పూర్తి స్థాయిలో జరుపకపోవడంతో షుగర్ యాజమాన్యాన్ని కుమ్మక్కైనట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుదారుడు మాజీ సర్పంచ్ మెజార్టీ పాలక వర్గ సభ్యుడు కరణం శ్రీనివాసరావు సంకిలి సర్పంచ్ బుడుమూరు పట్టాభిరాం ఇద్దరూ వారిని ముందుగా నోటీసులు ఇవ్వకుండా దర్యాప్తు చేయడం ఎంత వరకు సమంజసమని ఫిర్యాదుదారులు ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికలు ఉన్నత అధికారులకు అందజేస్తామని హేళనగా జేఈ శంకరరావు బదులిచ్చారు. పరిశీలనకు వచ్చిన అధికారులకు 'ప్రభాతవార్త' నాగావళి నీటి చౌర్యంపై విచారణ కావాలని అడిగితే గంటల కొద్ది నిరీక్షించి విధంగా ఫోన్‌లో మాట్లాడారు. ఉంటే తీరా అధికారులు వచ్చినంత వరకు ఉంటే వాయిస్ ఇవ్వకుండా ప్యారీ షుగర్స్ గెస్ట్ హౌస్ నుంచి కార్యాలయానికి వెళ్లారు. ఫిర్యాదుదారులు శ్రీనివాసరావు, పట్టాభి ఇద్దరు నీటి చౌర్యంపై సరైన నివేదికలు ఇవ్వకుంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్థాయి వరకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**విచారణ అధికారులకు విందు కనువిందు:**

సంకిలి నాగావళి నది నుంచి ప్యారి షుగర్స్‌కు అనుమతులకు మించి నీటి చౌర్యం చేయడం పట్ల సంకిలి సర్పంచ్ పట్టాభి, మజ్జి రామమోహన్ మాజీ సర్పంచ్ మెజార్టీ పాలక వర్గ సభ్యుడు కరణం శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. డీఈ గణిరాజు, జేఈ శంకరరావు, కార్తీక్‌లు పరిశీలనకు వచ్చారు. తూతూ మంత్రంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం షుగర్స్ యాజమాన్యం గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విందు కనువిందులో పాల్గొన్నారు. వాస్తవంగా ప్రభాతవార్తలో వచ్చిన కథనం ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదు వలన జల వనరుల శాఖ అధికారులు విచారణకేసి వెళ్లాలి తప్ప షుగర్స్ యాజమాన్యం ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం చర్చనీయాంశం విరుద్ధం. కానీ ఈ విచారణ అధికారులు విందులో పాల్గొనడంతో షుగర్స్ యాజమాన్యంతో కుమ్మక్కైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విచారణ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదో వేచి చూడాల్సిందే.

# ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ఆముదాలవలస, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆముదాలవలస ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆముదాలవలసలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని అరికట్టాలంటే యువత పాత్ర చాలా ముఖ్యమని ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్‌మూర్తి అన్నారు. సోషల్ మీడియా విస్తరిస్తున్న నేటి కాలంలో విద్యార్థులు ఇటువంటి వాటిపై అవగాహన కలిగి, తమను తాము కాపాడుకోవడం మరియు గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చడం అవసరం అన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ లక్ష్యంతో ఆముదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సౌదీలో చిక్కుకున్న యువతను స్వదేశానికి రప్పిస్తాము: మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ఏజెంట్ల ద్వారా మోసపోయి సౌదీ అరేబియాలో చిక్కుకున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన 16 మంది యువకులు తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లతో ఈ అంశంపై చర్చించి తక్షణమేచర్యలు తీసుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని, ఎన్డీఏ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పరిశ్రమాభివృద్ధికి యువతలో నైపుణ్య శిక్షణ పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడతామని ఆయన సూచించారు.

# కళింగ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, డిసెంబర్ 3 ప్రభాతవార్త



కళింగుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. విజయవాడలో గొల్లపూడి బీసీ సంక్షేమ భవనంలో కళింగ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడుకు కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ చైర్మన్‌గా మంచి సంక్షేమాన్ని అందజేయాలని సూచించారు. ఎంతో ఉన్నతమైన స్థానాన్ని బాధ్యతగా గుర్తించి ప్రజలకు మరిన్ని సేవలు అందజేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి కాళింగులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ వైద్యులచే సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు

సీతంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కేజీహెచ్ వైద్యులచే సికిల్ సెల్ ఎనీమియా వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వైటీసీలో నిర్వహించిన సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలకు 20 సబ్‌ప్లాన్ మండలాల నుంచి ఈ పరీక్షలకు సుమారు 220 మంది రోగులు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారికి కేజీహెచ్ వైద్యులచే సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్ సర్టిఫికేట్ మంజూరు చేస్తారని తెలిపారు. ఆ సర్టిఫికేట్‌తో ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలు పింఛన్‌కు అర్హత పొందుతారని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈఓ పాలక నారాయుడు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, వెలుగు డిపిఎం రమణ, ఏటిడబ్ల్యూఓ మంగవేణి, సీఎంఓ చిరంజీవులు, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసమే ఆయుధం

## మండల వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

ఆముదాలవలస, డిసెంబర్ 3 ప్రభాతవార్త



వైకల్యం శరీరానికి మాత్రమే సంబంధించినదని, ఆత్మ విశ్వాసానికి మించిన ఆయుధం మరొకటి లేదని ఎంఈఓ 2 టింగ రాజు అన్నారు. మండల వనరుల కేంద్రంలో లూయీబ్రెయిలీ జన్మదినం సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజికంగా వారికి చేయూతను అందిస్తుందని తెలియజేశారు. ఈ అవకాశాలను తల్లిదండ్రులు గుర్తించి ఇటువంటి పిల్లలకు సేవలు అందేలా చూడాలని అన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కావల్సింది సానుభూతి కాదని, వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తే ఉన్నతంగా ఎదుగుతారని తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ప్రతిభావంతులు రాణిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీవీ రమణమ్మ, సహిత ఉపాధ్యాయులు పూజారి శ్రీధర్, ముత్యాలరావు, మల్లేశ్వరి, సిఆర్‌పిలు శ్రీనివాసరావు, నర్సింగరావు, చంద్రకళ, శైలజ, ధనలక్ష్మి, జ్యోతి, ప్రశాంత్, రమణ, అప్పారావు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ కష్టాలు

రాజాం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



రాజాం అంబేద్కర్ కూడలి నుంచి శ్రీనివాస్ థియేటర్, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఈ మార్గం వెంబడి చిన్నపాటి వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ప్రవేశిస్తుంటాయి. ఈ చిన్నపాటి మార్గంలోనే వ్యాపార సముదాయాలతో పాటు తోపడు బండ్లు, కూరగాయల వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ వ్యాపారాలు చేస్తుండడంతో అటుగా వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, స్థానికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఈ ట్రాఫిక్ సమస్యపై పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వ్యాపారస్తులు వాళ్లకు ఇష్టం వచ్చినట్లుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. తక్షణమే ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:




కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని జూనియర్ సివిల్ జడ్జి పి.ఫరీష్ కుమార్ కోరారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో కిడ్నీ రోగుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సత్యజ్యోత్స్న ఆసుపత్రి సూపరింటెండెంట్ దేవేంద్రరెడ్డిలు వైద్య సేవలందించారు. కిడ్నీ రోగులకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. డయాలసిస్ చేసుకుంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ కళ్యాణి, న్యాయవాదులు రమణయ్యరెడ్డి, సీతయ్యరెడ్డి, మనోజ్ సామంతో, కామేష్, ప్రసాద్, దక్కత కృష్ణమూర్తి, ప్రేమలత, రంగారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు.

# ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ మొబైల్ యాప్ ఐప్రుకి ఆదరణ

గార, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సురెన్స్, దాని సలహాదారుల కోసం ప్రత్యేకంగా అందించే మొబైల్‌యాప్, ఐప్రు ఎడ్జ్, హెచ్1 - ఎఫ్ వై 2025లో వారి ఉత్పాదకతలో 37 శాతం పెరుగుదలకు దారి తీసింది. ఫలితంగా వారికి అధిక ఆదాయం వచ్చింది. ముఖ్యంగా ఐప్రు ఎడ్జ్‌ని ఉపయోగించే 98.1 శాతం ఏజెంట్లకు అదేరోజు కమీషన్‌లు చెల్లించబడ్డాయి. ఎంపిక చేయబడిన డిస్ట్రిబ్యూటర్‌లకు అదే రోజున కమీషన్‌లను చెల్లించే మొదటి జీవిత బీమా సంస్థ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్. కంపెనీ 2లక్షలకు పైగా సలహాదారుల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు కంపెనీ యొక్క అగ్ర సలహాదారులలో దాదాపు 61 శాతం మంది ఇప్పుడు తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడంలో సహాయపడే యాప్‌ను చురుకుగా ఉపయోగిస్తున్నారు. ఈ మొబైల్‌యాప్ ఏజెంట్ల కోసం ప్రయాణంలో సైతం కార్యాలయంగా పనిచేస్తుంది. ఇది నిర్వాహక కార్యకలాపాల కంటే కొత్త వ్యాపార అభివృద్ధిపై దృష్టి పెట్టడానికి వారిని అనుమతిస్తుంది. ఐప్రు ఎడ్జ్ నిజ-సమయ కెవైసి ప్రామాణీకరణను సులభతరం చేస్తోంది. ఓసిఆర్ సాంకేతిక వినియోగదారులకు పేపర్‌లెస్ కొనుగోలు అనుభవాన్ని అందిస్తుంది. చిన్నపట్టణాలు మరియు గ్రామాల్లో ఉండే ఏజెంట్లకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీకాకుళం వార్త



# 108 వాహనానికి సుస్తీ... రోగులకు తప్పని పాట్లు

సీతంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



రోగులకు అత్యవసర సేవలు అందజేయవల్సిన 108 వాహనం మరమ్మతుకు గురైంది. దీంతో రోగులకు ఇబ్బందులు తప్పలేదు. సీతంపేట మండలానికి కేటాయించిన అంబులెన్స్ వాహనం మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొరాయించింది. ఈ వాహనం స్టార్ట్ చేయడానికి పైలెట్ ఎంత ప్రయత్నించినా స్టార్ట్ కాలేదు. దీంతో 108 వాహనం సిబ్బంది ఏరియా ఆసుపత్రికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో వాహనాన్ని నెట్టే ప్రయత్నం చేశారు. ఇంజన్ స్టార్ట్ కాలేదు. గతంలో కూడా కిడ్నీ రోగికి డయాలసిస్ చేయించడానికి బూర్జ మండలానికి చెందిన అంబులెన్స్ మరమ్మతులకు గురి కావడంతో వేరే అంబులెన్స్‌లో రోగికి తీసుకు వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడింది. తరచూ 108 వాహనాలు మరమ్మతులకు గురి కావడం పట్ల రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం 108 వాహన సిబ్బందిని వివరణ కోరగా శీతాకాలం కావడంతో బ్యాటరీ డౌన్ అయిపోయిందని అందువలన స్టార్ట్ కాలేదని సమాధానం ఇచ్చారు.

# పలువురును పరామర్శించిన ఎమ్మెల్సీ దువ్వాడ



కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండలం కన్నెవలస గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కాళ్ల గణపతి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడని తెలుసుకుని మంగళవారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో సంతబొమ్మాళి మండలం హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వాసుదేవు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చిన్నసాన గ్రామ సర్పంచ్ బోనెల యల్లయ్య సోదరుడు కుమారుడు క్యాన్సర్‌తో బాధ పడుతున్నాడని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో వైసీపీ కార్యకర్త నారాయణరావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దివ్వల మాధురి, కాళ్ల సహదేవ్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే లాభాలు

ఆముదాలవలస, డిసెంబర్ 3 ప్రభాతవార్త



చేపలు, రొయ్యలు పెంపకంలో శాస్త్రీయ విధానంలో పెంపకాలు చేస్తే తగిన లాభాలు పొందవచ్చనని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. ఆముదాలవలస పట్టణంలో గల కృషి విజ్ఞాన కేంద్రం చేపలు, రొయ్యలలో వచ్చే వ్యాధులు నిర్ధారణపై శిక్షణా కార్యక్రమాన్ని జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ఆర్థిక సహకారాంతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ విస్తరణ అధికారులకు చేపలు, రొయ్యలలో వచ్చే వ్యాధుల నిర్ధారణ నివారణ చర్యలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరులను సమగ్రంగా ఉపయోగించుకుని, నూతన పద్ధతులను అవలంభించాలని తెలిపారు. మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ చేపలలో వచ్చే వ్యాధులను గుర్తించడం చాలా కీలకమని, వ్యాధి నిర్ధారణ పద్ధతులను విస్తరణ అధికారులకు వివరించారు. క్షేత్రస్థాయిలో వ్యాధి నిర్ధారణ యాజమాన్య పద్ధతులపై అవగాహన ఉన్నప్పుడు రైతులకు నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు జిఎస్.రాయి, సునీత, హరికుమార్, కిరణ్, అనూష పాల్గొన్నారు.

# సౌదీలో చిక్కుకున్న కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకు రావాలి

## -కేంద్ర విదేశాంగ శాఖమంత్రిని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు

## -శ్రీకాకుళం జిల్లాలోని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని వినతి



శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఉపాధి నిమిత్తం విదేశాలకు వలస వెళ్లి మోసపూరిత యాజమాన్యాల చేతిలో చిక్కుకున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన కార్మికులను తిరిగి స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను ఢిల్లీలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి సౌదీ అరేబియా వెళ్లిన 22 మంది యాజమాన్యం మోసపూరిత వైఖరితో గత 2 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తినేందుకు ఆహారం సైతం లేకపోవడంతో అల్లాడుతున్నారని, శ్రీకాకుళం జిల్లాలోని బాధిత కుటుంబాలు సైతం ఎంతో ఆందోళనగా ఉన్నారని వివరించారు. సమస్యపై వెంటనే చొరవ కల్పించుకోవడంతో పాటు కార్మికులను క్షేమంగా స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే బాధితులకు సత్వర సాయం అందించేలా సౌదీలోని భారత ఎంబసీకి సమాచారం అందించాలని విన్నవించారు. దీనిపై జైశంకర్ సానుకూలంగా స్పందించారు.

# ల్యాబ్ టెక్నీషియన్ గొండు మురళి సస్పెన్షన్

కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలపై ఏసిబికి చిక్కి ల్యాబ్ టెక్నీషియన్ గొండు మురళిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి కళ్యాణ్‌బాబు మంగళవారం ప్రకటించారు. జలుమూరు మండలం బుడితి సిహెచ్‌సిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న మండలం దంత గ్రామానికి చెందిన మురళి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడి చేసి సుమారు రూ.50 కోట్లు అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేసింది. కోర్టు ఈయనకు డిసెంబర్ 12 వరకు రిమాండ్ విధించింది. ఈయన గత వైకాపా పాలనలో అప్పటి మంత్రి ధర్మాన కృష్ణదాస్‌కు ప్రభుత్వ పీఏగా పని చేశారు.

# హరిజనవీధిలో గోండెల రాము ఆకస్మిక మృతి



రాజాం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాజాం హరిజన పెద్దవీధిలో గోండెల రాము (50) తాపీమేస్త్రీ ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామంటూ ఇప్పుడు కుటుంబం రోడ్డున పడవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందుతున్నారు. మా పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# దివ్యాంగ పిల్లలపై ప్రేమ, సహనం చూపించాలి

## జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



శారీరక వికలాంగవాళ్లు ఎందులోనూ తక్కువ కాదని, వారికి ప్రేమతో, సహనంతో అన్నీ నేర్పితే సాధారణ పిల్లలు లాగానే అన్నీ నేర్చుకుని వృద్ధిలోకి వస్తారని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలతో పాటు వాళ్లకి వారి హక్కులు పొందడానికి మండల న్యాయసేవా సంఘం ద్వారా ఉచిత న్యాయ సహాయం కూడా అందుబాటులో ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు, అందరూ కూడా ఈ విభిన్న ప్రతిభావంతులు అభివృద్ధికి కృషి చేయాలని, అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్‌ను పారా ఒలింపిక్స్‌గా దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. మండల న్యాయవాద సంఘం అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి.గోవిదరావు, సహోపాధ్యాయులు ఎస్.తేజేశ్వరరావు, ఐఈడి రిసోర్సు ఉపాధ్యాయులు శరత్‌చంద్రిక,పాల్గొన్నారు

4 - 12pg 9 Cheli.qxd:4 - 12pg 9 Cheli.qxd 1/1/02 7:35 AM Page 1



# జాతీయ స్థాయి లేడీ మెజీషియన్

**ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చూపుతూ.. 'మాయాలేదు.. మంత్రం లేదు అంటూ మ్యాజిక్ చేయడం అందరికీ సాధ్యం కాదు. అలాంటి విద్యలో మహిళలు అరుదు. ఆ రంగంలో దూసుకు పోతున్నారు తణుకుకు చెందిన దండా లక్ష్మీదేవి ప్రసన్న. ఆమె ప్రయాణం గూర్చి తెలుసుకుందాం..**



బందువుల అబ్బాయి రాముతో 2011లో వివాహమైంది. ఇద్దరు పిల్లలు, మావారు వృత్తిరీత్యా ఇమెట్ ఆన్‌లైన్‌జన్ 20 మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నారు. పాటలు పాడటం, డ్యాన్స్ నేర్పించడం లాంటివి చేస్తుంటారు. మెజీషియన్ కూడా 'అల్‌రౌండర్ రాము' అని పిలుస్తారు. ఆయన స్ఫూర్తితో పాటలు పాడటం నేర్చుకున్నా. కొన్ని కార్యక్రమాలకు వ్యాఖ్యాతగానూ చేశా. ఒకసారి మావారితో కలిసి కేరళలో మ్యాజిక్ పోటీలకు వెల్ల ఆసాంతం చూస్తూ మైమరచిపోయారు ప్రేక్షకులు. అబ్బుం పడుతూ తాలూ, చప్పట్లతో ప్రశుసించారు. ఆ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి వారంతా పురుషుడి, మహిళలు ఎవరూ లేరు. నాకుటూ ఓ ప్రత్యేకత ఉండాలని చిన్నప్పట్నుంచీ సరిగ్గా భావించేదాన్ని అందుకు మ్యాజిక్‌గా తోచింది. నేర్చుకుంటానని మావారికి చెబితే... ప్రోత్సహించి శిక్షణ ఇచ్చారు. న్యూజిక్ అంటే ప్రేక్షకులని మాటల్లో పెట్టి... ఏదో ఒకటి చెబుతూ, వేయిస్తూ భ్రమలో నింపాలి. వారితో కేరింతలు, చప్పట్లు కొట్టాలి. నవ్వించాలి, ఆశ్చర్యంలో ముంచాలి. దీనికంతో ఏకాగ్రత, శ్రద్ధ అవసరం లేకుండా ఏమరుపాటుగా ఉన్నా నవ్వు పాంపురాం అందుకోసం నిత్యం ప్రాక్టీసు చేస్తానంటే మళ్లీ చేసినా చూసేవాళ్లకే కాదు, నాకూ బోర్ కొట్టేస్తుంది. అందుకని కొత్తవాటిని తరచుగా ప్రయత్నించా.

దీన్లో మెంటలిజం ప్రేక్షకులు తలచుకున్న అంకెను చెప్పడం, మ్యాజిర్ కుజ్యూరింగ్ వస్తువుల్ని మాయం చేయడం. పుట్టించడు, హెల్యూజశేషన్ మనిషిని రెండు భాగాలు చేసి భ్రమ కల్పించాను.. ఇతర ట్రిక్‌లతో ఒక షో రెండు గంటల పాటు సాగుతుంది. అయిదు ఇక్కడ నిజమైన మేకును సుత్తితో కొట్టి ముక్కులో పెట్టుకోవడమనేది జాతీయ స్థాయిలో ఏడుగురు మెజీషియన్లు మాత్రమే చేస్తుండగా అందులో ఏకైక మహిళను ఇప్పటిదాకా దేశవ్యాప్తంగా 300కు పైగా ప్రదర్శనలిచ్చాను. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి అమరావతి మ్యాజిక్ ఫెస్టివల్ 2023పైగా ప్రథమ, 2024 ఆధ్వర్యంలో ఉత్తదేశ్ ఆగ్రాలో ఈ సెప్టెంబరులో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతిని అందుకోవడం పెళ్లి తర్వాత పిల్లలూ, కుటుంబమే కాదు... ఉద్యోగ, వృత్తి జీవితాన్నీ నిర్మించుకోవచ్చు. కృషి పట్టుదల శ్రమ చేయాలనే తపన తోనైతే మీ జీవితంలోనూ ఏదో ఒక మ్యాజిక్ జరుగుతుంది

# ప్రతికూల పరిస్థితులను దాటుకొని..

**తండ్రి కాంట్రాక్టు ఉద్యోగి. తల్లి దినసరి కూలీ. ఆ ఇంట పుట్టిన ఆడపిల్ల ఆశలకు రెక్కలు తొడిగే ప్రసక్తే ఉండదు. కానీ, సాధించాలనే పట్టుదల ఉంటే.. ప్రతికూల పరిస్థితులను దాటుకొని అనుకున్న లక్ష్యం అందుకోవచ్చుని నిరూపించింది మాసిపెద్ది సుప్రీత. కఠోర సాధనతో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్‌గా ఎంపికైంది. పెద్దపల్లి జిల్లా గోదావరిని కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన సునీత ఎందరికో ఆదర్శం. సింగరేని పొలిమేరల నుంచి దేశ సరి హద్దుల వరకు సాగిన సుప్రీత ప్రయాణం గూర్చి తెలుసుకుందాం..**





నాకు చిన్నప్పటి నుంచి సైన్యంలో పనిచేయాలనే కోరిక ఉండేది. దేశ రక్షణలో భాగం కావాలని భావించేదాన్ని. కానీ, ఆశలు ఉంటే సరిపోదు. అందుకు తగ్గ వ్యవస్థ ఉండాలి కదా! మా నాన్న రవీందర్‌రావు ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగి. అమ్మ రజిత ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో యూరియా ప్రొడక్షన్ ప్లాంట్‌లో రోజుకూలీగా పనిచేసేది. మేం ముగ్గురం. నేను, ఒక అన్న, తమ్ముడు. నా బాల్యం గోదావరిఖనిలో సాగింది. పదో తరగతి వరకు అక్కడే చదువుకున్నా. ఇంటర్ హనుమకొండలో చదివాను. కరీంనగర్‌లో డిగ్రీ చేశాను. అమ్మానాన్న ఇద్దరూ కష్టపడినా చాలీచాలని సంపాదనే! నా చదువు వారికి భారం కావొద్దని.. ఓ ప్రైవేట్ దవాఖానలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదివాను.డిగ్రీ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాను. ఇంకా చదువుకోవాలని ఉండేది. అయితే, చిన్నప్పటి నుంచి సైన్యంలో చేరాలనే తపన ఉండటం వల్ల.. దానికి తగ్గట్టుగా శారీరకంగా ఫిట్‌గా ఉండటం అలవాటు చేసుకున్నా! సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ వచ్చింది. కష్టపడి ప్రిపేర్ అయ్యాను. అలా బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. 2023 అక్టోబర్ నుంచి భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దుల్లో పశ్చిమ్‌బెంగాల్ రాష్ట్రం బైకుంఠపుర్‌లో ఏడాదిపాటు శిక్షణ సాగింది. గత నెల 25న బీఎస్ఎఫ్ జవానుగా విధుల్లో చేరాను. భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 91వ బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తున్నా! చిన్నప్పటి నుంచి దేశ రక్షణలో భాగం కావాలన్న నా కల నెరవేరింది. ఆడపిల్ల కాలేజీ నుంచి రావడం అరగంట ఆలస్యమైతే కంగారుపడుతున్న రోజులు ఇవి! ఇలాంటి పరిస్థితుల్లో మా తల్లిదండ్రులు నా వెన్నుతట్టి ప్రోత్సహించారు. నా ప్రయాణం మరెందరికో ఆదర్శంగా ఉంటుందని నమ్ముతున్నా! ఎంతో కష్టంతో నా కల నెరవేరింది. విధి నిర్వహణలో నా సత్తా చాటుతానన్న విశ్వాసం ఉంది! □

# బిడ్డ ఎదుగుదల కోసం..



**ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అయితే ఆహార నియమాలతోపాటు ఆమె ఎదుర్కొనే పరిస్థితులు కూడా బిడ్డ మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి.** ఎందుకంటే వివక్ష, పక్షపాతం, భిన్న సంస్కృతిలో జీవించటం.. వంటివన్నీ మహిళల మెదడుపై ప్రతికూల ఫలితాలు చూపిస్తాయట. అంతేకాదు కుంగుబాటు, దిగుజారిన సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఒత్తిడి, బాల్యంలో హింసను ఎదుర్కోవడం.. వంటివి వాళ్లను తీవ్రంగా కలచివేస్తుంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఉన్నస్త్రీలకు పుట్టిన శిశువుల మెదడులో నాడులమధ్య అనుసంధానం బలహీనంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇవి భవిష్యత్తులో అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయట. అందుకే ఎలాంటి గడ్డు పరిస్థితిలోనైనా గర్భిణులు ధ్యానం, వ్యాయామం చేయడం వంటి వాటిద్వారా మనసును ఎంత ప్రశాంతంగా ఉంచుకోగలిగితే పాపాయి అంత ఆరోగ్యంగా ఉంటుంది. □

# ముడతలకు చెక్ !

ముఖంపై ముడతలకు నిద్రలేమి, ఒత్తిడి కారణం అవుతున్నాయి. సొగసు.. చిన్నవయసులోనే ముఖం చాటేస్తున్నది. అయితే.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యకరమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.

ముడతలకు చెక్ ! వస్తే.. తప్పకుండా సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోవాలి. ముఖంపై సూర్యరశ్మి నేరుగా పడకుండా చూసుకోవాలి. సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు.. చర్మాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి, చలికాలంలో కూడా ఎస్‌పీఎఫ్ 30కిపైగా ఉండే లోషన్‌ను రాసుకోవాలి.



పొడిచర్మం ఉంటే.. ముడతలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, తరచూ ముఖాన్ని కడుక్కుంటూ ఉండాలి. దీనివల్ల దుమ్మూధూళితో మూసుకుపోయిన స్వేద రంధ్రాలు తెరుచుకుంటాయి. చర్మం కాంతిమంతం అవుతుంది. ముఖం తేమగా ఉండేందుకు మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి.

ఒత్తిడిని తగ్గించే వ్యాయామాలు చేయాలి. నిత్యం ఏదో ఒక వ్యాయామం చేయడం వల్ల నిద్ర బాగా పడుతుంది. శరీర ఆరోగ్యంతోపాటు చర్మ సౌందర్యమూ మెరుగుపడుతుంది. వ్యాయామం వల్ల ఎండార్ఫిన్స్ లాంటి ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసోల్ లాంటివి తగ్గుతాయి. దీంతో చర్మంపై ముడతలు తొందరగా ఏర్పడవు.

ప్రతిరోజూ ఎనిమిది గంటలు నిద్రపోవాలి. కంటి నిండా నిద్రవల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మానికి కావాల్సినంత సాంత్వన లభిస్తుంది. □

# రైస్ వాటర్‌తో నైస్‌గా..



పిల్లలల్లో మలబద్ధకం తగ్గాలంటే.. పిల్లల్లో శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. ఎంతసేపూ కదలకుండా ఒకే చోట కూర్చోవడం, గంటల తరబడి గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల స్థూలకాయం వంటి సమస్యలే కాదు. మలబద్ధకం కూడా వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ప్రస్తుతం చాలామంది చిన్నారుల్లో తలెత్తే ఈ సమస్యకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలేంటో తెలుసుకుందాం..

కారణాలివేనా? పిల్లల్లో మలబద్ధకం సమస్య రావడానికి కొన్ని కారణాలంటున్నారు నిపుణులు

- శారీరక శ్రమ లేకపోవడం/ ఆటలాడకపోవడం/ ఎక్కువసేపు కదలకుండా ఒకే చోటు కూర్చోవడం..
- నీళ్ల సరిగ్గా తాగకపోవడం, ద్రవ పదార్థాలు తీసుకోకపోవడం..
- . జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం
- రాత్రిపూట ఆలస్యంగా తినడం అర్ధరాత్రి వరకు మేల్కోవడం.
- నిద్రలేమి.

జీవక్రియల పనితీరు మందగించడం.

**ఈ చిట్కాలతో మేలు..**

- ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్ల పిల్లలతో తాగించాలి. రుచి కోసం టీస్పూన్ తేనె, నిమ్మ రసం కూడా కలిపి అందించవచ్చు.
- . రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడు పునే తినిపించాలి.
- రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడుపునే తినిపించాలి.
- .ఇంగువను పేస్ట్‌గా తయారుచేసుకుని పిల్లల బొడ్డు చుట్టూ సవ్యదిశలో రాయాలి. దీనివల్ల వారిలో అజీర్తి సమస్యలేవైనా ఉంటే దూరమవుతాయ!
- .పచ్చి ఆహార పదార్థాలను పిల్లలు జీర్ణం చేసుకోలేరు. కాబట్టి వారికి ఉడకబెట్టిన, వండిన ఆహార పదార్థాలను అందించాలి.
- పిల్లలకు అందించే ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, నూనెల మోతాదును బాగా తగ్గించాలి.
- పిల్లలతో వివిధ రకాల వ్యాయామాలు చేయడంతో పాటు ఆటలాడేలా వారిని ప్రోత్సహించాలి. నడక, పరుగు, జాగింగ్.. వంటివీ మంచివే
- అయితే ఈ చిట్కాలు పాటిస్తున్న పిల్లల్లో మలబద్ధకం సమస్య తగ్గుముఖం పట్టకపోతే.. పిల్లల వైద్య నిపుణులను సంప్రదించి వారికి తగిన చికిత్స అందించడం మంచిది. □

# పాలకూరతో పదిలాభాలు

ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో పాలకూర్దది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే పద్ది అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో పాలకూర్దది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే పద్ది అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.



**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

**కాల్షియం:** మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది.

**ఫైబర్:** జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్‌కు సాటి ఏదీ లేదు. మలబద్ధకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది.

**పొటాషియం:** శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది. ముఖ్యంగా.. పోస్ట్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది అత్యవసర పోషకం. 100 గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

ఫోలెట్: పిల్లల కోసం ప్రయతిస్తున్నవారికీ, గర్భిణులకూ ఫోలెట్ ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి. శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధిలోనూ ఇది కీలకంగా ఉంటుంది. 100 గ్రాముల పాలకూరలో 165 మైక్రో గ్రాముల ఫోలెట్ లభిస్తుంది.

**విటమిన్ ఎ:** కంటి చూపును మెరుగుపరచడం, చర్మాన్ని మెరిపించడంలో విటమిన్ ఎ కీలకం. జుట్టు పెరుగుదలకూ సాయపడుతుంది. కాబట్టి, అందాన్ని కాపాడుకోవాలంటే.. పాలకూరను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే! 100 గ్రాముల పాలకూరలో 141 మైక్రో గ్రాముల విటమిన్ ఎ అందుతుంది.

**విటమిన్ సి:** గొప్ప యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి.. గాయాలను నయం చేయడంలో సాయపడుతుంది. అయితే, పాలకూరను ఎక్కువసేపు మరిగిస్తే.. అందులోని విటమిన్ సి ఆవిరైపోతుంది. అందుకే, సలాడ్ రూపంలో తీసుకోవడం మంచిది. 100 గ్రాముల పాలకూర ద్వారా 28.1 మిల్లీ గ్రాముల విటమిన్ సి అందుతుంది.

**విటమిన్ కె :** వెన్నునొప్పి, జుట్టు రాలడం అతివలను ఎక్కువగా వేధించే సమస్యలు. వీటిని నివారించడంలో విటమిన్ కె.. ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 482.9 మైక్రో గ్రాముల విటమిన్ కె శరీరంలోకి చేరుతుంది.

**సోడియం:** కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు బాగుండాలంటే.. శరీరంలో కావాల్సినంత సోడియం ఉండాలి. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే.. తీవ్రమైన తలనొప్పి, కండరాల బలహీనత వేధిస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

**మెగ్నీషియం:** హార్మోన్ల నియంత్రణ మొదలుకొని ఎముకల ఆరోగ్యం వరకు అన్నిటినీ మెగ్నీషియం క్రమబద్ధీకరిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకోవడం ద్వారా 79 మైక్రో గ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. □

# గాజుని సులువుగా మెరిపిద్దాం !



ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటి తో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రంఅజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.

. గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్, లేదాకుచ్చుల నరబిష్‌తో శుభ్రపరిస్తే సరి.

. గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.

. కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు. గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహార పదార్థాలు,తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవు తాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు. □

# పరమ గురువు

మన సనాతన మతాన్ని వేదమతం అంటారు. ద్వైతులైనా, అద్వైతులైనా, విశిష్ట అద్వైతులైనా, వైష్ణవులైనా, శైవులైనా, మరెవరైనా వేదాలపై ఆధారపడినవారే. అందుకే వేదరక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది. అందువల్ల పరమగురువు చంద్ర శేఖరేంద్ర సరస్వతీస్వామివారు ఒకసారి ఇలా చెప్పారు. బ్రాహ్మణుడు వేదరక్షణకై దివిటీని ధరించాలి. ఈ దీపపు వెలుగులను నలుమూలలా ప్రసరింపచేయాలి. మీ నుండి ధనాన్ని తీసుకోవటం వల్ల నేను హితోపదేశం చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. కనకాభిషేకాలు, పీఠారోహణ ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు.



ఇక వేదమే లేకపోతే మఠం ఎక్కడ? మఠాధిపతి ఎందుకు? వీటిని చేయడానికి బదులు వేదరక్షణకై ఎలాంటి పనులు చేయాలో ఆలోచించండి. అటి కార్యక్రమాలే నాకు నిజమైన కనకాభిషేకం. నగరాలలో భజన కార్యక్రమాలు, జీర్ణాయాలు ఉద్ధరణలు, పురాణ ప్రవచనాలు బాగా సాగుతున్నాయి. అన్నిటికీ మూలమైన వేదమనే వేరును రక్షించకపోతేఎలా? వేదంలోఉన్న వేదాంతానికే చూసి ఆశ్చర్యపడుతున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. ఈ సంస్కృతి, ప్రపంచ సంస్కృతికి గల పోలికలను చూసి ఇది అన్ని సంస్కృతులకు మూలమని తెలియపరుస్తున్నారు. అట్టి దీనిని నిర్లక్ష్యం చేస్తే ఎలా? దీనివల్ల స్వామి వారికి వేద రక్షణ పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుంది కదా. జన్మనిచ్చిన మాతను, భూమితను, గోమాతను, వేదమాతను అన్నిటినీ నిర్లక్ష్యం చేస్తున్నాం. చివరకు ఏమవుతుందో! దైవమే రక్షించుగాక !

**- రాచమడుగు శ్రీనివాసులు.**

**ఆధ్యాత్మికం**

**చెలి చిట్కా**

కరక్కాయపొడి, బచ్చలిఆకు, వట్టివేళ్ళు, మందారచెక్కు ఆక్రూట్‌పప్పుకు, అల్‌మండ్ అయిల్ కలిపి ముద్దగానూరి జుట్టు అంతా పట్టంచి ఒకటిన్నర గంటకాలం తర్వాత స్వచ్ఛమైన శీకాయతో జుట్టును శుభ్రం చేయాలి. అన్నిటికన్నా ముఖ్యమైన విటమిన్‌లు, ప్రోటీన్‌ల ఆమారము తీసుకోవాలి.

# పిల్లలను సమానంగానే చూస్తున్నారా?



ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూగా వినేది. 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే.. ల తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చు కోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు. అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి. ల పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొప్పులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధరణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □

తెర

# 'పుష్ప 2' వైల్డ్ ఫైర్ జాతర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా డిసెంబర్ 5వ తేదీన భారీ అంచనాలతో పుష్ప2 ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో జంటగా నటిస్తూ సుకుమార్ దర్శకత్వంలో దేవిశ్రీప్రసాద్ సంగీత అందిస్తున్న చిత్రంఇది. ప్రొడక్షన్ డిజైనర్స్ రామకృష్ణ, మోనిక అల్లుఅర్జున్ సినిమాగా కాకుండా తెలుగు సినిమాగా ప్రపంచవ్యాప్తంగా రూల్ చేయబోతుంది అన్నారు. దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. పుష్ప1 సమయంలో బన్నీతో నార్త్ ఇండియాని వదలకు అక్కడ నీకోసం ఎంతోమంది అభిమానులు ఉన్నారు అని, ఇప్పుడు మూడు సంవత్సరాల తర్వాత పుష్ప 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి ప్రమోషన్స్ అవసరం లేనంతగా క్రేజ్ ఉంది అన్నారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ,



పుష్ప అనేది దేశవ్యాప్తంగా ఒక బ్రాండ్ అయిపోయింది. పుష్ప ప్రపంచం అంతటా వైల్డ్ ఫైర్‌గా హిట్ కొడుతుంది అంటూ ముగించారు. దర్శకుడు బుచ్చి బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం.సాధారణంగా సినిమాకు సంబంధించి ఒక ఈవెంట్ చేశామంటే అది ఆ సినిమా గురించి ప్రజలందరికీ తెలియాలి అని అన్నారు. అల్లుఅర్జున్ కుమారుడు అల్లుఅయాన్ మాట్లా డుతూ, నమస్కారం, అందరూ ఎలా ఉన్నారు? మీకు అందరికీ పుష్ప చాలాబాగుంటాది ఇంకా తగ్గేదెలే అన్నారు. నటి అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ, అందరికీనమస్కారం. పుష్పవిషయానికి వస్తే ఎక్కడ తగ్గేదేలే అనే విధంగా ఉందిఅన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, నేను ఒకవారంరోజులక్రితం సినిమా చూడటం జరిగింది. చూసి ఇంటికి వెళ్ళిన తర్వాత నా భార్య ఎందుకు మొహం ఇంత వెలిగి పోతుంది అనిఅడిగారు. మగధీర ముందు మీ మొహం ఎంత వెలిగిపోవడం చూశాను. మళ్లీ ఇప్పుడు చూస్తున్నాను అని ఆమె అన్నారు. మాట్లాడుతూ, ఈచిత్రంలో పనిచేసిన అందరికీ ఈ 5యేళ్లు జీవితంలో మంచి జర్నీగా గుర్తుండిపోతుంది. చిత్రంలో పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ మా ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, మీ అందరి ముందు ఇలా మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన అందరికీ నమస్కారం. పుష్ప ది రూల్ సినిమా ఒక

# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెం టెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహి స్తున్నారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. టీజర్ చూసిన సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ పుష్ప 2 ఈవెంట్‌లో అప్రిషియేట్ చేశారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ డైరెక్టర్ రాహుల్ ది గర్ల్ ఫ్రెండ్ టీజర్ చూపించాడు. రశ్మిక పర్ఫార్మెన్స్, క్లోజప్ షాట్స్, ఎక్స్ ప్రెషన్స్ చాలా బాగున్నాయి. రాహుల్ తన యాక్టర్స్ ను బాగా సెలెక్ట్ చేసుకుంటాడు. అని అన్నారు. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌లో ఉంది. నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు, టెక్నికల్ టీమ్, సినిమాటోగ్రఫీ: కృష్ణన్‌వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్: ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ: వంశీ కాక, జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని, ఎంటర్‌టైన్ మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలి నేని, విద్యకొప్పినీడి,రచన, దర్శకత్వం:రాహుల్ రవీంద్రన్.



# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్ రిలీజ్

విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హ్యాట్రిక్ మూవీ. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్లు మేకర్స్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ విడుదల చేయడంతో ప్రారంభమయ్యాయి. గోదారి గట్టు లీడ్ పెయిర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా అలరించిన రొమాంటిక్



ట్రాక్. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్‌లో హ్యూమరస్ ఆర్గ్యుమెంట్స్‌ని హైలైట్ చేస్తుంది. ఈ పాట జానపదం టచ్‌ని కలిగి ఉంది, భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసు కొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ భార్య భర్తలుగా బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. గోదారి గట్టు సాంగ్ సినిమా మ్యూజికల్ ప్రమోషన్‌లకు బ్లాక్‌బస్టర్ బిగినింగ్‌అందిస్తూ ఆల్బమ్‌లోని తర్వాతి పాటలపై అంచనాలు పెంచింది. షూటింగ్ పూర్తి కావస్తున్న ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రా నికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మి రాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీశేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా, మార్కెటింగ్: నాని.




# ఈ నెల 20న థియేటర్లకు 'యుఐ ది మూవీ'

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ యుఐ ది మూవీ చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్, వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. మేకర్స్ వార్నర్‌తో ముందుకు వచ్చారు, ఇది మూవీ వరల్డ్‌లో ఒక గ్లింప్స్‌ని అందిస్తోంది. కథ 2040 సంవత్సరంలో జరుగుతుంది, గ్లోబల్ వార్మింగ్, కొవిడ్-19, ద్రవ్యోల్బణం, ఏఐ, నిరుద్యోగం, యుద్ధం యొక్క నిరంతర ముప్పు అస్తవ్యస్తమైన, బాధాకరమైన సమాజానికి దారితీస్తాయి. వినాశకరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, సామాజిక విభజనలు పాతుకుపోయాయి. కులం, మతం, సంఘర్షణ, విభజన మూలాలుగా వ్యక్తుల జీవితాల మారుస్తాయి. ఈ డిస్టోపియన్ వరల్డ్‌లో ఉపేంద్రనియంతగా కనిపించారు. మార్పు కోసం, న్యాయం కోసం, మంచి భవిష్యత్తు కోసం కష్టజీవుల నిరసనలకు దిగుతారు. ఇప్పుడు పవర్ ఫుల్‌గా ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర రూత్ లెస్‌గా కనిపించారు. కథకథనంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ఉపేంద్ర మరో వినూత్నమైన కాన్సెప్ట్‌తో ఆకట్టుకునేలా ప్రెజెంట్ చేశారు. వార్నర్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూపుతుంది. హెచ్‌సి వేణుగోపాల్ క్యాప్చర్ చేసిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అజనీష్ బి లోక్‌నాథ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పర్ఫెక్ట్ మూడ్ సెట్ చేసింది. ఆర్ట్ డైరెక్షన్ శివ కుమార్ జె, విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్ రోనా ఫేమ్) పర్యవేక్షి స్తున్నారు. ఈ చిత్రంలో రీష్మా నానయ్య, మురళీ శర్మ, సన్నీలియోన్, నిధి సుబ్బయ్య, సాధు కోకిల, మురళీ కృష్ణ, ఇంద్రజిత్ లంకేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్లింప్స్‌లో అనౌన్స్ చేసినట్లుగా యుఐ మూవీ డిసెంబర్ 20, 2024న విడుదల అవుతుంది.



# 'కన్నప్ప' టీంలో మంచు విష్ణు వారసులు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన కన్నప్ప చిత్రం నుంచి వస్తున్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. అత్యంత భారీ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ అయిన ఈ కన్నప్ప ఏప్రిల్ 25, 2025న విడుదల కానుంది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతీవారం ఓ అప్డేట్ ఇస్తామని మేకర్లు ఇది వరకు ప్రకటించారు. ఇందులో భాగంగా విష్ణు మంచు పిల్లలు అరియానా మంచు, వివియానా మంచు ఫస్ట్ లుక్‌లను విడుదల చేశారు. అంతే కాకుండా విష్ణు మంచు కవల కుమార్తెల పుట్టిన రోజులు కావడం కూడా విశేషం. ఈ పోస్టర్‌లో పిల్లలిద్దరూ గిరిజన వేషధారణలో చాలా డిఫరెంట్‌గా కనిపిస్తున్నారు. శ్రీ కాళహస్తి పురాణ కథ ప్రాముఖ్యతను చాటి చెప్పే పాటలో కనిపించనున్నారు. పాట పాడినా, నృత్యం చేసినా, ఇది శివుని కోసం అని ఈ పోస్టర్‌లో చూపించారు.



ఈ మేరకు విష్ణు మంచు పోస్ట్ చేస్తూ.. పుట్టినరోజు సందర్భంగా నా కుమార్తెల ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ క్షణంలో నా హృదయం గర్వంతో ఉప్పొంగుతోంది. నా చిన్ని తల్లులు తెరపై సృష్టించే మ్యాజిక్‌ను చూసేందుకు నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాన్ను అని అన్నారు. ఇది వరకు కన్నప్ప నుంచి అవ్రామ్ లుక్‌ను కూడా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మోహన్ బాబు, శరత్ కుమార్, అర్పిత్ రాంక, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, ముఖేష్ రిషి, సప్తగిరి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు.

# ముందస్తు జైలు కోసం ఆర్జీవీ ట్రయల్స్

యేడాది క్రితం తను చేసిన సోషల్ మీడియా పోస్టుపై ఏపీలోని అనేక చోట్ల కేసులు నమోదు కావడంపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. తన అరెస్ట్ విషయంలో ఒక సెక్షన్ మీడియా అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని ఆయన అన్నారు. తనపై నమోదైన కేసులు ఉద్దేశపూర్వకంగా ఉన్నాయనే అనుమానంతోనే ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నానని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఈ ప్రెస్‌మీట్‌లో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, మనది ఫ్రీ వరల్డ్. వ్యంగ్యం అనేది మీడియా సహా ప్రతి చోటా ఉంటుంది. ఇప్పుడున్న సోషల్ మీడియా ఓపెన్ చేస్తే వందలాది మీమ్స్ కనిపిస్తాయి. నేను ఏడాది క్రితం చేసిన పోస్ట్ కూడా అలాంటిదే. అయితే ఏడాది తర్వాత ఒక వ్యక్తి మేలుకుని నాపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చాడు. ఆ తర్వాత ఈ ఒకే పోస్ట్ ను కారణంగా చూపుతూ ఏపీలోని అనేక చోట్ల కేసులు నమోదు అయ్యాయి. ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నదే అనే అనుమానంతో నేను ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నాను. ఇంతవరకు పోలీసులు నన్ను అరెస్ట్ చేస్తున్నట్లు కూడా ప్రకటించలేదు. ఇంతలో ఒక సెక్షన్ మీడియా సంస్థలు వర్మను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని, వర్మ భయపడి పారిపోయాడని న్యూస్ టెలికాస్ట్ చేస్తూ వస్తున్నాయి. ఇదే మీడియా సంస్థ లు అనేక ప్రోగ్రామ్స్ నాయకుల మీద, ఇతరుల మీద నెగిటివ్ గా చేస్తుంటాయి. మొదటి సారి పోలీసులు సంప్రదించినప్పుడు నేను అందుబాటులో లేను. రెండోసారి కూడా ఇంకాస్త సమయం కావాలని అడిగాను. కావాలంటే వర్చువల్ గా వీడియోలో మీతో మాట్లాడుతాను అని చెప్పాను. కోవిడ్ టైమ్ నుంచి వర్చువల్ చాలా కేసుల్లో విచారణలు జరుగుతున్నాయి. నేను అప్లై చేసుకున్న ముందుస్తు బెయిల్ విషయంలో జ్యుడిషియల్ ప్రాసెస్ జరుగుతోంది. నేను పొలిటికల్ మూవీస్ మానేస్తా అని చెప్పింది అక్కడ జరిగే సెన్సార్ ఇబ్బందులువల్ల ఏడాదిపాటు ఆ సెన్సార్ కోసం వెయిట్ చేయడం చిరాకుగా ఉండి పొలిటికల్ బేస్డ్‌మూవీస్ రూపొందించను అని చెప్పాను. నేను ఏదైనా పోస్ట్ చేస్తే నన్ను, నా ఫ్యామిలీని తిడుతూ వందల కామెంట్స్, మీమ్స్ వస్తాయి. పత్రికల్లో వచ్చే కార్టూన్స్ ఎవరో ఒక నాయకుడి మీద సెటైర్ వేసేవి. ఇది దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతోంది. నేను చేసిన పోస్ట్‌లో అర్థం మీకు ఒకలా, నాకు ఒకలా కనిపించవచ్చు. అది ఎవరి వ్యక్తిగత దృష్టి కోణాన్ని బట్టి ఉంటుంది.







# 'వెల్‌కమ్ టు ఆగ్రా' బాలీవుడ్ మూవీ షూటింగ్

దాదాపు 1250 సినిమాలకు పైగా నటించిన అలీ కెరీర్‌లో హీరోగా 52 సినిమాల్లో నటించారు. భారతదేశంలోని అన్ని భాషల్లో అలీ తనదైన శైలిలో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. మ్యాడ్ ఫిలిమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఆశిష్ కుమార్ దూబే రచించి దర్శకత్వం వహిస్తున్న సినిమా వెల్‌కమ్ టు ఆగ్రా. ఈ సినిమా ప్రారంభోత్సవంలో భాగంగా ముహూర్తపు సన్ని వేశాల్ని ముంబైలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా నటుడు అలీ మాట్లాడుతూ, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా కేంద్రంగా జరిగే ప్రేమకథ ఈసినిమా. ఈ సినిమాలో మెయిన్ రోల్‌లో నన్ను ఎన్నుకున్నందుకు నిర్మాతకు, దర్శకునికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నా. గతంలో అనేక సినిమాల్లో సల్మాన్‌ఖాన్ పక్కన అనేకమంది హీరోల పక్కన క్యారెక్టర్ యాక్టర్‌గా నటించాను. ఈ సినిమాలో ఫుల్ లెంగ్త్ ఉన్న పాత్ర చేయటం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. అనుషమాన్‌ఝా, సారా అంజలి, ఆకాశ్ ధబాడే, రౌనక్ ఖాన్, ఫైజల్ మాలిక్, అంచల్ గాంధీ, కైరా చౌదరి తదితరులు. నటిస్తున్నారు.



# సిల్క్ స్మిత బయోపిక్ అనౌన్స్

లెజెండరీ యాక్ట్రెస్ సిల్క్ స్మిత పుట్టిన రోజు సందర్భంగా సినిమాస్ తన అప్ కమింగ్ ఫిల్మ్ సిల్క్ స్మిత క్వీన్ ఆఫ్ ద సౌత్‌ని సగర్వంగా అనౌన్స్ చేసింది. ఈ అఫీషియల్ బయోపిక్‌లో చంద్రిక రవి టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జయరామ్ శంకరన్ దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ అమృతరాజ్ నిర్మించనున్న ఈ చిత్రం 2025 ప్రారంభంలో ప్రొడక్షన్‌ని ప్రారంభించనుంది. సిల్క్ స్మిత పుట్టినరోజు సందర్భంగా ఈ స్పెషల్ అనౌన్స్‌మెంట్‌కి గుర్తుగా మేకర్స్ ఒక ప్రత్యేకమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోతో సిల్క్ స్మిత సౌత్ క్వీన్ గురించి ప్రేక్షకులకు ఒక గ్లింప్స్ అందించారు.

4-12pg10.qxd:4-12pg10.qxd 1/1/02 7:36 AM Page 1



ఆట



# డబ్ల్యుటిసి పోరు రసవత్తరం

## ఫైనల్స్‌పై వీడని సందిగ్ధత అర్హత సాధించే జట్లేవి?

**ఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) 2023-25కి సంబంధించి సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో భారత్ ఉన్నప్పటికీ ఫైనల్‌కు చేరుతుందో లేదోనని ఆందోళన వ్యక్తమవుతోంది.వాస్తవానికి న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్ వరకు భారత్‌కు ఫైనల్ చేరిక నల్లేరుపై నడకలానే సాగింది. సొంతగడ్డపై కివీస్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌లో 0-3తో వైట్ వాష్ అయ్యాక తుదిపోరు అవకాశాలు క్లిష్టమయ్యాయి. ఫైనల్‌కి అర్హత సాధించాలంటే కనీసం ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) లో కనీసం 40తో భారత్ విజయం సాధించాల్సి ఉంది. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా తన ఆశలను సజీవంగా ఉంచుకుంది. దీనికి తగిటనట్లుగా బ్యాటర్లు ఫామ్‌లోకి రావడం ఒకింత సానుకూలాంశమైంది. ఇక ఫైనల్‌కి చేరుకునే అవకాశం భారత్‌తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాకు ఉన్నాయి. భారత్‌తో పాటు శ్రీలంకతో కలిపి మరో 6 టెస్టులు ఆడాల్సి న ఆస్ట్రేలియా. అందులో కనీసం 4 టెస్టులైనా విజయం సాధించాలి. ఆ తర్వాత ఇతర జట్ల సమీకరణాలపై ఆధారపడాలి. ఇప్పటికే పెర్త్ లో భారత్ చేతిలో ఓడి ఉండటం, బ్యాటర్లు ఫామ్ కోల్పోయిన క్రమంలో, టీమిండియాతో మిగతా 4 టెస్టుల్లో గెలవాలంటే ఆసీస్ చెమటోడ్చాల్సిందే. ఇక లంకతో దాని సొంతగడ్డపై 2 టెస్టుల సీరీస్ గెలవడం కంగారూలకు ఆషామాషీ కాదు. దీని కోసం కూడా చాలా కష్టపడాల్సిందే. మరోపక్క డర్బన్‌లో లంకతో జరిగిన తొలిటెస్టులో భారీ విజయం సాధించిన ప్రొటీస్. శ్రీలంక, పాకిస్తాన్‌లతో జరిగే మిగతా 3 టెస్టుల్లో విజయం సాధిస్తే నేరుగా ఫైనల్ బెర్తు దక్కించుకుంటుంది. ఈ మూడు మ్యాచ్‌లు సొంతగడ్డపై ఆడనుండటం సఫారీలకు సానుకూలాంశం. ప్రస్తుతం 59.26తో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉంది. ఇక సఫారీల చేతిలో ఓడిపోయిన లంకకు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలు గల్లంతయినట్లే. ఇక ఇంగ్లాండ్ చేతిలో ఓడిన కివీస్ చేతిలో రెండు టెస్టులున్నాయి. ఇంగ్లీష్ టీమ్‌తో సొంతగడ్డపై జరిగే మిగతా 2 టెస్టుల్లో విజయం సాధించినా, న్యూజిలాండ్ ఫైనల్‌కి చేరడం కష్ట సాధ్యమే. కాగా డబ్ల్యూటీసీలో భారత్‌కు తిరుగులేని రికార్డు ఉంది. గత రెండు సీజన్లలోనూ అదిరే ఆటతో ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. మరే జట్టు రెండుసార్లు ఫైనల్‌కి చేరకపోవడం గమనార్హం. అయితే 2021లో న్యూజిలాండ్ చేతిలో, 2023లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ తుదిపోరులో ఓడిపోయింది. అయితే ఈసారి మాత్రం ముందుగా ఫైనల్‌కు చేరుకుని, ఆ తర్వాత ట్రోఫీని దక్కించుకోవాలని రోహిత్ సేన పట్టుదలగా ఉంది. ఈ సీజన్‌లో భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటివరకు దాదాపుగా అగ్రస్థానంలో తన ప్రస్థానం కొనసాగిస్తోంది. ఓవరాల్‌గా ఆరు సిరీస్‌ల్లో భాగంగా 15 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ సేన, అందులో తొమ్మిందిటిలో విజయం సాధించి, ఐదింటిలో ఓడిపోయింది. మొత్తం 110 పాయింట్లతో 61.11 విజయాల శాతంతో టాప్ ప్లేసులో కొనసాగుతోంది. మొత్తం మీద సౌతాఫ్రికా, ఇంగ్లాండ్‌ల విజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా సాగుతోంది.

## హాకీ ఛాంపియన్‌షిప్‌లో..
# లీగ్ దశలో వెనుదిరిగిన ఆంధ్ర జట్టు

**ఢిల్లీ:** ప్రత్యర్థి జట్టుపై గోల్స్ వర్షం కురిపించినా జాతీయ సబ్ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు నాకౌట్ దశకు చేరుకోలేకపోయింది. రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్సలో జరుగుతున్న ఈ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు లీగ్ దశలోనే వెనుదిరిగింది. చివరిదైన గ్రూప్ హెచ్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 26-1 గోల్స్ తేడాతో పుదుచ్చేరి జట్టుపై భారీ విజయం నమోదు చేసింది. నాలుగు జట్లు ఉన్న గ్రూప్ హెచ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన మధ్యప్రదేశ్ జట్టు అగ్రస్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్లోకి అడుగుపెట్టింది. లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాక ఎనిమిది గ్రూపుల్లో టాప్ స్థానంలో నిలిచిన హరియాణా, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మిజోరం, ఢిల్లీ, పంజాబ్, మధ్య ప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. కాగా పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయిలు ఆరంభం నుండి అదరగొట్టారు..6వ నిముషంలో మొదలైన గోల్స్ వేట 56వ నిముషం వరకూ కొనసాగింది. ఆంధ్రప్రదేవ్ అమ్మాయిలు అవకాశం దొరికిన ప్పుడల్లా పుదుచ్చేరి గోల్ పోస్ట్‌పై దాడులు చేసి అనుకున్న ఫలితం సాధించారు.



ప్రధానంగా కెవటన్ కుప్పా తులసి చెలరేగిపోయింది. ఆమె ఏకంగా 9 గోల్స్ సాధించి అబ్బురపరచింది. తులసీ 6వ నిముషంలోను, 12, 21, 23, 32, 33, 34, 43, 56వ నిముషాల్లో గోల్స్ కొట్టింది. పూజారి మధురిమ బాయి 26వ నిముషంలోను, 39, 42, 47వ నిముషంలో 4 గోల్స్, మునిపల్లి నాగనందిని 16వ నిముషంలో, 28, 29, 54 నిముషాల్లో 4 గోల్స్, పరిగి లక్ష్మి 8వ నిముషం, 32, 37వ నిముషాల్లో3 గోల్స్, చిల్లూరు నాగతేజ 14వ నిముషం, 24వ నిముషంలో 2 గోల్స్, మండల వైష్ణవి 19వ నిముషం, 45వ నిముషంలో 2 గోల్స్, ముజియా బేగం పఠాన్ 11వ నిముషంలో ఒక గోల్, తిరుమల శెట్టి జోష్నా 41వ నిముషంలో ఒక్క గోల్ చేశారు.ఇక పుదుచ్చేరి జట్టుకు నిలోవియా 28వ నిముషంలో ఏకైక గోల్ అందించింది.



# ఆసియా కప్: యువ భారత్ విజయం
## 211 పరుగుల తేడాతో జపాన్ ఓటమి

**ఢిల్లీ:** అండర్-19 ఆసియా కప్‌లో టీమిండియా భారీ విజయం సాధించింది. పసికూన జపాన్‌తోతో జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్‌లో భారత్ 211 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 339 పరుగులు చేసింది. కెప్టెన్ మహ్మద్ అమోస్ అజేయ్ సెంచరీతో 122 పరుగులతో కదం తొక్కగా, ఓపెనర్ అయుశ్ మాత్రే మెరుపు అర్థ సెంచరీతో 29 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగాడు. మిడిలార్డర్ బ్యాటర్ కేపీ కార్తికేయ బాధ్యతాయుతమైన అర్థ సెంచరీతో 49 బంతుల్లో 57 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించారు. స్టార్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 23 పరుగులు, అంద్రీ సిద్దార్థ 35 పరుగులు, నిఖిల్ కుమారి 12 పరుగులు, హర్వంశ్ సింగ్ 1 పరుగులు, హార్ధిక్ రాజ్ 25 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇక జపాన్ బౌలర్లలో కీఫర్ యమమోటో లేక్, హ్యూగ్ కల్లీ తలో 2 వికెట్లు పడగొట్టగా, జార్లెస్ హింజే, అరవ్ తివారి చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 340 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన జపాన్, భారత్ బౌలర్లు యుధాజిత్ గుహ 7-3-9-1, హార్ధిక్ రాజ్ 8-2-9-2, చేతన్ శర్మ 8-0-14-2, కెపి కార్తికేయ 10-1-21-1తో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 128 పరుగులు మాత్రమే చేయగలిగింది. జపాన్ ఇన్నింగ్స్‌లో హ్యూగో కెల్లీ 50 పరుగులు, చార్లెస్ హింజే 35 పరుగులతో నాటౌట్‌గా, నిహార్ పర్మార్ 14 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగలిగారు. కాగా ఈ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ముందు పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ ఓటమి పాలైంది.

# టి20 వరల్డ్ కప్ పాక్ కైవసం
## ఫైనల్స్‌లో బంగ్లాదేశ్ ఓటమి

**ఢిల్లీ:** పాకిస్థాన్ అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై 10 వికెట్ల తేడాతో గెలుపొంది, తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. పాకిస్థాన్‌లోని మల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. ఆరిఫ్ హుస్సేన్ 54 పరుగులతో టాప్ స్కోర్‌గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో బాబరన అలీ 2 వికెట్లు పడగొట్టగా, మొహమ్మద్ సల్మాన్, మతివుల్లా తలో వికెట్ దక్కించుకున్నారు. 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ కేవలం 11 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా విజయతీరాలకు చేరింది. ఓపెనర్ నిసార్ అలీ అజేయమై అర్థ సెంచరీతో 72 పరుగులు



చేసి సత్తాచాటగా, మరో ఓపెనర్ మొహమ్మద్ సఫ్దార్ అజేయమైన 47 పరుగులు చేసి తన జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు.ఈ టోర్నీ జరిగిన 3 ఎడిషన్లలో 2012, 2017, 2022లో టీమిండియా విజేతగా నిలిచింది. అయితే ఈ ఎడిషన్‌లో భద్రతాకారణాల దృష్ట్యా భారత్‌ప్రభుత్వం టీమిండియాను పాకిస్థాన్ పర్యటనకు అనుమతించ లేదు. ఎట్టకేలకు పాక్ నాలుగో ప్రయత్నంలో సొంతగడ్డపై టైటిల్‌ను సాధించింది.

## కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌లో..
# భారత్ ఖాతాలో 31 పతకాలు

**ఢిల్లీ:** కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 పోటీలు ముగిశాయి. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల మెగా ఈవెంట్ విజయవంతంగా పూర్తయింది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో దేశానికి ఏకంగా 31 పతకాలు సాధించిపెట్టారు. వీటిలో 10 స్వర్ణ పతకాలు, 7 రజత పతకాలు, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో భారత్ ఛాంపియన్ అరబండి కార్తీక్‌రెడ్డి 4 పతకాలు సాధించడం విశేషం. చివరి రోజు ఎలైట్, క్లబ్ కేటగిరీలలో వర్వేరు విభాగాల్లో పోటీ పడిన కార్తీక్ పసిడి, రెండు రజతం, ఇక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. కాగా కామన్‌వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024లో పతకాలు గెలిచిన భారత్ అథ్లెట్లలో కార్తీక్ ఒక స్వర్ణం, 2 రజతాలు, ఒక కాంస్యం, మేసమ్ ఒక స్వర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, భువనేశ్వరి ఒక స్వర్ణం, రెండు కాంస్యాలతో 3 పతకాలు, నవీన్ సర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, రోహన్ స్వర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, ఆరాధ్య ఒక స్వర్ణ పతకం, ఆర్య ఒక స్వర్ణం, ఒక రజతం, ఒక కాంస్యంతో మూడు పతకాలు, సమిహాన్ ఒక స్వర్ణం, ఒక కాంస్యంతో రెండు పతకాలు, సంకేత్ ఒక స్వర్ణం, ఒక కాంస్యతంతో రెండు పతకాలు, అమేయ్ ఒక స్వర్ణ పతకం, హాసిని, బిలహరి, రామానుజ, సాయిహర్షలు ఒక్కొక్కరు ఒక్కో రజత పతకం, లిచత రెండు కాంస్య పతకాలు, అమిత్, భార్గవ్, అమిత్ ఆదిత్యలు ఒక్కొక్కరు ఒక్కో కాంస్య పతకం సాధించారు.

# వాణిజ్యం

# పెరిగిపోతున్న డాలర్, పడిపోతున్న గోల్డ్ ధరలు

**వాషింగ్టన్, డిసెంబరు 3:** ట్రంప్ వైట్ హౌస్ పగ్గాలు చేపట్టడానికి టైం దగ్గర పడుతున్న వేళ అధ్యక్షుడిగా పట్టుబిగించటం ప్రారంభించారు. దీంతో అమెరికా పెత్తనానికి కారణమైన డాలర్ జోలికి వస్తే బ్రిక్ దేశాల తోలు తీస్తానని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతితెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య చెల్లింపులకు డాలర్ బదులుగా స్థానిక కరెన్సీలు వాడటాన్ని సహించేది లేదని తేల్చి చెప్పటంతో డాలర్ విలువ మరింతగా బలపడుతోంది. నవంబరు నెలలో డాలర్ ఇండెక్స్ 2 శాతం పెరుగుదలను చూసింది. ఇటీవలి కాలంలో పసిడి ధరలు ఆల్ టైం గరిష్ఠ స్థాయికి చేరుకున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని రోజులుగా తగ్గుముఖంపడుతున్నాయి. అయితే రానున్న నెలల్లో బంగారం ధరలు ప్రస్తుత స్థాయిలో పెరగకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడచిన ఏడాది కాలంలో పసిడిధరలు అంతర్జాతీయ మార్కెట్లలో 29శాతానికి పైగా పెరిగాయి. అలాగే ఆరు నెలల కాలాన్ని పరిశీలిస్తే ఈ పెరుగుదల 12.69 శాతంగా ఉంది. అయితే గడచిన నెల రోజులను చూస్తే ఈ ట్రెండ్ రివర్స్ అయ్యి ధరలు గ్లోబల్ మార్కెట్లలో 3.69 శాతం పతనాన్ని చూశాయి. సెప్టెంబరు2023 తర్వాత బంగారం ధర ఈ మేరకు తగ్గడం ఇదే తొలిసారని నిపుణులు చెబుతున్నారు. యూఎస్ కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపుతో డాలర్ విలువ రేసుగుర్రం మాదిరిగా దూసుకుపోతోంది. దీంతో పసిడిపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోందని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఉద్రిక్తత, మధ్యప్రాచ్య దేశాల్లో ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో పాటు మరికొన్ని కారణాలతో అంతర్జాతీయంగా బంగారం ధర గత కొంతకాలంగా పెరుగుదలను చూసిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ గెలుపు ప్రకటన తర్వాత అంతర్జాతీయంగా అమెరికా డాలర్ విలువ పెరుగుతోంది. దీంతో బంగారం ధర తగ్గుతోందని రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ జిగర్ త్రివేది పేర్కొన్నారు. గ్లోబల్ అనిశ్చితులు, వాణిజ్యయుద్ధాల సమయంలో పెట్టుబడిదారులతో పాటు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సేఫ్ హెవెన్ గోల్డ్ కొనుగోళ్లు చేపడుతుంటాయి. అయితే ప్రస్తుతం అమెరికాను పారిశ్రామికంగా తిరిగి బలపరిచేందుకు ట్రంప్ చేపట్టనున్న వేళ తిరిగి ప్రపంచ వ్యాప్తంగా యూఎస్ కంపెనీల లాబియింగ్ తిరిగి పుంజుకుంటుందని చాలా మంది భావిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను ఆపేందుకు సైతం ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు కేడియా కమోడిటీస్ డైరెక్టర్ అజయ్ కేడియా అన్నారు. ఈ క్రమంలోనే అందరి చూపు రాబోయే ఫెడ్ సమావేశంలో వడ్డీ రేట్ల తగ్గింపు ఎంతవరకు ఉంటుందనే అంశంపై దృష్టిని కొనసాగిస్తున్నారు.



# అనిల్ అంబానీకి సెబి షాక్

**ముంబై, డిసెంబరు 3:** రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కి చెందిన బ్యాంక్ అకౌంట్స్‌తో పాటు షేర్లు అలాగే మ్యూచువల్ ఫండ్ హోల్డింగ్స్ అటాచ్ చేయాలని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఈ అటాచ్‌మెంట్ ఆర్డర్ ద్వారా రూ. 26 కోట్ల బకాయిలను రికవరీ చేయనుంది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ విషయంలో అక్రమంగా నిధుల మళ్లింపు కేసుకు సంబంధించి ఈ జరిమానా విధించింది. గత నెల నవంబరు 14న రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కి నోటీసు పంపగా 15 రోజుల్లోగా బకాయిలు చెల్లించాల్సిందిగా ఎంటిటీని కోరినతర్వాత ఈ చర్య వచ్చింది. అయితే అంతకు ముందు రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెబి విధించిన జరిమానాను చెల్లించడంలో విఫలమైంది. సెబి ఆర్డర్ ఏం చెబుతోందంటే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా పెండింగ్ బకాయిలను రికవరీ చేయడానికి ఎంటిటీ బ్యాంక్, డీమ్యాట్ అకౌంట్స్ ఇంకా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలను అటాచ్‌మెంట్ చేయాలని ఆదేశించింది. నోటీసు ప్రకారం డిఫాల్టర్ డీమ్యాట్ అకౌంట్స్ లేదా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలలోని బ్యాంక్ అకౌంట్స్, సెక్యూరిటీలు ఉన్నాయని సెబి పేర్కొంది. సెబి నోటీసు ప్రకారం, రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పెండింగ్‌లో ఉన్న రూ.26కోట్ల బకాయిలు, వడ్డీ ఇంకా రికవరీఖర్చులు ఉంటాయి. ఆర్థికఅవకతవకలపై అనిల్ అంబానీ ఇంకా అతని సహచరుల ప్రమేయంఉన్న వారిని అణిచివేతను తీవ్రతరం చేస్తూ గతవారం మూడు సంస్థలకు అటాచ్‌మెంట్ నోటీసులు జారీచేసింది.అందులో అధార్‌ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అండ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ అగ్రి సర్వీస్ ప్రైవేట్‌లిమిటెడ్ ఇంకా మోహన్‌బీర్ హైటెక్ బిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. అనిల్ అంబానీపై ఐదేళ్ల నిషేధం నిధుల మళ్లింపులో పాల్గొన్నందుకు అనిల్ అంబానీ, మాజీ అధికారులతో సహా 24 ఇతర సంస్థలపై సెబి ఐదేళ్ల నిషేధాన్ని విధించింది.



# సిటుసి అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 3:** సిటుసి అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్లలో గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్లు తొలిరోజు మార్కెట్లోకి ఇష్యూ ధర కంటే 90 శాతం ప్రీమియం ధర రూ.429.40 వద్ద ఒక్కోటి అడుగుపెట్టాయి. అయితే లిస్టింగ్ తర్వాత కూడా ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలుకు కనిపించిన డిమాండ్ కారణంగా అప్పర్ సర్క్యూట్ తాకాయి. దీంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు మెదటి రోజే ఐపీవో నుంచి 100 శాతం రాబడిని అందుకున్నారు. అయితే అప్పర్ సర్క్యూట్ తాకటంతో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.450.85 స్థాయికి చేరుకోవటంతో ఇన్వెస్టర్లుపండుగ చేసుకుంటున్నారు. వాస్తవానికిఅడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీవో దేశీంలోని రిటైల్ ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేయటం కోసం నవంబరు 22 నుంచి నవంబరు 26 వరకు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.214 226గా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించటంతో ఐపీవోలో బెట్టింగ్ వేయటానికి ఇన్వెస్టర్లు కనీసం రూ.1.35,600 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.99.07 కోట్లను సమీకరించింది.



ఇందుకోసం కంపెనీ 43.84లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.28.23 కోట్లను విజయవంతంగా సమీకరించగలిగింది. గతనెలలో అందరూ ఊహించినట్లుగానే ఐపీవో లిస్టింగ్ రోజున ఇన్వెస్టర్ల డబ్బును ఏకంగా రెండింతలుగా మార్చేసింది. కంపెనీ వ్యాపారం కంపెనీ తాజాగా రైజ్ చేస్తున్న నిధులను ఫిక్స్‌డ్ అసెట్స్ కొనుగోలుకు వినియోగించాలనినిర్ణయించింది. బెంగళూరు, దుబాయ్‌లలో ఎక్స్పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# మహీంద్రా ఎలక్ట్రిక్‌పై కోర్టుకెక్కిన ఇండిగో

**ముంబై, డిసెంబరు 3:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా ఎలక్ట్రిక్ కోర్టుకెక్కింది. మహీంద్రా ఇటీవల విడుదల చేసిన కారు పేరులో '6ఇ' వినియోగంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహీంద్రా ట్రేడ్ మార్క్ ఉల్లంఘనకు గురైంది. అయితే, మంగళవారం అమిత్ ఇన్సల్ ముందుకు ఈ కేసు విచారణకు రాగా, ఆయన విచారణ నుంచి తప్పుకొన్నారు. దీంతో డిసెంబర్ 9న విచారణ జరిగే అవకాశం ఉంది. ఇండిగో సంస్థ 6ఇ బ్రాండింగు వివిధ సేవలకు వినియోగించుకుంటుంది. 6ఇ పేరుతో విమాన సర్వీసులతో పాటు బిఈ ఫ్లెక్స్ గీత ప్రైమ్ కేఈ లింక్ పేరుతో వివిధ రకాల సేవలనూ అందిస్తోంది. అయితే, మహీంద్రా ఇటీవల విడుదల చేసిన బిఇ 6ఇ మోడల్ కారులో వినియోగించడంపై తాజాగా అత్యంత లేవనెత్తింది. ఈ వ్యవహారంలో తమతో సంప్రదింపులు ఇది సేందుకు మహీంద్రా ప్రయత్నించిందని ఇండిగో తరపు సీనియర్ న్యాయవాది సందీప్ సేథి తెలిపారు. మరోవైపు బీఈ గీతతో పాటు ఎక్స్ కార్లను ఇటీవల మహీంద్రా ఆవిష్కరించింది. ఈ వాహనాలు వచ్చే ఏడాది జనవరి నుంచి అందుబాటులో ఉన్నాయి.



# మరోసారి మస్క్‌కు వేతన ప్యాకేజీ విషయంలో ఝలక్

**వాషింగ్టన్, డిసెంబరు 3:** బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వేతన ప్యాకేజీ విష యంలో మరోసారి షాక్ తగిలింది. ఆయనకు 55.8 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.4.5 లక్షల కోట్లు) ప్యాకేజీని తిరస్కరిస్తూ గతంలో ఇచ్చిన తీర్పును డెలావేర్ కోర్టు మరోసారి సమర్థించింది. వాటాదారుల ఓట్ల ద్వారా ముందుకు తీసుకెళ్లాలని టెస్లా చేసిన ప్రయత్నాన్ని కోర్టు ఆమోదించలేదు. మస్క్ ప్యాకేజీ అధికం. అంత ప్యాకేజీ ఇస్తే వాటాదారులకు అన్యాయం చేసినట్లేనని కోర్టు మరోసారి అభిప్రాయపడింది. అంతేకాదు, ఒప్పందాలను మస్క్ 35 మిలియన్ డాలర్ల అటార్నీ ఫీజు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఈ తీర్పుపై టెస్లా అసంతృప్తి వ్యక్తం చేసింది. అప్పీల్‌కు వెళ్తామని ప్రకటించారు. కంపెనీ ఓట్లను షేర్ హోల్డర్లను నియంత్రించాలి. న్యాయమూర్తులు కాదు అని మస్క్ ప్రత్యేక పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ 2018లో అన్నిరకాల ప్రయోజనాలు కలిపి 55.8 బిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకున్నారు. జాబితా చరిత్రలో ఇదే అత్యధిక పారితోషికం. దీంతో ఆయన బిలియనీర్‌గా మారారు. అయితే, మస్క్ అధికంగా చెల్లించారంటూ వాటాదారుల్లో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా డెలావేర్ కోర్టును ఆశ్రయించారు. ఇంత వేతనం ఇవ్వడమే ఆస్తులను వృథా చేయవచ్చని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ప్యాకేజీకి ఆమోదించాలని ఆదేశిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో విచారణ జరిపిన డెలవేర్ కోర్టు,మాస్క్ వేతన ప్యాకేజీని నిర్ణయించడంలో తప్పు నిర్ధారించబడింది. ఆ భారీ వేతనాన్ని వదులుకోవాలంటూ ఈ యేడాది జనవరిలో తీర్పు వెలువరించింది. అయితే, కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ యేడాది జూన్‌లో టెస్లా వార్షికోత్సవప్యాకేజీపై నిర్ణయం తీసుకున్నారు. వాటాదారులకుఓటింగ్ నిర్వహించి మస్క్ 55.8 బిలియన్ డాలర్లవేతన ప్యాకేజీని మళ్లీ ఆమోదించారు. ఈ ఓటింగ్‌ను తీసుకొని ప్యాకేజీపై తీర్పును సవరించాలని కోరుతూ మాస్క్ మరోసారి డెలావేర్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు మస్క్ పిటిషన్‌ను న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసి పాత తీర్పునే సమర్థించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో వరుసగా మూడోరోజు లాభాల్లో స్థిరపడ్డాయి. ముఖ్యంగా హెచ్‌ఇఎఫ్‌సీ, రిలయన్స్, ఎల్‌అండ్ టీ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. జీడీపీ నెమ్మదించిన నేపథ్యంలో ఈసారి ఎంపీసీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గించకపోయినా సీఆర్ఆర్ తగ్గించొచ్చన్న అంచనాలతో మంగళవారం బ్యాంక్ స్టాక్స్ రాణించాయి. దీంతో నిఫ్టీ 24,450 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,529.20 పాయింట్లవద్ద (క్రితం ముగింపు 80,248.08) స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే భారీ లాభాల్లోకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 80,949.10 పాయింట్ల వద్ద తాకిన సూచి చివరికి 587.67 పాయింట్ల లాభంతో 80,845.75 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 181 పాయింట్లు లాభంతో 24,457.15 వద్ద ముగిసింది. డాలరుతోరూపాయి మారకం విలువ 8469గా ఉంది. అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా, ఎల్‌అండ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్ టెల్, ఐటీసీ, ఏషియన్ కంపెనీస్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.